RNI TELTEL/2024/89620

నేటి

ప్రతి క్షణం - ప్రజల కోసం

# శుభోదయ

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 319, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, ఆదివారం - 22 - ఫిబ్రవరి - 2026 , వెల రూ.5/-



కాంగ్రెస్ కార్యకర్తల నిరసన

## దిగ్భ్రాంతి కలిగించింది

- ఏఐ సదస్సులో యూత్ కాంగ్రెస్ ఆందోళనపై మంత్రి లోకేశ్ ఆగ్రహం
- దేశ ప్రతిష్ఠ దెబ్బతీసేలా వ్యవహరించారని తీవ్ర విమర్శ
- ప్రతిష్టాత్మక వేదికలను రాజకీయాలకు వాడుకోవడం సరికాదన్న లోకేశ్
- ఆవిష్కరణలపై దృష్టిపెట్టి దేశాన్ని నిర్మించుకోవాలని పిలుపు

అమరావతి: ఢిల్లీలో నిన్న "ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026"లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సృష్టించిన గందరగోళంపై మిగతా.. 2లో

ఈ నెల 26 నుంచి జనసేన

## ఉద్యమి సభ్యత్వాలు..

నాదెండ్ల మనోహర్ కీలక సూచనలు



- పార్టీ నేతలతో నాదెండ్ల మనోహర్ టెలీకాన్ఫరెన్స్
- క్షేత్రస్థాయిలో భారీగా సభ్యత్వాలు చేయించాలని సూచన
- జెన్ జీని పార్టీకి దగ్గర చేయాలన్న నాదెండ్ల

# హైదరాబాద్‌లో వార్ రూమ్ నిర్వహిస్తాం..

తెలంగాణలో ఏఐ స్టార్టప్ విలేజ్ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నాం

ఏఐ వినియోగం, నియంత్రణ తదితరాల కోసం ప్రత్యేక వ్యవస్థ అవసరం

కేంద్రం, రాష్ట్రాల సమన్వయంతో జాతీయ 'ఏఐ వార్ రూమ్'ఏర్పాటు చేయాలి



న్యూఢిల్లీ: ప్రపంచ ఏఐ పోటీ ఇప్పటికే ప్రారంభమైందని, కొన్ని దేశాలు, కంపెనీలు ముందంజలో ఉన్నాయని సీఎం చెప్పారు. గత పారిశ్రామిక విప్లవాల సమయంలో జరిగిన అవకాశ నష్టాలను గుర్తు చేస్తూ, ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని హెచ్చరించారు. సేవలు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విజయం సాధించిన భారత్, ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాలని సూచించారు. ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ముందంజలో నిలవాలంటే కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని మిగతా.. 2లో

# సూపర్ సిక్స్ కార్యక్రమాన్ని సూపర్ హిట్ చేసి చూపించాం

ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానం

- దేశంలో ఏ రాష్ట్రం ఏపీకి దరిదాపుల్లో లేనంత సంక్షేమాన్ని అందిస్తున్నాం
- ఘన వ్యర్థాల సేకరణ కోసం స్వచ్ఛ రథాన్ని, ఈ-ఆటోలను ప్రారంభించిన చంద్రబాబు
- ప్రజలకు మెరుగైన జీవనం అందిస్తామని హామీ
- 561 స్వయం సహాయక సంఘాలకు రూ. 100.14 కోట్ల చెక్కు అందజేత



అమరావతి: సంక్షేమ పథకాల అమలులో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని, ఏ రాష్ట్రం కూడా ఏపీకి దరిదాపుల్లో లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా వినుకొండలో శనివారం జరిగిన 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తాము ప్రకటించిన సూపర్ సిక్స్ కార్యక్రమాన్ని సూపర్ హిట్ చేసి చూపించామని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా స్వచ్ఛాంధ్ర మిగతా.. 2లో

## అగ్రి షో వంటి కార్యక్రమాలు ప్రభుత్వం నిర్వహిస్తే మేలు జరుగుతుంది: హరీశ్ రావు



- ఎన్టీఆర్ మైదానంలో ఏర్పాటు చేసిన అగ్రి షోను సందర్శించిన హరీశ్ రావు
- తెలంగాణలో యూరియా కొరతను నివారించాలని డిమాండ్
- రైతులకు ఆధునిక పరికరాలను సబ్సిడీపై ఇవ్వాలని డిమాండ్

ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026...

# న్యూఢిల్లీ డిక్లరేషన్‌కు 88 దేశాల ఆమోదం




ఏఐపై ప్రపంచ ఏకాభిప్రాయం

సర్వజన హితాయ, సర్వజన సుఖాయ' స్ఫూర్తితో డిక్లరేషన్ రూపకల్పన

ఏడు కీలక స్తంభాల ఆధారంగా ఏఐపై అంతర్జాతీయ సహకారానికి పిలుపు

ఆర్థిక వృద్ధి, సామాజిక శ్రేయస్సు కోసం ఏఐని ఉపయోగించాలని తీర్మానం

ఢిల్లీ: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో అంతర్జాతీయ సహకారానికి సంబంధించి భారత్ కీలక ముందడుగు వేసింది. న్యూఢిల్లీ వేదికగా జరిగిన మెగా 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ మిగతా.. 2లో

## పీఎస్ఎల్వీ వైఫల్యంపై ఉన్నతస్థాయి దర్యాప్తు.. కమిటీని నియమించిన కేంద్రం



ప్రధాని మాజీ ప్రధాన శాస్త్రీయ సలహాదారు విజయరాఘవన్ నేతృత్వంలో విచారణ

గత నెలలో విఫలమైన రాకెట్ ప్రయోగంపై దర్యాప్తు

## ఏఐ సమ్మిట్ లో షర్ట్‌లెస్ నిరసన.. చొక్కాలేని గాంధీజీ ఫొటోతో సమర్థించుకున్న యూత్ కాంగ్రెస్




భారత్ మండపంలో యూత్ కాంగ్రెస్ షర్ట్‌లెస్ నిరసన

ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసిన కార్యకర్తలు

నిరసనను సమర్థించుకుంటూ చొక్కాలేని గాంధీజీ ఫొటోతో పోస్ట్

## పరీక్షలు ఉన్నాయని

# ఆందోళన వద్దు

ఇంటర్ విద్యార్థులకు కవిత సూచన

ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్ష రాయాలని సూచన

పరీక్షలు బాగా రాయలేననే ఆందోళన వద్దన్న కవిత


పరీక్షలు అనేవి పూర్తి జీవితంలో చిన్న అంశమని వ్యాఖ్య



హైదరాబాద్: తెలంగాణలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఈ నెల 25వ తేదీ నుంచి జరగనున్నాయి. మిగతా.. 2లో

## కాంగ్రెస్‌లో ఏ లిస్టులూ ఉండవ్.. కేవలం మెరిట్ లిస్టే

" మోతీలాల్ నెహ్రూ దేశం కోసం రూ.వేల కోట్ల ఆస్తులను త్యాగం చేశారు



- జవహర్‌లాల్ నెహ్రూ దేశం కోసం ఎన్నో ఏళ్లు జైలులో ఉన్నారు
- ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించారు
- కాంగ్రెస్‌లో తొలి నుంచి భిన్నాభిప్రాయాలు వెలువరించే స్వేచ్ఛ ఉంది
- వారిని వేధించే సంస్కృతి పార్టీలో లేదు

## కాంగ్రెస్ నేతలు బట్టలు విప్పి తిరగడం దారుణం

ఇలాంటి పనులు దేశ ప్రతిష్ఠకు నష్టం కలిగిస్తాయని వ్యాఖ్య

టెక్నాలజీని ప్రజల మేలు కోసమే వినియోగిస్తామన్న ముఖ్యమంత్రి

విశాఖలో గూగుల్ డేటా సెంటర్, అమరావతిలో క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు



అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఢిల్లీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సదస్సులో మిగతా.. 2లో

## భివాండి కోర్టులో రాహుల్ గాంధీకి ఊరట

బెయిల్ మంజూరు చేసిన న్యాయస్థానం



2014లో ఆరెస్సెస్‌పై తీవ్ర ఆరోపణలు చేసిన రాహుల్ గాంధీ

ఫిర్యాదు చేసిన ఆరెస్సెస్ కార్యకర్త రాజేశ్

### పీఎస్ఎల్వీ వైఫల్యంపై ఉన్నతస్థాయి దర్యాప్తు..
## కమిటీని నియమించిన కేంద్రం

ఢిల్లీ: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఇటీవల చేపట్టిన పీఎస్ఎల్వీ-సీ62 రాకెట్ ప్రయోగం విఫలం కావడంపై కేంద్ర ప్రభుత్వం ఉన్నతస్థాయి విశ్లేషణ కమిటీని ఏర్పాటు చేసింది. ప్రధానికి గతంలో ముఖ్య శాస్త్రీయ సలహాదారుగా పనిచేసిన కె. విజయరాఘవన్ ఈ కమిటీకి ఛైర్మన్‌గా, ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ ఎస్. సోమనాథ్ కో-ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ఈ ఏడాది జనవరి 12న శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి పీఎస్ఎల్వీ-సీ62 రాకెట్‌ను ప్రయోగించిన విషయం తెలిసిందే. అయితే, మూడో దశ సాలిడ్ మోటారులో సాంకేతిక సమస్య తలెత్తడంతో ప్రయోగం విఫలమైంది. ఈ ఘటనలో డీఆర్‌డీఓకు చెందిన కీలకమైన 'అన్వేష' ఉపగ్రహంతో పాటు మొత్తం 16 ఉపగ్రహాలు కక్ష్యలోకి చేరలేదు. పీఎస్ఎల్వీ రాకెట్ వరుసగా రెండోసారి విఫలం కావడంతో కేంద్ర ప్రభుత్వం ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. గతంలో 2025 మే నెలలో ప్రయోగించిన పీఎస్ఎల్వీ-సీ61 కూడా దాదాపు ఇలాంటి కారణాలతోనే విఫలమైంది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం తాజా వైఫల్యంపై దర్యాప్తునకు ప్రత్యేక కమిటీని నియమించింది. ఈ కమిటీ సభ్యులు ఇప్పటికే శ్రీహరికోటలోని షార్ కేంద్రాన్ని, తిరువనంతపురంలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్‌ను సందర్శించి విచారణ ప్రారంభించారు. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా భవిష్యత్తులో చేపట్టే ప్రయోగాలపై ఇస్రో నిర్ణయం తీసుకోనుంది.

## భివాండి కోర్టులో రాహుల్ గాంధీకి ఊరట

ఢిల్లీ: 2014 నాటి పరువు నష్టం కేసులో మహారాష్ట్రలోని భివాండి కోర్టులో లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఆయనకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఆరెస్సెస్‌పై నాడు చేసిన వ్యాఖ్యలకు గాను ఆయనపై మహారాష్ట్రలో కేసు నమోదైంది. ఈ కేసుపై కోర్టులో జరిగిన విచారణకు రాహుల్ గాంధీ ఈరోజు హాజరుకాగా, బెయిల్ లభించింది. 2014 లోక్ సభ ఎన్నికల సమయంలో మహారాష్ట్రలోని సోనాలే గ్రామంలో జరిగిన ర్యాలీలో ఆరెస్సెస్‌పై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. మహాత్మా గాంధీ హత్య వెనుక ఆరెస్సెస్ హస్తం ఉందని అన్నారు. అయితే రాహుల్ గాంధీ వ్యాఖ్యలు ఆరెస్సెస్ ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొంటూ ఆరెస్సెస్ కార్యకర్త రాజేశ్ కోర్టులో ఫిర్యాదు చేశారు.

### ఏఐ సమ్మిట్ లో షర్ట్‌లెస్ నిరసన.. చొక్కాలేని గాంధీజీ ఫొటోతో సమర్థించుకున్న యూత్ కాంగ్రెస్

ఢిల్లీ: ఇండియా-ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో యూత్ కాంగ్రెస్ సభ్యులు చేపట్టిన షర్ట్‌లెస్ నిరసనపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తగా, ఆ సంస్థ ఇప్పుడు తమ చర్యను వినూత్నంగా సమర్థించుకుంది. మహాత్మా గాంధీ ఫొటోను సోషల్ మీడియాలో పంచుకుంటూ తమ నిరసన సరైనదేనని చెప్పే ప్రయత్నం చేసింది. ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన ఇండియా-ఏఐ సమ్మిట్‌లో పలువురు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఈ నిరసనకు దిగారు. దేశంలో పెరిగిపోతున్న నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ఇండో-యూఎస్ వాణిజ్య ఒప్పందం వంటి అంశాలపై ప్రధాని మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారు నినాదాలు చేశారు. సదస్సు జరుగుతున్న ప్రాంగణంలోనే తమ చొక్కాలు విప్పి, (ప్రధాని రాజీపడ్డారు)" అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఇండియా ఏఐ సమ్మిట్ డిస్‌ప్లే బోర్డు ముందు నిలబడి ఫొటోలు తీయడంతో కొంత గందరగోళం ఏర్పడింది. అంతర్జాతీయ ప్రతినిధులు హాజరైన ఈ సదస్సులో కాంగ్రెస్ పార్టీ దేశ ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నం చేసిందని బీజేపీ, ఎన్డీఏ నేతలు తీవ్రంగా విమర్శించారు. ఈ నేపథ్యంలో, యూత్ కాంగ్రెస్ తమ అధికారిక ఎక్స్ ఖాతాలో స్పందించింది. 'షర్ట్‌లెస్ కాంగ్రెస్' అనే ట్యాగ్‌తో ఉన్న గాంధీజీ చిత్రపటాన్ని షేర్ చేస్తూ, "మేము గాంధీజీ వారసులం, షర్ట్‌లెస్ అయినా ఫర్వాలేదు" అని హిందీలో రాసుకొచ్చింది. నిరసనకారులను భద్రతా సిబ్బంది వెంటనే అదుపులోకి తీసుకుని సదస్సు ప్రాంగణం నుంచి బయటకు పంపించారు. ప్రపంచస్థాయి సదస్సులో ప్రచారం కోసమే కాంగ్రెస్ ఈ చర్యకు పాల్పడిందని అధికార పక్షం ఆరోపిస్తుండగా, ప్రజాస్వామ్యంలో ఇది నిరసన తెలిపే హక్కులో భాగమేనని విపక్ష నేతలు వాదిస్తున్నారు.

### అగ్రి షో వంటి కార్యక్రమాలు ప్రభుత్వం
## నిర్వహిస్తే మేలు జరుగుతుంది: హరీశ్ రావు

హైదరాబాద్: రైతుబడి అగ్రి షో వంటి కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తే రైతులకు మేలు జరుగుతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మైదానంలో ఏర్పాటు చేసిన అగ్రి షోను ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ, తెలంగాణలో యూరియా కొరతను నివారించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఆధునిక పరికరాలను సబ్సిడీపై ఇవ్వాలని అన్నారు. సాగు పనిముట్లకు రాయితీపై రైతుల పక్షాన అసెంబ్లీలో చర్చిస్తామని హరీశ్ రావు వెల్లడించారు. అగ్రి వంటి కార్యక్రమాలు రైతులకు అన్ని రకాలుగా దోహదపడుతాయని అన్నారు. ఈ అగ్రి షో కార్యక్రమంలో రైతుబడికి చెందిన రాజేందర్ రెడ్డి మాజీ మంత్రి హరీశ్ రావుపై ప్రశంసలు కురిపించారు. హరీశ్ రావు మంత్రిగా ఉన్న సమయంలో స్వయంగా తనకు ఫోన్ చేసి సాగర్‌లో స్థానిక పరిపాలన లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, దీని మీద వార్తలు రాస్తే దాని ఆధారంగా చర్యలు తీసుకుంటానని తనకు చెప్పారని గుర్తుచేసుకున్నారు. అప్పుడు నాగార్జున సాగర్ ప్రాజెక్టు కింద పాలన ఉండేదని అన్నారు. ఆ సమయంలో తాను రెండు మూడు వార్తలు రాశానని, మిగతా మీడియా కూడా స్పందించి వార్తలు రాసిందని అన్నారు. వాటి ఆధారంగా హరీశ్ రావు నాగార్జున సాగర్‌ను మున్సిపాలిటీగా చేసి స్థానిక పాలన జరిగేలా చేశారని గుర్తు చేసుకున్నారు.


### ఈ నెల 26 నుంచి జనసేన
## ఉద్యమి సభ్యత్వాలు..

అమరావతి: జనసేన పార్టీ బలోపేతం దిశగా ఆ పార్టీ మరో కీలక అడుగు వేస్తోంది. జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ నెల 26న ప్రారంభం కానుంది. ఈ ప్రణాళికపై పార్టీ నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన జనసేన అగ్రనేత, మంత్రి నాదెండ్ల మనోహర్... క్షేత్రస్థాయిలో భారీగా సభ్యత్వాలు చేయించాలని సూచించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సభ్యత్వ నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. రెండు వారాల సమయాన్ని వినియోగించుకుని సమష్టిగా భారీగా సభ్యత్వాలను చేయించేలా లక్ష్యాలు పెట్టుకోవాలని అన్నారు. పార్లమెంటు నియోజకవర్గాల వారీగా సమన్వయకర్తలను నియమించనున్నట్టు తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజల అభిప్రాయాలు సేకరించి స్పష్టమైన నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు. స్థానిక సమస్యల పరిష్కారంలో చొరవ చూపితే పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని చెప్పారు. జెన్ జీని పార్టీకి దగ్గర చేయాలని... కొత్త సభ్యుల చేరికపై దృష్టి పెట్టాలని సూచించారు. గతంలో 12.6 లక్షల సభ్యత్వాలు నమోదయ్యాయని... ఈసారి రెట్టింపు సభ్యత్వాలు లక్ష్యంగా పెట్టుకోవాలని తెలిపారు.

### కాంగ్రెస్ కార్యకర్తల నిరసన
## దిగ్భ్రాంతి కలిగించింది

అమరావతి: ఢిల్లీలో నిన్న "ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026"లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సృష్టించిన గందరగోళంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం, విచారం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ వేదికపై వారి ప్రవర్తన దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలిపారు. ఏఐ రంగంలో ఎదుగుతున్న భారత్ శక్తిని ప్రపంచానికి చాటేందుకు ఉద్దేశించిన సదస్సులో ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ మేరకు లోకేశ్ ఒక ప్రకటన విడుదల చేశారు. "ఏఐ సూపర్ పవర్‌గా భారత్ ఎదుగుతున్న తీరును ప్రదర్శించేందుకు ఈ సదస్సు ఒక గొప్ప అవకాశం. అలాంటి ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ కార్యక్రమాన్ని రాజకీయ వేదికగా మార్చడం ద్వారా ప్రపంచం ముందు మనందరి ప్రతిష్ఠను తగ్గించారు. ఇది దిగ్భ్రాంతికరం, విచారకరం" అని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశం ఇంతకంటే మెరుగైన గౌరవానికి అర్హమైనదని ఆయన అభిప్రాయపడ్డారు. "మనం ఇలాంటి చిల్లర రాజకీయాలను పక్కనపెట్టి, ఆవిష్కరణలు, నైపుణ్యం ద్వారా దేశ నిర్మాణానికి ప్రాధాన్యత ఇద్దాం" అని లోకేశ్ పిలుపునిచ్చారు. దేశ ప్రతిష్ఠకు సంబంధించిన విషయాల్లో రాజకీయాలు చేయడం తగదని ఆయన హితవు పలికారు.

## కాంగ్రెస్ నేతలు బట్టలు విప్పి తిరగడం దారుణం



ఢిల్లీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సదస్సులో కాంగ్రెస్ నేతలు బట్టలు విప్పి నిరసన తెలపడం తనను తీవ్రంగా ఆవేదనకు గురిచేసిందని అన్నారు. పల్నాడు జిల్లా వినుకొండలో జరిగిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోని 60కి పైగా దేశాలు తమ ఆవిష్కరణలతో పాల్గొన్న అంతర్జాతీయ సదస్సులో ఇలాంటి చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన ఈ పనులు దేశ ప్రతిష్ఠకు నష్టం కలిగిస్తాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. టెక్నాలజీని స్వాగతించాల్సింది పోయి, ఇలాంటి నిరసనలు చేయడం దారుణమని పేర్కొన్నారు. తాను ఇటీవల ఢిల్లీ ఏఐ సదస్సుకు హాజరయ్యానని, వైద్యం, విద్య, వ్యవసాయం వంటి రంగాల్లో టెక్నాలజీ వినూత్న మార్పులు తీసుకురాబోతోందని వివరించారు. టెక్నాలజీని ప్రజల మేలు కోసం వినియోగించడం తనకు అలవాటని స్పష్టం చేశారు. రాష్ట్రంలో టెక్నాలజీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, విశాఖలో గూగుల్ డేటా సెంటర్, అమరావతిలో క్వాంటం కంప్యూటర్ త్వరలో అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. వ్యవసాయంలోనూ టెక్నాలజీని తీసుకొచ్చి సాగును సులభతరం చేస్తామని హామీ ఇచ్చారు.

# సూపర్ సిక్స్ కార్యక్రమాన్ని సూపర్ హిట్ చేసి చూపించాం

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఘన వ్యర్థాల సేకరణ కోసం ఏర్పాటు చేసిన 'స్వచ్ఛ రథాన్ని', ఈ-ఆటోలను జెండా ఊపి ప్రారంభించారు.

దేశంలోనే ఏపీ అగ్రగామి

ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు అన్నారు. "దేశంలో ఏ రాష్ట్రమూ ఏపీకి దరిదాపుల్లో లేనంత సంక్షేమాన్ని అందిస్తున్నాం. మొదటి తారీఖునే పేదల సేవలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో స్వయంగా పాల్గొంటున్నాను. 'తల్లికి వందనం' ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా ఆర్థిక సాయం అందిస్తున్నాం. 'అన్నదాత సుఖీభవ' కింద రైతులకు మూడు విడతల్లో రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నాం" అని వివరించారు.

మహిళా సాధికారత, ప్రజల భాగస్వామ్యం

మహిళల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. "స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. వారు ఈ పథకాన్ని చక్కగా వినియోగించుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉంది. లక్ష మంది మహిళలను ఎంఎస్ఎంఈలుగా తీర్చిదిద్దుతున్నాం" అని పేర్కొన్నారు. పీ4 కార్యక్రమం కింద ఇప్పటివరకు 10 లక్షల కుటుంబాలను దత్తత తీసుకున్నామని, వారికి మార్గనిర్దేశం చేసేందుకు లక్ష మంది మార్గదర్శులు ముందుకు వచ్చారని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా 561 స్వయం సహాయక సంఘాలకు రూ.100.14 కోట్ల చెక్కును అందించారు.

టెక్నాలజీతో సుపరిపాలన

పౌర సేవల్లో టెక్నాలజీ వినియోగానికి పెద్దపీట వేస్తున్నామని చంద్రబాబు చెప్పారు. "దేశంలో ఏ రాష్ట్రం కూడా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సేవలు అందించడం లేదు. త్వరలో విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో శిక్షణ ఇచ్చేందుకు ఏఐ ట్యూటర్‌ను తీసుకువస్తున్నాం. ఇటీవల బిల్ గేట్స్ కూడా రాష్ట్రానికి వచ్చి రైతులు టెక్నాలజీని వినియోగిస్తున్న తీరును చూసి ఆనందం వ్యక్తం చేశారు" అని గుర్తుచేశారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్, అమరావతిలో క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు కానున్నాయని వెల్లడించారు.

ఆరోగ్యానికి భరోసా, వ్యవసాయానికి చేయూత

ప్రజల ఆరోగ్యం కోసం యూనివర్సల్ హెల్త్ పాలసీ తీసుకువస్తున్నామని, పేద కుటుంబాలకు ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు ద్వారా రూ.25 లక్షల వరకు చికిత్స ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. వ్యవసాయంలోనూ టెక్నాలజీని ప్రవేశపెట్టి సాగును సులభతరం చేస్తామన్నారు. రైతులు పండించే పంటలకు మార్కెట్ ధర అందేలా, సాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వినుకొండను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దే ఆలోచన ఉందన్నారు.

**స్వచ్ఛాంధ్ర లక్ష్యంగా పటిష్ఠ చర్యలు**

స్వచ్ఛమైన వాతావరణం కల్పించడమే 'స్వచ్ఛాంధ్ర' లక్ష్యమని సీఎం అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారాయణ నేతృత్వంలో ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరంగా సాగుతోందన్నారు. "గత పాలకులు వదిలేసిన 108 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించే బృహత్తర కార్యక్రమం చేపట్టాం. మార్చి నాటికల్లా గ్రామీణ ప్రాంతాల్లో వందశాతం డోర్ టు డోర్ చెత్త సేకరణ పూర్తి చేస్తాం" అని ఆదేశించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించామని, దీనివల్ల పశువులు, ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందని వివరించారు.

చెత్త నుంచి సంపద.. మారాల్సిన తీరు

చెత్తను సంపదగా మార్చే ప్రక్రియను ప్రోత్సహిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. "విశాఖ, గుంటూరులలో చెత్త నుంచి విద్యుత్ తయారు చేసే ప్లాంట్లు ఉన్నాయి. రాజమండ్రితో పాటు మరో 5 ప్లాంట్లు త్వరలో ఏర్పాటు చేస్తాం. రాష్ట్రంలో 4 లక్షలకు పైగా కుటుంబాలు హోం కంపోస్టింగ్ ద్వారా ఎరువు తయారు చేసుకుంటున్నాయి" అని ప్రశంసించారు. చెత్త నిర్వహణలో జపాన్ పౌరుల తరహాలో మన ఆలోచనా తీరు మారాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, గొట్టిపాటి రవికుమార్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్, కలెక్టర్ కృతికా శుక్లా తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో వార్ రూమ్ నిర్వహిస్తాం..

మొదటి పేజీ తరువాయి

ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. కృత్రిమ మేధ వినియోగం, నియంత్రణ, చట్టపరమైన మార్గదర్శకాలు, జాతీయ భద్రత వంటి అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమని అన్నారు. మానవ చరిత్రలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మార్చాయో గుర్తుచేశారు. ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని, ఇది కేవలం ఇంకొక టెక్నాలజీ కాదని, మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించగలదని, నిర్ణయాలు తీసుకోగలదని అన్నారు. రోబోటిక్స్‌తో కలిసినప్పుడు యంత్రాలు మానవ మేధస్సుతో పాటు శారీరక సామర్థ్యాన్ని కూడా పొందుతున్నాయని చెప్పారు. దేశానికి తక్షణ జాతీయ ఏఐ రోడ్‌మ్యాప్ అవసరమని నొక్కిచెప్పారు. ఏఐ అభివృద్ధి ప్రతి దశలో భారత్ స్పష్టమైన వ్యూహంతో ముందుకు సాగాలని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ పరిణామాలను నిశితంగా పర్యవేక్షించేందుకు కేంద్రం, రాష్ట్రాల సమన్వయంతో జాతీయ 'ఏఐ వార్ రూమ్'ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. కేంద్రం అనుమతిస్తే హైదరాబాద్‌లో అలాంటి వార్ రూమ్ నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు.

ప్రపంచ స్థాయి పరిశోధనలకు ఊతమిచ్చే ఏఐ యూనివర్సిటీని దేశంలో స్థాపించాలని సీఎం కోరారు. ఏఐ విస్తరణ నేపథ్యంలో ఉపాధిపై ఉద్భవిస్తున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ, కొన్ని రంగాల్లో ఉద్యోగ నష్టాలు సంభవించవచ్చని, అయితే సరైన రీ స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ చర్యల ద్వారా ఏఐ సృష్టించే కొత్త అవకాశాలు మరింత విస్తృతంగా ఉంటాయని రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. యువతను ఏఐ ఆధారిత భవిష్యత్తుకు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. స్టార్టప్‌లకు మద్దతు కల్పించేందుకు జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిచే 'ఏఐ స్టార్టప్ విలేజ్'ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి రాష్ట్రం సిద్ధంగా ఉందని సీఎం ప్రకటించారు. ఏఐ రంగంలో విధానాలు, చట్టాలు, నైతిక ప్రమాణాలకు మార్గనిర్దేశం చేసే అత్యున్నత సంస్థగా ఇండియా ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రిని కోరారు. ఏఐ అభివృద్ధి, సామాజిక న్యాయం, పేదరిక నిర్మూలన, ప్రజా సేవల మెరుగుదల, జాతీయ భద్రతకు తోడ్పడేలా ఉండాలని సూచించారు. బాధ్యతాయుతమైన, సమ్మిళిత, భవిష్యత్ దృష్టితో కూడిన ఏఐ వ్యవస్థను నిర్మించేందుకు ప్రపంచ నిపుణులు, సంస్థలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

### కాంగ్రెస్‌లో ఏ లిస్టులూ ఉండవ్..
## కేవలం మెరిట్ లిస్టే

అనంతగిరి: కాంగ్రెస్‌లో తొలి నుంచి భిన్నాభిప్రాయాలు వెలువరించే స్వేచ్ఛ ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భిన్నాభిప్రాయాలు చెప్పినంత మాత్రాన వారిని వేధించే సంస్కృతి పార్టీలో లేదన్నారు. మనలో మనం కొట్లాడుకుంటే పార్టీ కోసం కష్టపడే లక్షలాది కార్యకర్తలకు అన్యాయం చేసినవాళ్లమవుతామన్నారు. ఎన్నికలకు సమగ్ర సన్నద్ధత, ప్రజలతో అనుసంధానమే లక్ష్యంగా తెలంగాణ, ఏపీకి చెందిన డీసీసీ అధ్యక్షులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వికారాబాద్ జిల్లా అనంతగిరిలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. " మోతీలాల్ నెహ్రూ దేశం కోసం రూ.వేల కోట్ల ఆస్తులను త్యాగం చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ దేశం కోసం ఎన్నో ఏళ్లు జైలులో ఉన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర చేసి ప్రజల మధ్య రోజుల తరబడి ఉన్నారు. నేను పీసీసీ అధ్యక్షుడిని అయ్యే నాటికి పార్టీ పరిస్థితి క్లిష్టంగా ఉండేది. పార్టీలోనూ కొందరి నుంచి వ్యతిరేకత ఎదుర్కొన్నాను. నేతలందరినీ కలిసి నా ఆలోచన చెప్పి.. అందర్నీ ఒప్పించాను. అందరం కృషి చేయడంతో పార్టీ ఓటింగ్ పెరిగింది. డీసీసీ అధ్యక్షులుగా బాగా పని చేసిన వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చాం. ఎమ్మెల్యే టికెట్లు పొందలేని వారికి ఎమ్మెల్సీలు ఇచ్చాం. పార్టీ కోసం కృషి చేసిన మరో 60 మందికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చాం. పార్టీలో అందరి పనితీరు మీద నిరంతరం పర్యవేక్షణ ఉంటుంది. మెరిట్ ఉన్నవారికి పార్టీలో కచ్చితంగా న్యాయం జరుగుతుంది. పార్టీలో ఏ లిస్టులకు చోటు లేదు.. కేవలం మెరిట్ లిస్టు ప్రకారమే అవకాశాలు వస్తాయి. డీసీసీ పదవి ఎంతో విలువైనది.. వచ్చిన అవకాశం దుర్వినియోగం చేసుకోవద్దు. డీసీసీ నుంచి పీసీసీ కావొచ్చు. ఎమ్మెల్యే కావొచ్చు.. ఎంపీ కావొచ్చు.. సీఎం కావొచ్చు" అని రేవంత్ రెడ్డి అన్నారు.

### పరీక్షలు ఉన్నాయని
## ఆందోళన వద్దు

మొదటి పేజీ తరువాయి

ఈ నేపథ్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విద్యార్థులకు సూచనలు చేశారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా, పూర్తి ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆమె ఆకాంక్షించారు. పదో తరగతి, ఇంటర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికి ఆమె శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షల్లో ఆందోళనకు గురికాకుండా ఎంత వస్తే అంత రాయాలని సూచించారు. ఫలితాల కోసం ఏమాత్రం ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు. పరీక్షలు బాగా రాయలేనేమోననే ఆందోళనతో ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నట్లు వార్త చూశానని, కాబట్టి ఫలితాల గురించి భయపడవద్దని అన్నారు. పరీక్షలు అనేవి జీవితంలో చిన్న పందెమని గుర్తుంచుకోవాలని సూచించారు. ఒక పరీక్ష సరిగ్గా రాయకుంటే మన జీవితం అంతటితో ఆగిపోదని అన్నారు. పరీక్షల తర్వాత ఎంతో జీవితం ఉందని వ్యాఖ్యానించారు. పరీక్షల భయంతో ఏదైనా చేసుకుంటే తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఎంత క్షోభిస్తారో గుర్తుంచుకోవాలని అన్నారు. పరీక్షల వంటి చిన్న చిన్న అంశాలను దాటుకుంటూ వెళితే జీవితంలో పెద్ద పెద్ద వాటిని సులభంగా ఎదుర్కోవచ్చని అన్నారు.

### ఏఐ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ వ్యవహార శైలిపై జగన్ విమర్శలు

అమరావతి: ఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సులో నిన్న మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఎగ్జిబిషన్ హాల్ నంబర్-5 వద్ద నిరసనకు దిగారు. పదుల సంఖ్యలో వచ్చిన కార్యకర్తలు హఠాత్తుగా టీ-షర్టులు విప్పేసి భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారి టీ-షర్టులపై 'ఎప్‌స్టీన్స్ ఫైల్స్', 'మోదీ రాజీపడ్డారు' వంటి వాక్యాలు, ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫొటోలు ముద్రించి ఉన్నాయి. సదస్సుకు హాజరైన కొందరు ప్రతినిధులు నిరసనకారులను ప్రశ్నించగా ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. వెంటనే భద్రతా సిబ్బంది జోక్యం చేసుకుని నిరసనకారులను అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటన సదస్సు ప్రాంగణంలో కలకలం రేపింది. ఈ ఘటనపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... ఏఐ సమ్మిట్ లో మనమంతా సిగ్గుపడేలా యూత్ కాంగ్రెస్ వ్యవహరించిందని మండిపడ్డారు. మన రాజకీయాలు ఎటువైపు వెళుతున్నాయని ప్రశ్నించారు. మన దేశాన్ని ఎవరూ, ఎప్పుడూ కించపరచకూడదని చెప్పారు. మన మధ్య ఎలాంటి రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ... ప్రపంచం ముందు అందరం ఐక్యంగా ఉండాలని అన్నారు.

### ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026...
## న్యూఢిల్లీ డిక్లరేషన్‌కు 88 దేశాల ఆమోదం

మొదటి పేజీ తరువాయి

మెగా 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' విజయవంతంగా ముగిసింది. ఈ సదస్సులో 'న్యూఢిల్లీ డిక్లరేషన్ ఆన్ ఏఐ ఇంపాక్ట్'ను ఆమోదించారు. భారత్‌తో సహా 88 దేశాలు, అంతర్జాతీయ సంస్థలు దీనికి మద్దతు తెలపడం ప్రపంచ ఏకాభిప్రాయానికి నిదర్శనంగా నిలిచింది. ఆర్థిక వృద్ధి, సామాజిక శ్రేయస్సు కోసం ఏఐని ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై ఈ డిక్లరేషన్ ఒక స్పష్టమైన మార్గాన్ని నిర్దేశిస్తోంది. 'సర్వజన హితాయ, సర్వజన సుఖాయ' (అందరి సంక్షేమం, అందరి ఆనందం) అనే భారతీయ తాత్విక సూత్రాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఈ డిక్లరేషన్‌ను రూపొందించారు. ఏఐ ద్వారా లభించే ప్రయోజనాలు ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ సమానంగా అందాలనే ఆశయాన్ని ఇది పునరుద్ఘాటించింది. "వసుధైవ కుటుంబకం" (ప్రపంచమంతా ఒకే కుటుంబం) అనే భావనతో, అన్ని దేశాలు తమ పౌరుల ప్రయోజనాల కోసం ఏఐని అభివృద్ధి చేసి, వినియోగించుకునేలా వనరులను అందుబాటులోకి తీసుకురావాల్సిన ప్రాముఖ్యతను ఈ తీర్మానం నొక్కి చెప్పింది. అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయడం, అన్ని భాగస్వామ్య పక్షాలను కలుపుకొనిపోవడం, దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించడం, విశ్వసనీయమైన ఫ్రేమ్‌వర్క్‌ల ద్వారా ఏఐ పురోగతిని ప్రోత్సహించడం వంటి అంశాలకు ఇందులో ప్రాధాన్యత ఇచ్చారు. ఈ డిక్లరేషన్ ఏడు కీలక స్తంభాల ఆధారంగా రూపొందింది. 1. ఏఐ వనరుల ప్రజాస్వామ్యీకరణ 2. ఆర్థిక వృద్ధి, సామాజిక శ్రేయస్సు 3. సురక్షితమైన, విశ్వసనీయమైన ఏఐ 4. శాస్త్రీయ ప్రగతికి ఏఐ 5. సామాజిక సాధికారతకు ఏఐ లభ్యత 6. మానవ వనరుల అభివృద్ధి 7. స్థిరమైన, సమర్థవంతమైన, వినూత్నమైన ఏఐ వ్యవస్థలు. "ఏఐని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలంటే పటిష్టమైన డిజిటల్ మౌలిక సదుపాయాలు, అందరికీ అందుబాటులో ఉండే అర్థవంతమైన కనెక్టివిటీ అత్యంత అవసరం" అని ఈ డిక్లరేషన్ స్పష్టం చేసింది. ఓపెన్ సోర్స్, ఇంధన సామర్థ్యం గల ఏఐ మౌలిక సదుపాయాల అవసరాన్ని కూడా ఇది హైలైట్ చేసింది. 'చార్టర్ ఫర్ ది డెమొక్రాటిక్ డిఫ్యూజన్ ఆఫ్ ఏఐ' అనే స్వచ్ఛంద, నిర్బంధం లేని ఫ్రేమ్‌వర్క్‌ను కూడా ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఇది జాతీయ చట్టాలను గౌరవిస్తూనే, ఏఐ వనరులను అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి, స్థానిక ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి దోహదపడుతుంది. శాస్త్రీయ పరిశోధన, అభివృద్ధి, పాలన, ప్రభుత్వ సేవల వంటి రంగాల్లో ఏఐ పాత్రను విస్తరించాలని డిక్లరేషన్ పిలుపునిచ్చింది. సురక్షితమైన, నమ్మకమైన ఏఐ వ్యవస్థలను నిర్మించడం ద్వారానే ప్రజల్లో విశ్వాసం పెరిగి, దాని పూర్తి ప్రయోజనాలను పొందగలమని పేర్కొంది. ఈ సమ్మిట్ ద్వారా ఏర్పడిన ఏకాభిప్రాయం, భవిష్యత్తులో ఏఐని మానవాళి ఉజ్వల భవిష్యత్తు కోసం ఉపయోగించుకోవడానికి అవసరమైన అంతర్జాతీయ సహకారానికి మార్గం సుగమం చేస్తుందని సభ్య దేశాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.

### నేను పార్టీ అధ్యక్షుడిని అయ్యే నాటికి పార్టీ పరిస్థితి క్లిష్టంగా ఉంది: రేవంత్ రెడ్డి

హైదరాబాద్: తాను టీపీసీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టే నాటికి పార్టీ పరిస్థితి క్లిష్టంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రేవంత్ రెడ్డి అన్నారు. పార్టీలో కూడా కొందరి నుంచి వ్యతిరేకత ఎదుర్కొన్నానని, నేతలందరినీ కలిసి తన ఆలోచన చెప్పి వారిని ఒప్పించానని గుర్తుచేసుకున్నారు. వికారాబాద్ జిల్లా అనంతగిరిలో నిర్వహించిన ఏపీ, తెలంగాణ డీసీసీ అధ్యక్షుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీలో తొలి నుంచి భిన్నాభిప్రాయాలు వెలువరించే స్వేచ్ఛ ఉందని అన్నారు. భిన్నాభిప్రాయాలు చెప్పినంత మాత్రాన వారిని వేధించే సంస్కృతి కాంగ్రెస్ పార్టీలో లేదని వెల్లడించారు. మనలో మనం కొట్టుకుంటే పార్టీలో కష్టపడి పనిచేసే లక్షలాది మంది కార్యకర్తలకు అన్యాయం చేసినట్లు అవుతుందని అన్నారు. అందరి కృషి వల్లే తెలంగాణలో పార్టీ తిరిగి పుంజుకున్నదని అన్నారు. డీసీసీ అధ్యక్షులుగా బాగా పనిచేసిన వారికి ఎమ్మెల్యే టిక్కెట్లు ఇచ్చామని, ఎమ్మెల్యే టిక్కెట్లు రాని వారికి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చామని తెలిపారు. పార్టీ కోసం పనిచేసిన మరో అరవై మందికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చామని ముఖ్యమంత్రి వెల్లడించారు. పార్టీలో అందరి పనితీరుపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని హెచ్చరించారు. పార్టీ కోసం శ్రమించే వారికి కచ్చితంగా న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. మెరిట్ ప్రకారమే పార్టీలో అవకాశాలు వస్తాయన్నారు. డీసీసీ పదవి ఎంతో విలువైనదని, దీనిని ఏమాత్రం దుర్వినియోగం చేసుకోవద్దని హితవు పలికారు. మంచి ప్రతిభ కనబరిస్తే ఆ తర్వాత ఎమ్మెల్యే, మంత్రి, ముఖ్యమంత్రి కూడా కావొచ్చని అన్నారు. నాయకులు ఎప్పుడూ ప్రజల్లో ఉండాలని సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర చేసి ప్రజల మధ్య రోజుల తరబడి ఉన్నారని అన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశారని గుర్తుచేశారు. మోతీలాల్ నెహ్రూ దేశం కోసం వేల కోట్ల రూపాయలను ఆ రోజుల్లోనే త్యాగం చేశారని, జవహర్ లాల్ నెహ్రూ జైల్లో ఉన్నారని తెలిపారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారని తెలిపారు.

### ఏఐ సమ్మిట్ వద్ద యూత్ కాంగ్రెస్ నిరసనలపై కేటీఆర్ స్పందన

హైదరాబాద్: ఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ - 2026 వేదిక వద్ద యూత్ కాంగ్రెస్ నాయకులు చేసిన నిరసనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి అంతర్జాతీయ సదస్సులను రాజకీయ ప్రదర్శనలకు ఉపయోగించడం దేశ ప్రతిష్ఠను దెబ్బతీసే చర్య అని అభివర్ణించారు. అంతర్జాతీయ సదస్సులు దేశ ప్రతిభను, సామర్థ్యాన్ని ప్రపంచానికి చూపించే వేదికలని అన్నారు. ఇలాంటి వేదికల్లో హుందాగా వ్యవహరించాలని చెప్పారు. రాజకీయ విభేదాలు సహజమే అయినా... అభిప్రాయ భేదాలను వ్యక్తపరచడానికి సరైన సమయం, సరైన వేదిక ఉండాలని కేటీఆర్ అన్నారు. గ్లోబల్ ఈవెంట్‌లలో ఇలాంటి నిరసనలు చేపట్టడం వల్ల భారత్‌పై అంతర్జాతీయంగా ప్రతికూల అభిప్రాయం ఏర్పడే ప్రమాదం ఉందని విమర్శించారు. ఈ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తున్న సమయంలోనే యూత్ కాంగ్రెస్ నాయకులు నిరసన చేయడం చాలా విచిత్రంగా ఉందని వ్యాఖ్యానించారు.

### 'ఏఐ'ని అదుపుచేసి ముందుకు వెళ్లాలి.. మానవ సంబంధాలు మంటగలిసిపోతాయేమో:

ఢిల్లీ: కృత్రిమ మేధ(ఏఐ)ని అదుపుచేసి ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. ఏఐ వస్తే మానవ సంబంధాలు మంటగలిసిపోతాయేమోననే భయం తనకు ఉందని అన్నారు. విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉండకుండా ఏఐని కట్టడి చేయాల్సి ఉందని అన్నారు. విజయవాడలోని పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన పూర్వ విద్యార్థుల సంఘం స్వర్ణోత్సవ సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశాన్ని, మాతృభాషను, చదువుకున్న విద్యా సంస్థను, గురువులను మరిచిపోకూడదని అన్నారు. మన కట్టు, బొట్టుకు ప్రాధాన్యత ఇవ్వాలని, తెలుగు భాష గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని అన్నారు. యువత పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సామాజిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. మన పూర్వీకులు మనకు అందించిన సంప్రదాయాలని భావితరాలకు అందించాలని వ్యాఖ్యానించారు. భారత్ విశ్వగురువు అయినప్పటికీ ఏ దేశం మీదా దండయాత్ర చేయలేదని గుర్తు చేశారు. భారత్ సత్తాను ప్రపంచ వేదికల మీద మన వారు చాటుతున్నారని ప్రశంసించారు. కులం కంటే గుణం మిన్న అనే విషయాన్ని అందరూ గుర్తించాలని అన్నారు. డిగ్రీల కంటే పరిజ్ఞానం ముఖ్యమని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాంకేతికతకు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో చాలా రంగాల్లో ఉద్యోగాలు పోయే అవకాశం ఉందని, దీని గురించి మాట్లాడాల్సిన అవసరం ఉందని వెంకయ్యనాయుడు అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లో నాయకులు బూతులు విపరీతంగా మాట్లాడుతున్నారని, గత ఎన్నికల్లో బూతులు మాట్లాడిన వారు ఓడిపోయారని వెల్లడించారు. సమాజం కూడా అలాంటి వాళ్లను బహిష్కరించాలని హితవు పలికారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో వసతులు లేక అవస్థలు పడుతున్న లబ్ధిదారులు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం(నేటిశుభోదయ)ఫిబ్రవరి 21.: ధర్పల్లి మండల కేంద్రంలో పంపిణీ చేసిన 48 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతుల కొరత వేధిస్తుంది. రెండు నెలల క్రితం ఇండ్లు కేటాయించగా, ఇటీవల గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. సుదూర ప్రాంతాల నుండి నీళ్లు తెచ్చుకోవాల్సి వస్తుందని, అధికారులు వెంటనే స్పందించి వసతులు కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## దుబ్బాకలో రాధాకృష్ణ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 21.: ధర్పల్లి మండలం దుబ్బాక గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా రాధాకృష్ణ ఆలయాన్ని నిర్మించారు. ఈ నెల 18వ తేదీ నుంచి మూడు రోజుల పాటు ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాన్ని రంగురంగుల పూలు, మిరమిట్లు గొలిపే విద్యుత్ బల్బులతో అందంగా తీర్చిదిద్దారు. శుక్రవారం ఉదయం నుంచి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా బ్రహ్మోణతములు వేదమంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోక్తంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన చేశారు.

## ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి భేటీ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని శనివారం కలిశారు. వీ.వెంకటాయపాలెం వద్ద గల ఐడిఓసికి వెళ్లగా అదనపు కలెక్టర్ పీ. శ్రీనివాసరెడ్డి పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్ లో అనుదీప్ దురిశెట్టితో భేటీ అయ్యారు. ఎంపీ నిధుల పనుల పురోగతిపై ఆరా తీశారు. ఇంకా కొత్తగా చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలు తెలుసుకున్నారు. ఈజీఎస్ పనులు వేగవంతంగా పూర్తి చేయించాలని సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్యా బోధన

### - గుడిపూడి శ్రీనివాసరావు



ఖమ్మం , నేటి శుభోదయ ::: ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన ,నాణ్యమైన విద్య అందించ బడుతుందని, ప్రభుత్వం అందించే సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు విద్యలో రాణించాలని నెమలిపురి తండా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు .శనివారం పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన భోజనం, యూనిఫామ్ , పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత విద్య బోధించడం జరుగుతుందని ,విద్యార్థులను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచే విధంగా ప్రోత్సహం ఉంటుందని తెలిపారు. అదే విధంగా రాబోయే ఎఫ్ ఎల్ఎస్, ఎఫ్ ఏ -4 పరీక్షల కోసం పిల్లలను సిద్ధ మయ్యేవిధంగా తల్లిదండ్రులు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఏ పి సి చైర్మన్ గుగులోత్ బుజ్జి, పాఠశాల ఉపాధ్యాయులు నునావత్ వెంకన్న, అజ్మీర రాము, అంగన్వాడీ టీచర్స్ పద్మ, కవిత, సరస్వతి ,ఆయాలు మంజుల, శాంత, సుశీల, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## దొనబండ గ్రామానికి 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు



ఖమ్మం అర్బన్, నేటి శుభోదయ ::: రఘునాథపాలెం మండలం పరిధిలోని దొనబండ గ్రామంలో గత పది సంవత్సరాలుగా తీవ్ర కరెంటు కొరత సమస్యతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఎండాకాలంలో కూలర్లు, టీవీలు, ఫ్యాన్లు, ఏసీలు సరిగా పని చేయక ప్రజలు అసౌకర్యానికి గురయ్యారు. ఈ సమస్యను గ్రామస్తులు దొనబండ సర్పంచ్ నవీన్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి విద్యుత్ శాఖ అధికారులతో చర్చించారు. విద్యుత్ శాఖ ఏఈ సతీష్ కుమార్ తక్షణ చర్యలు తీసుకుని గ్రామానికి 25 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ విడుదల చేయడం జరిగింది. దీంతో గ్రామంలో విద్యుత్ సరఫరా మెరుగుపడి, కరెంటు కొరత సమస్యకు పరిష్కారం లభించింది. గ్రామస్తులు సర్పంచ్ నవీన్ కి, విద్యుత్ శాఖ అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాభివృద్ధి దిశగా మరో ముందడుగు వేసింది.



## ఐదవ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షలకు పరీక్ష సామాగ్రిని ఇచ్చిన డెంటల్ వైద్యులు రాజేష్



ఖమ్మం, కొణిజర్ల, నేటి శుభోదయ ::: యుపిఎస్ గణేశ్వరం పాఠశాల తల్లిదండ్రులు సమావేశం లో ఆదివారం జరిగే 5వ తరగతి గురుకుల ప్రవేశ విద్యార్థిని విద్యార్థులకు ఖమ్మం డాక్టర్ రాజేష్ డెంటల్ పిల్లలు కావలసిన పాడ్, పెన్ను, రేజర్, పెన్సిల్ లను శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే విజయ, ఉపాధ్యాయులు ఎల్ గోపాల్ రావు, రఫిక్ పాషా, ఎన్ వెంకటేశ్వరావు, ఏ విజయలక్ష్మి, గ్రామ పెద్దలు కొర్ర శీను, అంగన్వాడి సిబ్బంది కౌసల్య, రాధా, సోమ్లీ, ప్రియాంక, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గోపాలరావు మాట్లాడుతూ మన పాఠశాలలో ప్రతి ఏటా సంవత్సరం నుండి 100 మంది పైగా గురుకుల లో సీటు సంపాదించుకొని మంచి విద్య పొజిషన్లో ఉండటం జరిగింది. దానికి అన్ని రకాలుగా సహకరించిన దాతలకు ఈ సందర్భంగా పాఠశాల స్టాఫ్ వారికి అభినందనలు తెలపటం జరిగింది.



## మంత్రి పొంగులేటి సహకారంతో ఏదులాపురంను మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి

### ప్రజా సమస్యల పరిష్కారానికి చైర్ పర్సన్ కార్యాలయం వేదిక కావాలి

### సయ్యద్ సాదిక్ అలీ, ఆర్ పి వి వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ఖమ్మం రూరల్ మండలంలోని 12 గ్రామ పంచాయతీలను కలిపి, ఏదులాపురం మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం శుభపరిణామమని రాజ్యాంగ పరిరక్షణ వేదిక జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ పేర్కొన్నారు. సమగ్ర ప్రాంతీయ అభివృద్ధికి ఇది బలమైన పునాది అవుతుందని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక చొరవతో అధిక నిధులు కేటాయించి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని కోరారు. అభివృద్ధి కార్యక్రమాలకు స్పష్టమైన బ్లూప్రింట్ సిద్ధం చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలల మెరుగుదల, ఆధునిక వైద్య పరికరాలతో 100 పడకల ఆసుపత్రి, పార్కులు, తాగునీరు, రహదారులు, కాలువలు వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని వివరించారు. మున్సిపాలిటీ పరిధిలోని సాయి గణేష్ నగర్‌లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల అనిత ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని తుంబూరు దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ మాట్లాడుతూ ఈ ఏదులాపురం మున్సిపల్ కార్యాలయం ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారానికి వేదిక కావాలని ఆకాంక్షించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో చైర్‌పర్సన్ ముందుండాలని, ముఖ్యంగా తాగునీరు, శుభ్రత, వీధి దీపాలు, కాలువల నిర్మాణంపై ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మహిళా నాయకత్వం బలోపేతం కావడం అభివృద్ధికి శుభసూచకమని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చగల సమర్థుడైన నాయకుడు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే నంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని అభిప్రాయపడ్డారు. ప్రత్యేకంగా ఈ మున్సిపాలిటీ లోని ప్రజలు అన్యోన్యంగా కలిసి ఉంటారని కాబట్టి మునిసిపాలిటీ అభివృద్ధిలో ప్రజలంతా కలిసి రావాలని సాదికలి పిలుపునిచ్చారు. చైర్‌పర్సన్ పోకల అనిత మాట్లాడుతూ ప్రజల సేవే తన ధ్యేయమని స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నమ్మకాన్ని నిలబెట్టుకుని ఏదులాపురాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, యువత మరియు మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మునిసిపాలిటీ ప్రజలు పాల్గొన్నారు.

## రేపు గాయని మాలతికి అభినందన సత్కారం

### స్వరమాధురిచే సంగీత విభావరి



ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: స్వరమాధురి కల్చరల్ యూనిట్ ఆధ్వర్యంలో ఇటీవలి ప్రపంచ రికార్డ్ నెలకొల్పిన గాయని వంజా మాలతిని ఘనంగా సత్కరించనున్నట్లు ఆ సంస్థ అధ్యక్ష ఉపాధ్యక్షులు ఆదిరాజు పురుషోత్తమరావు,ఆరేపల్లి పున్నయ్య,కార్యదర్శి ఎస్.ప్రకాష్ తెలిపారు. సోమవారం ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో మాలతికి అభినందన సత్కారం ఏర్పాటు చేశామని,గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించి ఖమ్మం ఖ్యాతిని ఇనుమడింపజేశారని అన్నారు. 121 మంది గాయనీగాయకులతో కలిసి 121 సినిమా పాటలను14 గంటలపాటు ఆమె ఆలపించి రికార్డ్ సృష్టించారని, అంతకముందు 32 గంటలపాటు నిర్విరామంగా 400 పాటలు ఆలపించి2024 లో వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో ఆమె సాధించినఅంతర్జాతీయ రికార్డులు అంతే పదిలంగా వున్నాయని వివరించారు. ఈ సందర్భంగా ఉదయం 10 గంటలనుంచి సాయంత్రం 5 వరకు గాన లహరి కార్యక్రమం వుంటుందని అనంతరం సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సినీ సంగీత విభావరి జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రేక్షకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## జెఇఇ మెయిన్స్ పరీక్షలో ఎంపికైన చిన్నవాల్గోట్ విద్యార్థిని




నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటిశుభోదయ) ఫిబ్రవరి21.: సిరికొండ మండలం చిన్న వాల్గోట్ గ్రామంలో గల విద్యార్థిని జక్కు ప్రనోన్య ఆల్ ఇండియ జెఇఇ మెయిన్స్ పరీక్షలో ప్రకటించిన ఫలితాల్లో భాగంగా 99.18% సాధించడం గ్రామన్నికి గర్వ కారణంగా ఉందిని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. జక్కు ప్రవీణ్ స్వరూప కూతురు ప్రనోన్యను గ్రామసర్పంచ్, ఉపసర్పంచ్, దాడివే గణేశ్ మరియు రోండ్ల గోవర్ధన్ అభినందించాడం జరిగింది. ఇలాగే మన గ్రామంలోని ప్రతి విద్యార్థులు విద్యలో మరింత ఉన్నత స్థాయిలో ఎదగాలిని ఆశించించారు.

## మాణిక్యమ్మగూడ ప్రీ ప్రైమరీ స్కూల్ ప్రారంభోత్సవంలో

### పాల్గొన్న సర్పంచ్ పద్మకృష్ణ



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 20:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని మాణిక్యమ గూడా గ్రామంలో... ప్రీ ప్రైమరీ స్కూల్ ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ జెన్నపల్లి పద్మకృష్ణ మాట్లాడుతూ.. నేటి విద్యార్థులే రేపటి పౌరులు అంటూ చిన్న వయసులోనే మంచి విద్యను నేర్చుకున్నట్లయితే ఉన్నత స్థాయి ప్రభుత్వ రంగాలలో మరియు కార్పొరేట్ కంపెనీలలో మంచి విద్య వంతులుగా ముందుకు వెళ్లొచ్చని తెలియజేస్తూ మాణిక్యమ్మ గూడా గ్రామంలో.. నర్సరీ ఎల్కేజీ యూకేజీ క్లాస్ లు నడుపుకున్నట్టుగా తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు కాళీ ప్రసాద్, జే.రూప, పేరెంట్స్ జి శ్రీనివాస్, సుభాష్ యాదవ్, జె శ్రీరాములు, గ్రామపంచాయతీ కార్యదర్శి భాస్కర్, కారోబార్ రాఘవ్, గ్రామ పాలక మండలి సభ్యులు,గ్రామ నాయకులు వి దావీదు, జే వెంకటేష్, జి రమేష్, జే చెన్నయ్య, తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొంటారు

## సర్పంచ్ చెదురువెల్లి భాస్కర్ గౌడ్ నేతృత్వంలో చెరువు పరిశీలన

### నిర్దవెల్లి చెరువు సమస్యలపై అధికారుల ఫీల్డ్ విజిట్

### ఎమ్మెల్యే ఆదేశాలతో కదిలిన ఇరిగేషన్ శాఖ

### రైతుల పిలుపుకు స్పందించిన ఎమ్మెల్యే




కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండలంలోని నిర్దవెల్లి గ్రామ సమీపంలోని పెద్ద చెరువును శనివారం ఇరిగేషన్ శాఖ అధికారులు పరిశీలించారు. గ్రామ సర్పంచ్ చెదురువెల్లి భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు, రైతులు హాజరయ్యారు. ఇటీవల గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో రైతులు చెరువు సమస్యలను వివరించారు. చెరువులో మట్టిసేచు అధికంగా పేరుకుపోవడం, కాల్వలు మూసుకుపోవడం, నిల్వ సామర్థ్యం తగ్గిపోవడం వల్ల సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.రైతుల విన్నపంపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఆయన సూచనల మేరకు ఇరిగేషన్ శాఖ ఏఈ ఫాతిన చెరువును ప్రత్యక్షంగా పరిశీలించి పునరుద్ధరణకు అవసరమైన నివేదికలు సేకరించారు. చెరువు డీసిల్టింగ్, కాల్వల శుభ్రపరిచే పనులు, బండబండల మరమ్మతులు చేపడితే నిల్వ సామర్థ్యం పెరిగి సాగునీటి సమస్యలు తగ్గుతాయని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, వార్డు సభ్యులు నాగరాజు, మంజుల జంగేశ్, నాయకులు ముత్యాలు, సత్యనారాయణ, జానకిరాములు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




## రైతు భరోసా జాప్యంపై కేశంపేటలో గర్జించిన రైతులు

### వారం రోజుల్లో నిధులు వేయకపోతే మహాధర్నా

### రైతులకు అండగా మాజీ ఎంపీపీ, పార్టీ శ్రేణులు



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండల కేంద్రంలోని వైయస్సార్ చౌరస్తా వద్ద రైతులు నిర్వహించిన మెరుపు ధర్నా రాజకీయంగా చర్చనీయాంశమైంది. మొక్కజొన్న రైతులకు రావాల్సిన బకాయిలు, యాసంగి పంటకు రైతు భరోసా నిధులు ఆలస్యం కావడంతో రైతులు రాస్తారోకో చేపట్టి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రైతులకు సంఘీభావంగా మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్, భారతీయ రాష్ట్ర సమితి నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. నాలుగు నెలలుగా మొక్కజొన్న రైతులకు చెల్లింపులు నిలిపివేయడం, యాసంగి పంటకు రైతు భరోసా నిధులు ఇవ్వకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతు కుటుంబాలు అప్పుల భారంతో ఆర్థికంగా కుంగిపోతున్నాయని, వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.వచ్చే వారం రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయకపోతే వచ్చే సోమవారం మండల కేంద్రంలో భారీ మహాధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. రైతుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు రైతులు, రైతు సంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల లో తెలంగాణ ఇన్నోవేషన్ అండ్ ఇన్క్యుబేషన్ సెంటర్ (టిఐఐసి) ప్రారంభం - హ్యాకథాన్ ఘన ముగింపు




ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: స్థానిక పొన్నేకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో యువ ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందించే దిశగా తెలంగాణా ఇన్నోవేషన్ చైర్మన్ సందీప్ ముక్తాలా చేతుల మీదుగా తెలంగాణ ఇన్నోవేషన్ అండ్ ఇన్క్యుబేషన్ సెంటర్ (టిఐఐసి) ను ప్రారంభించారు.రెండు రోజులపాటు జరిగిన హ్యాకథాన్ ముగింపు సందర్భంగా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సందీప్ ముక్తాలా మాట్లాడుతూ తెలంగాణలోని వివిధ విద్యాసంస్థలతో కలిసి స్టార్టప్ ఇన్నోవేషన్‌ను ప్రోత్సహించేందుకు టిఐఐసి ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువ సృజనాత్మక విద్యార్థులు, యువతకు అవసరమైన మెంటరింగ్, ఫండింగ్, ఐడియేషన్, పూర్తి మద్దతు అందించే వేదికగా టిఐఐసి పనిచేస్తుందని చెప్పారు. ఈ క్రమంలో శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలను ఎంపిక చేయడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.రెండు రోజుల హ్యాకథాన్ ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ఏ పనినైనా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా చేయవచ్చు. కానీ అది సమర్థవంతంగా పనిచేయాలంటే విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత, సమస్యల పరిష్కార దృక్పథం కీలకం. విద్యార్థులు తమ తమ సబ్జెక్టుల్లో నైపుణ్యం పెంపొందించుకుని, ఇలాంటి హ్యాకథాన్‌ల ద్వారా ఆలోచనలను ప్రాజెక్టులుగా మార్చినప్పుడే నిజమైన ఆవిష్కరణలు సాధ్యమవుతాయి” అని అన్నారు. హ్యాకథాన్‌లో ఎంపికైన ఉత్తమ ప్రాజెక్టులను కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ రావు తేజ, ప్రిన్సిపాల్ జె. లక్ష్మి నారాయణ ప్రకటించి అభినందనలు తెలిపారు. వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహించే కార్యక్రమాలు మరింతగా నిర్వహిస్తామని తెలిపారు. టిఐఐసి ద్వారా విద్యార్థుల ఆలోచనలకు పరిశ్రమలతో అనుసంధానం కల్పించి, భవిష్యత్తులో స్టార్టప్‌ల రూపంలో ఎదిగేలా చేయడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, స్టార్టప్ ఆసక్తి కలిగిన యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల జరిగిన కార్యక్రమం లో డీన్ డాక్టర్ వి సుదర్శన్, టి పి ఓ డాక్టర్ రాజేష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, డిప్లమా ఇన్చార్జి కృష్ణ ప్రసాద్, డాక్టర్ జ్యోతి, డాక్టర్ ప్రణతి, డాక్టర్ చార్యులు, సురేష్ పాల్గొన్నారు.





## ఎర్రబోడ పోచమ్మ దేవాలయనికి రావుల కృష్ణ ఉచితంగా ఎలక్ట్రిషన్ పనులు...



రాజేంద్రనగర్,ఫిబ్రవరి21(నేటి శుభోదయ): పోచమ్మ దేవాలయం పునర్నిర్మాణంలో భాగంగా రావుల.కృష్ణ(హైదరగూడ నివాసి)గుడికి ఏలెక్ట్రిషన్ పనులు పూర్తిగా గుడి కోసం ఉచితంగా చేస్తానని ముందుకొచ్చి హామీ ఇచ్చి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు.అందుకు దేవాలయ కమిటీ సభ్యులు వారికీ వారి కుటుంబానికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని ఆశీర్వదించారు.

# ఒకే ఛార్జింగ్‌తో 543 కి.మీ. ప్రయాణం

## వాయుపురిలో మారుతీ తొలి విద్యుత్ ఎస్‌యూవీ 'ఇ-విటారా' ఆవిష్కరణ




నేరేడ్ మెట్ , ఫిబ్రవరి 21: వాయుపురిలోని వరుణ్ మోటార్స్ పి వి టి . లిమిటెడ్ . నెక్సా విక్రయశాలలో మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ సంస్థ తయారు చేసిన తొలి బ్యాటరీ ఆధారిత విద్యుత్ క్రీడా వినియోగ వాహనం 'ఇ-విటారా'ను మల్కాజ్‌గిరి శాసనసభ్యుడు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో విద్యుత్ రవాణా విస్తరణలో ఇది కీలక ముందడుగని ఆయన పేర్కొన్నారు. ఇంధన వ్యయాల పెరుగుదల, వాయు కాలుష్య నియంత్రణ నేపథ్యంలో విద్యుత్ వాహనాల వినియోగం అవసరమని, పర్యావరణ పరిరక్షణకు ఇవి దోహదపడతాయని అన్నారు. ఇ-విటారా డెల్టా, జెటా, ఆల్ఫా రకాలలో 49 కిలోవాట్ అవర్, 61 కిలోవాట్ అవర్ సామర్థ్యాల బ్యాటరీలతో లభిస్తుంది.



ఒకసారి పూర్తిగా విద్యుత్ నింపితే గరిష్ఠంగా 543 కి.మీ. ప్రయాణించవచ్చని సంస్థ తెలిపింది. ఆధునిక భద్రతా సదుపాయాలు, ఏడు గాలిబెలూన్లు, ఆధునిక తాప నియంత్రణ వ్యవస్థ, విశాల అంతర్గత నిర్మాణం ఈ వాహన ప్రత్యేకతలుగా పేర్కొన్నారు. ధర రూ.15.99 లక్షల నుంచి రూ.19.79 లక్షల వరకు నిర్ణయించారు. ప్రత్యేక ఆఫర్ కింద ఒక సంవత్సరం ఉచిత విద్యుత్ నింపే సదుపాయం, రూ.50 వేల విలువైన గృహ విద్యుత్ నింపే పరికరం, ఎనిమిదేళ్ల బ్యాటరీ హామీ, మూడేళ్ల వాహన హామీ అందిస్తున్నట్లు తెలిపారు. వాహనాల ప్రయోగ యాత్రలు, ముందస్తు బుకింగ్‌లు ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో ఆగ్నేయ మండల ప్రధాన వాణిజ్య అధికారి దేబజ్యోతి దత్తా, ఆగ్నేయ నెక్సా విభాగాధిపతి యోగేష్ గుప్తా, కార్యనిర్వాహక సంచాలకుడు ఆర్.సి. రాజు, వ్యాపార విభాగాధిపతి ఆర్.వి. నిరంజన్, ప్రధాన నిర్వాహకుడు శ్రీధర్ పాల్, ఉప ప్రధాన నిర్వాహకుడు బుచేందర్, శాఖాధిపతి చి. సాయిరాం పాల్గొన్నారు. స్థానిక బి ఆర్ ఎస్ ప్రజాప్రతినిధులు రావుల అంజయ్య, వెంకన్న, శివకుమార్ గౌడ్, సుమన్ గౌడ్, శ్రీనివాస్, శంకర్ రావు, సాయి గౌడ్, రాజేష్ గౌడ్, నరేష్, సోనూసింగ్ తదితరులు పాల్గొన్నారు .

# నేటి యువత క్రీడా స్ఫూర్తిని చాటుకోవాలి

## సీఎం కప్ -26 ఫైనల్స్, ఫ్రెండ్స్ కప్ టోర్నీని ప్రారంభించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

## కాసేపు బ్యాడ్మింటన్ ఆడి, ఆర్చరీలో బాణం ఎక్కుపెట్టి జోష్ నింపిన రామసహాయం




ఖమ్మం, నేటి శుభోదయ ::: నేటితరం యువత, ముఖ్యంగా విద్యార్థులు క్రీడల్లో మరింత ఆసక్తి చూపాలని, గెలుపోటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటుకోవాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఎస్ఆర్ అండ్ బిజీఎన్ ఆర్ కళాశాల మైదానంలో సీఎం కప్ -26 ఆర్చరీ, బ్యాడ్మింటన్ ఫైనల్స్ పోటీలను, అంతకుముందు సర్దార్ పటేల్ ఇండోర్ స్టేడియంలో ఫ్రెండ్స్ కప్ - 26 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల కాసేపు బ్యాడ్మింటన్ ఆడి, ఆర్చరీలో బాణం ఎక్కుపెట్టి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. అనంతరం ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ ఎంచుకున్న క్రీడలో ముమ్మర సాధన చేయాలని, ఉత్తమ క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తూ  అనేక చర్యలు చేపట్టారని, ఖమ్మంలో సింథటిక్ కోర్టు సిద్ధం కాబోతోందని తెలిపారు.


### నాకు క్రీడలంటే ఇష్టం : ఎంపీ



గతంలో తాను అథ్లెటిక్స్ లో, క్రికెట్ లో, బ్యాడ్మింటన్ ఆటల్లో ఉత్సాహంగా పాల్గొనే వాడినని ఎంపీ రఘురాం రెడ్డి గుర్తు చేసుకున్నారు. క్రీడల ద్వారా శారీరక, మానసిక ఉల్లాసం లభిస్తుందని, క్రీడారంగ అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని వివరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎంపీ రఘురాం రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో  డివైఎస్ఓ సునీల్ రెడ్డి, ఏసీపీ వెంకట్రావ్, రవి మారుత్, సారంగపాణి, కమర్తపు మురళి, కొప్పుల చంద్రశేఖర్, సిరిపురపు సుదర్శన్, ఉమ్మినేని కృష్ణ, మురళి, సాంబమూర్తి, పలువురు కోచ్ లు, పీఈటీలు, పీడీలు, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్స్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

## పి ఆర్ పి ఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు (వైవి)



ఖమ్మం, నేటి శుభోదయ ::: రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని పిఆర్ పిఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు (వైవి) కోరారు. పిఆర్టియు జిల్లా కార్యాలయం ఖమ్మంలో జరిగిన పి ఆర్ పి ఏ ముఖ్య కార్యకర్తల సమావేశంలో యలమద్ది మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు ( పెన్షనర్స్ కు) ఉద్యోగ సమయంలో దాచుకున్న డబ్బులను వెంటనే విడుదల చేసి, వారికున్న సమస్యల నుండి



విముక్తి పొందేలా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ పొంది 22 నెలలు గడుస్తున్నప్పటికీ , గ్రాట్యువిటీ, కమ్యుటేషన్ జిపిఎఫ్, జిఐఎస్, లీవ్ ఎన్ క్యాష్మెంట్ ఇవ్వకపోవడం వల్ల, పెన్షనర్లు ఆర్థిక ఇబ్బందులతో తీవ్రంగా మనోవేదన చెందుతున్నారని వై వి తెలియజేశారు. పిఆర్సి ను వెంటనే ప్రకటించి, బకాయిలో ఉన్న డి.ఎ లను విడుదల చేయాలని కోరారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఈ రోజున ద్వారకా నగర్ , చైతన్య నగర్ , విజయనగర్ కాలనీ లో నివాసం ఉంటున్న పెన్షనర్స్ కు పి ఆర్పిఏ సభ్యత్వం అందజేశారు. ఈ సమావేశంలో పి ,కొండలరావు, సీతారామయ్య, జిఎస్ నారాయణ, కే సైదయ్య, చల్లా శ్రీనివాసరావు, కొత్త శ్రీనివాసరావు, మోహన్ దాస్, వి జగన్ మోహన్ రావు, ఎం కాంతారావు, ఎంఏ హమీద్, పెద్ద సంఖ్యలో పెన్షనర్లు పాల్గొన్నారు.

# అబివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన -కడియాల వేణు







నేటి శుభోదయ వికారాబాద్ 21 ఫిబ్రవరి : వికారాబాద్ పట్టణం 26వ వార్డు ప్రజల సౌకర్యాలను మెరుగుపర్చే దిశగా కౌన్సిలర్ కడియాల వేణు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో యూనియన్ బ్యాంక్ సమీపంలో ఉన్న మసీదు ఎదురుగా ఉన్న వీధిలో ప్రజలు రాత్రి సమయంలో ఎదుర్కొంటున్న చీకటి సమస్యను గుర్తించి, వీధి స్తంభాలపై నూతన ఎలక్ట్రిక్ దీపాలను ఏర్పాటు చేశారు. ఈ దీపాల అమరికతో ఆ ప్రాంతంలో రాత్రి సమయంలో వెలుతురు పెరిగి, ప్రజల రాకపోకలు సురక్షితంగా మారనున్నాయి. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు మరియు విద్యార్థులు సౌకర్యంగా ప్రయాణించేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కౌన్సిలర్ కడియాల వేణు మాట్లాడుతూ, 26వ వార్డులో మౌలిక వసతుల అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని, ప్రజల సమస్యలను గుర్తిస్తూ దశలవారీగా మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు.

# మూసి పరివాహక ప్రాంతాల్లో నివాసం ఉంటున్న నివాసితుల గృహాల పరిరక్షణ కోసం మాజీ మంత్రి హరీష్ రావు రాక

## - మాజీ మేయర్ మద్దెల లతా ప్రేమ్ గౌడ్.

రాజేంద్రనగర్,ఫిబ్రవరి21(నేటిశుభోదయ): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసి సుందరీ కరణ పేరుతో




మూసి పరివాహక ప్రాంతాల్లో నివాసం ఉంటున్న నివాసితుల గృహాలను కూల్చేందుకు ప్రయత్నిస్తున్న దానిని తీపి కొట్టడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ మద్దెల లతా ప్రేమ్ గౌడ్ పిలుపునిచ్చారు.రాజేంద్రనగర్ సర్కిల్ 121,122,123వార్డుల బాధితులకు, ప్రజలకు విజ్ఞప్తి! మూసీ సుందరీకరణ పేరుతో మధు పార్క్ అపార్ట్మెంట్ మీద కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న దారుణమైన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ,మూసి పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మాజీ మంత్రి హరీష్ రావు,రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి కార్తీక్ రెడ్డి 22ఉదయం 9.30 నిమిషాలకు మధు పార్క్ దగ్గరికి విచ్చేయనున్నారు.మధు పార్క్ బాధితులు,ప్రజలు,ఇతరులు పాల్గొనాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ మద్దెల లత ప్రేమ్ గౌడ్ కోరారు.

# బాధ్యతలు స్వీకరించిన రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్



రాజేంద్రనగర్,ఫిబ్రవరి 21(నేటిశు భోదయ):రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ గా (స్థానిక సంస్థలు)ప్రతిమా సింగ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ గా కొనసాగిన ప్రతిమాసింగ్ ప్రసూతి సెలవులపై వెళ్ళడం జరిగినది.20 శు క్రవారం నాడు తిరిగి అదనపు కలెక్టర్ గా (స్థానిక సంస్థలు) బాధ్యతలు స్వీకరించారు.

# మార్చి 25 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపికకు దరఖాస్తు చేసుకోవాలి

## - ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




ఖమ్మం, నేటి శుభోదయ ::: మార్చి 25 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపిక కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ నిర్వహించే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ క్రింద పాఠశాలల ఎంపిక కోసం 2026-27 విద్యా సంవత్సరానికి ప్రసిద్ధ, గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. దరఖాస్తు చేసుకునే పాఠశాలలు స్టేట్ లేదా సెంట్రల్ బోర్డు ద్వారా గుర్తింపు పొంది ఉండాలని, గత 5 సంవత్సరాల్లో 7వ, 10వ తరగతిలో 90 శాతం కంటే ఎక్కువ ఉత్తీర్ణత, 50 శాతం కంటే అధిక విద్యార్థులకు ఫస్ట్ క్లాస్ ఉత్తీర్ణత సాధించి ఉండాలని అన్నారు. పాఠశాలలకు విశాలమైన గదులు, క్రీడా ప్రాంగణం, విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, అనుభవజ్ఞులైన అర్హత కలిగిన బోధనా సిబ్బంది, 50 శాతం కంటే ఎక్కువ సాధారణ సిబ్బంది ఉండాలని అన్నారు. ఆసక్తి, అర్హత కల్గిన ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు తమ సర్టిఫికెట్లతో డిప్యూటీ డైరెక్టర్, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ, ఎస్ -34 , కలెక్టరేట్ సముదాయం, వి. వెంకటాయపాలెం, ఖమ్మం కార్యాలయంలో మార్చి 25 లోగా సమర్పించాలని అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపిక కలెక్టర్, చైర్మన్ అధ్యక్షతన జిల్లా ఎంపిక కమిటీ ద్వారా జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మంథని మున్సిపల్ చైర్మన్- వైస్ చైర్మన్




మంథని, ఫిబ్రవరి-21 నేటి శుభోదయ: మంథని మున్సిపాలిటీ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి శనివారం పెద్దపల్లి కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ ని కలిశారు. జిల్లా కలెక్టర్ చైర్మన్, వైస్ చైర్మన్ లకు అభినందనలు తెలిపారు. మంథని మున్సిపాలిటీ అభివృద్ధికై పాలకవర్గానికి సహకరించాలని ఈ సందర్భంగా చైర్మన్, వైస్ చైర్మన్ కలెక్టర్ ను కోరారు. పలు అభివృద్ధి పనుల గురించి చర్చించారు.



# పాఠశాల నిర్వహణ ఉపాధ్యాయుల పనితీరు భేష్

## ఖమ్మంపాడు గ్రామ సర్పంచ్ సర్పంచ్ బి బాబు,ఏఏపిసి చైర్మన్ బి మాణిక్యమ్మ




ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: ప్రతి నెల 4 వ శనివారం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించే పిటీఎం మీటింగు శనివారం యుపిఎస్ ఖమ్మంపాడు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఆర్ వి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అంజన్ బాబు, ఏ ఏ పి సి చైర్మన్ మాణిక్యమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతంకై ప్రభుత్వం ఎన్నో రకాల చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వం కల్పించే సదుపాయాలను, తల్లిదండ్రులు వినియోగించుకొని విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించి వారి భవిష్యత్తు అద్భుతంగా ఉండేలా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పరస్పర సహకారంతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించడం, స్కావెంజర్ ల నియామకం వంటి మంచి నిర్ణయాలను ఈ ప్రభుత్వం తీసుకుందని పేర్కొన్నారు. గ్రామస్తులు తల్లిదండ్రులు సహకారంతో ఉపాధ్యాయుల కృషితో అన్ని అంశాల్లో ఖమ్మంపాడు




పాఠశాల మండలంలోనే ముందుండటం సంతోషదాయకమని పేర్కొన్నారు. పాఠశాల నూతన భవన నిర్మాణానికి ఉపాధ్యాయ బృందం 50 వేల రూపాయలు విరాళాలు ఇవ్వటం హర్షించదగిన పరిణామం అని పేర్కొన్నారు. విద్యార్థుల ఎఫ్ ఆర్ ఎస్ హాజరు ప్రతిరోజూ 90 శాతం పైగా ఉండటం అభినందనీయమని పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థుల చదువు, పాఠశాల పరిశుభ్రత మధ్యాహ్నం భోజనం ఉపాధ్యాయుల పనితీరు తదితర అంశాలపై గ్రామ సర్పంచ్ ఏ ఏ పి సి చైర్మన్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేస్తూ పాఠశాలను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని నిర్ణయించారు.పాఠశాల అభివృద్ధిలో మా సహకారం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు జి టి రామచంద్రారెడ్డి, షేక్ మదార్ , ఆర్ బ్రహ్మారెడ్డి, వి లక్ష్మారెడ్డి,వి లక్ష్మీప్రసన్న , కె సునీత ,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ స్కూల్స్‌లో ఐఏఎస్, ఐపీఎస్ ఫౌండేషన్‌కు శ్రీకారం

## అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మీదుగా ప్రారంభం

## విద్యార్థులకు ఉన్నత లక్ష్యాల దిశగా మార్గదర్శనం





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 21 (నేటి శుభోదయ) భువనగిరి పట్టణంలోని విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ పగిడాల జలందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఐఏఎస్, ఐపీఎస్ ఫౌండేషన్ ప్రోగ్రాంను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఇలాంటి ఫౌండేషన్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించడం అభినందనీయమని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. కార్యక్రమాన్ని నిర్వహించిన విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డా. పగిడాల జలంధర్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థల చైర్మన్ మహమ్మద్ అవేజ్ చిస్తి, జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేష్, స్వర్ణగిరి ఆలయ చైర్మన్ రామారావు, లింగ నరసింహారావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ రామ్ రెడ్డి, కరస్పాండెంట్ పగిడాల పురేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ అపర్ణ, స్వాతి, పక్కిరు కొండల్ రెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# నూతన వధూవరులకు ఆశీస్సులు అందజేసిన

## - ఎం పి వద్దిరాజు రవిచంద్ర



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు సుమేద్ యశస్వి-సాయి శ్రేయాలను ఆశీర్వదించారు.కొండపల్లి వెంకట శ్రీనివాస్-పద్మదాసు తుషార్ దంపతుల కుమారుడు సుమేద్ యశస్వి పెళ్లి చెరువు రమేష్-కాసీ లక్ష్మీ దంపతుల కుమార్తె సాయి శ్రేయాల పెళ్లి హైదరాబాద్ కొంపెల్లి ఆస్పసియస్ కన్వెన్షన్ హాలులో శనివారం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు శ్రీనివాస్ రెడ్డితో కలిసి హాజరై పుష్పగుచ్ఛమిచ్చి అక్షింతలు వేసి నూతన వధూవరులకు ఆశీస్సులు అందజేశారు, వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



# హృదయాలను కదిలిస్తున్న 'వీళ్లు మనుషులేనా' లఘు చిత్రం!




గజ్వేల్ నియోజకవర్గం 21 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : కాంతాలా క్రియేషన్స్ పతాకంపై కాంతాల చిరంజీవి రెడ్డి నిర్మించిన ఎమోషనల్ మెసేజ్ ఓరియెంటెడ్ షార్ట్ ఫిలిం 'వీళ్లు మనుషులేనా' నిన్న సాయంత్రం కాంతాలా క్రియేషన్స్ యూట్యూబ్ ఛానల్లో విడుదలై విశేష ఆదరణ పొందుతోంది.

కథా నేపథ్యం: నేటి సమాజంలో తల్లిదండ్రులు తమ పిల్లల చేతిలో ఎలాంటి నిరాదరణకు గురవుతున్నారు, కొడుకుల బాధ్యతారాహిత్యం వృద్ధాప్యంలో వారికి ఎలా శాపంగా మారుతుందనే సున్నితమైన అంశాన్ని దర్శకుడు రంగు గోవర్ధన్ ఈ చిత్రంలో ఎంతో భావోద్వేగంగా మలిచారు.

### నటీనటులు - సాంకేతిక నిపుణులు:

ఈ చిత్రంలో బండారు సుగుణ, కనకారెడ్డి, రాజీవ్ కనపర్తి, భవాని కనపర్తి, శ్రీనివాస్ మరియు నిర్మాత చిరంజీవి రెడ్డి కీలక పాత్రల్లో నటించి మెప్పించారు. రంజిత్ వేముల కెమెరా పనితనం మరియు ఎడిటింగ్ సినిమాకు ప్రధాన బలంగా నిలిచాయి.

### నిర్మాత మాట:

నిర్మాత కాంతాల చిరంజీవి రెడ్డి మాట్లాడుతూ.. "సమాజానికి ఒక మంచి సందేశాన్ని ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ చిత్రాన్ని నిర్మించాం. తల్లిదండ్రుల పట్ల నేటి తరం ప్రవర్తన ఎలా ఉండకూడదో ఇందులో చూపించాం. విడుదలైన కొద్ది సమయానికే ప్రేక్షకుల నుండి అద్భుతమైన స్పందన వస్తోంది. ప్రతి ఒక్కరూ ఈ చిత్రాన్ని చూసి ఆదరించాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు.

# ఐఏఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులుగా బూర మనోజ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: నిజామాబాద్ పట్టణంలో 18,19,20 తేదీలలో జరిగిన ఐఏఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభల్లో ఐఏఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులుగా ఎన్నికైన ఐఏఎస్ఎఫ్ ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి, ముత్తగూడెం గ్రామానికి చెందిన బూరమనోజ్ రాష్ట్ర సమితి సభ్యులుగా ఎన్నికైన మనోజ్ కు పలువురు అభినందనలు తెలిపారు. ముత్తగూడెం గ్రామంలోని యువకులు హర్షం వ్యక్తం చేశారు.

# టాస్క్ సెంటర్ ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి



## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మంథని/పెద్దపల్లి , ఫిబ్రవరి-21 నేటి శుభోదయ: పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో టాస్క్ రీజనల్ సెంటర్ ఉచితంగా పలు టెక్నికల్ కోర్సుల్లో శిక్షణ ఇస్తోందని, ఆర్టిసి బస్ డిపో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న టాస్క్ సెంటర్లో ఈ శిక్షణ కార్యక్రమాలు అందిస్తామన్నారు. జావా వెబ్ డెవలప్‌మెంట్, పైథాన్, సీ, సీ౦౦, హెచ్‌టిఎంఎల్, సీఎస్-ఎస్, జావాస్క్రిప్ట్, టాలీ విత్ జీఎస్టీ, మెడికల్ కోడింగ్ ఓ బిల్లింగ్, ఆప్టిట్యూడ్, రీజనింగ్, సాఫ్ట్ స్కిల్స్ వంటి ముఖ్యమైన కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, టాస్క్ సెంటర్లో శిక్షణ పొందిన వారికి మంచి జీతాలతో ఉద్యోగాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఫిబ్రవరి 28 లోపు టాస్క్ సెంటర్లో పేరు నమోదు చేసుకోవాలని మరింత సమాచారం కోసం 90595 06807 నంబర్లో సంప్రదించాలని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# 2 లక్షల ఎల్ఓసి అందజేత

## రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



మంథని రూరల్, ఫిబ్రవరి-21 నేటి శుభోదయ: మంథని మండలంలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన అమ్మకుంటి హారిక అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సహాయం కొరకు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు తెలుపగా వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2లక్షల ఎల్ఓసి మంజూరు చేయించి దుదిల్ల శ్రీధర్ బాబు ఆసుపత్రి సహాయకులు హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అందజేయడం జరిగింది. 2లక్షల ఎల్ఓసి అందజేసి అండగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబుకు హారిక కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# అమెరికా సామ్రాజవాదం నశించాలి, ప్రపంచం శాంతించాలి

## సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య.

## రెడ్ బుక్ డే యాచారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఫిబ్రవరి 21: రెడ్ బుక్ డే శనివారం యాచారం మండలం పరిధిలో మాల్ కేంద్రంలో మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శిలు కలిసి సామూహిక పుస్తక పఠనంలో పాల్గొన్న సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ, 1848 ఫిబ్రవరి 21కమ్యూనిస్టు ప్రణాళిక ఒక పుస్తకం ప్రపంచాన్ని మార్చాలి అనే మహోన్నత ఆశయానికి నాంది పలికారు కారల్ మార్క్స్, ఎంగిల్స్ మనకు ఒక సిద్ధాంతాన్ని మాత్రమే ఇవ్వలేదు ఆ వెలుగులో ఈ ప్రపంచాన్ని గమనించే చూపునిచ్చారు దాని అర్థం చేసుకోవడానికి కావలసిన ఒక



ఆలోచన పద్ధతిని ఇచ్చారు అదే సమయంలో ప్రపంచాన్ని మార్చాలనే కర్తవ్యాన్ని కూడా ఇచ్చారని సంపద పెరుగుతుందే తప్ప సమానంగా పంచ పడుతుందా అని అన్నారు. సంపద ఇప్పటికి కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం అయిందని ఫలితంగా కార్పోరేట్ శక్తులు ప్రభుత్వాల కంటే బలంగా మారుతున్నారు అని అన్నారు. ప్రజాస్వామ్యం మార్కెట్ కు బానిస అవుతుందనీ విమర్శించారు అందుకే రెడ్ బుక్ డే అంటే కేవలం ఒక రాజకీయ జ్ఞాపకం చారిత్రక స్మరణ మాత్రమే కాదు అది మానవాళి శ్రేయస్సుకై కమ్యూనిస్టు ప్రణాళిక రూపంలో ఒక శాస్త్రీయ భావజాలం ఆవిర్భవించిన రోజు రాబోయే కాలంలో హరితగించిన సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాల్లో కార్యకర్తలంతా పోరాటంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఫిబ్రవరి 21 రెడ్ బుక్ డే బరితెగించిన అమెరికా సామ్రాజ్యవాదం అనే అంశంపై చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య మండల కార్యవర్గ సభ్యులు ఆలంపల్లి జంగయ్య చందు నాయక్ మండల కమిటీ సభ్యులు పీరాటి వెంకటయ్య ముచ్చర్ల లాజర్ ఎం బాలరాజ్ కంబాలపల్లి విప్లవ కుమార్ తావు నాయక్ శాఖా కార్యదర్శులు పాల్గొన్నారు.

# శాంతినికేతన్ లో ఆధార్ బయోమెట్రిక్ క్యాంప్




సదాశివపేట ఫిబ్రవరి 21 నేటి శుభోదయ ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశానుసారం సదాశివపేట మండలం విద్యాశాఖ సూచన మేరకు శాంతినికేతన్ విద్యాలయం నందు ఆధార్ బయోమెట్రిక్ క్యాంపు పాఠశాల ప్రిన్సిపాల్ మాలిపటేల్ అరవిందశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పాఠశాల విద్యార్థులకు ఆధార్ కార్డు అనుసంధానానికి అవసరమైనటువంటి బయోమెట్రిక్ లోపాలను సరి చేసుకుని విద్యార్థులను ఆన్లైన్లో100% చేర్పించుట కై మా పాఠశాలలో ఈ క్యాంపు నిర్వహిస్తున్నారు .అందులో భాగంగానే ఈరోజు శాంతినికేతన్ విద్యాలయం నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు .మా పాఠశాలలోని 98% విద్యార్థులు బయోమెట్రిక్ పూర్తి చేసుకున్నామని,మిగిల వారిని 24/2/26 మంగళవారం నాడు పూర్తి చేస్తాము అని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి మాలిపటేల్ అరవిందశ్రీ తెలిపారు

# యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఫిబ్రవరి 21: ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 23వ తేదీ (సోమవారం) నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ సి.నారాయణ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

# దమ్మాలపాటి శ్రీనివాస్ కుమార్తె వివాహా వేడుకకు హాజరైన మాజీ ఎంపీ నామ



హైదరాబాద్, నేటి శుభోదయ ::: ఏపీ అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ కుమార్తె మానసవివాహ వేడుక శనివారం హైదరాబాద్‌లోని హైటెక్స్ నందు ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన నూతన దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, న్యాయవాదులు, రాజకీయ నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. నామ వెంట హైకోర్ట్ సీనియర్ న్యాయవాదులు బత్తుల గీత, గారపాటి సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.



# వైసీపీ మాజీ ఎంపీ బుట్టా రేణుకకు బిగ్‌షాక్

## ఆస్తుల వేలానికి సిద్ధమైన ఎల్.ఐ.సీ.
## వైసీపీ మాజీ ఎంపీ బుట్టా రేణుకకు బిగ్ షాకిచ్చిన ఎల్ఐసీ
## ఆస్తుల వేలానికి సిద్ధమైన ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్
## మార్చి 24న ఆస్తుల వేలంకు ప్రకటన జారీ



హైదరాబాద్, నేటి శుభోదయ ::: వైసీపీ మాజీ ఎంపీ బుట్టా రేణుకకు ఎల్ఐసీ బిగ్ షాకిచ్చింది. ఆమె ఆస్తులను వేలం వేసేందుకు సిద్ధమైంది. ఆస్తులను తనకాపెట్టి బుట్టా రేణుకా, ఆమె భర్త నీలకంఠ ఎల్ఐసీ నుంచి రూ.340 కోట్ల అప్పు తీసుకున్నారు. ఇప్పుడు వడ్డీతో సహా రూ.782 కోట్లు అయ్యాయి. ఈ మేరకు ఎల్ఐసీ ఒక ప్రకటన విడుదల చేసింది. రుణ పరిష్కారం కోసం గతంలో నోటీసులు జారీ చేసినప్పటికీ, ఇరువర్గాల మధ్య ఎలాంటి ప్రత్యామ్నాయ ఒప్పందాలు కుదరకపోవడంతో ఎల్ఐసీ సంస్థ చివరకు వేలం ప్రక్రియను వేగవంతం చేసింది. హైదరాబాద్ కేపీహెచ్‌పీ కాలనీలో సర్వే నెంబర్ 1009లోని 3823 చదరపు గజాల స్థలాన్ని వేలం వేయడానికి ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ ఫైనాన్స్ బెంగళూరు బ్రాంచి అధికారిక ప్రకటన జారీ చేసింది. ప్రస్తుతం ఆ స్థలంలో మెరీడియన్ స్కూల్ కొనసాగుతుంది. అయితే, మార్చి 24న ఈ స్థలాన్ని ఎల్ఐసీ వేలం వేయబోతోంది. మెరిడియన్ స్కూల్ ఉన్న ఆస్తి కనీసం విలువ రూ.65కోట్లుగా అధికారులు నిర్ణయించారు. బుట్టా రేణుక 2014 సార్వత్రిక ఎన్నికల్లో తొలిసారిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున కర్నూలు ఎంపీగా పోటీ చేసి విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో ఏపీలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. మళ్లీ 2019 ఎన్నికల సమయానికి తిరిగి వైసీపీ గూటికి చేరుకున్నప్పటికీ ఆమెకు టికెట్ దక్కలేదు. వైసీపీ అధికారంలోకి రావడంతో రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నియమించారు. 2024 ఎన్నికల్లోనూ ఆమెకు ప్రత్యక్షంగా పోటీ చేసే అవకాశం రాలేదు. ఆ తరువాత ఆమె క్రియాశీల రాజకీయాల్లో పెద్దగా కనిపించడం లేదు. బుట్టా రేణుక కుటుంబం కేవలం రాజకీయాల్లోనే కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అతిపెద్ద వ్యాపార సామ్రాజ్యాల్లో ఒకటిగా పేరుగాంచిన బుట్టా గ్రూప్ ను నిర్వహిస్తోంది. ఈ గ్రూపు పలు రంగాల్లో విస్తరించింది. విద్యారంగం, ఆటోమొబైల్ రంగం, హాస్పిటాలిటీ, రియల్ ఎస్టేట్ రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోన్నట్లు తెలుస్తోంది. ఇంకా పలు రంగాల్లో వీరికి పెద్దఎత్తున పెట్టుబడులు ఉన్నట్లు సమాచారం.

# నాటి ఇందిరమ్మ రోజులు చూపిస్తున్న రేవంత్ సర్కార్

## తండ్రి పేరు పెట్టుకోవడం కాదు పేరు ఎలా వచ్చిందో ఆలోచించాలే
## అధికారం మారితే ఊసరవెల్లిలా పోలీసులు దిగజారిపోతుండ్లు
## కాంగ్రెస్ కండువాలు కప్పుకుని పని చేస్తున్న సింగరేణి అధికారులు
## బాల్క సుమన్‌కు తెలంగాణ ప్రజలు అండగా నిలుస్తరు
## క్యాతన్‌పెల్లి ఘటనపై రాహుల్ గాంధీ జవాబు చెప్పాలే
## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని/పెద్దపల్లి, ఫిబ్రవరి-21 నేటి శుభోదయ: ఆనాడు రాజ్యాంగాన్ని అవమానపర్చిన ఇందిరమ్మ రోజులను మళ్లీ సీఎం రేవంత్ సర్కార్ చూపిస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ 11వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ భీమా గౌడ్ కుటుంబసభ్యులను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, కోరుకంటి చందర్‌తో కలిసి ఆయన పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాతన్ పల్లిలో మెజార్టీ సాధించి చైర్మన్‌గా ప్రమాణ స్వీకారాన్ని సీఎం, స్థానిక ఎమ్మెల్యేలు కుట్ర పూరితంగా అడ్డుకున్నారని ఆయన అన్నారు. రాజ్యాంగం పట్టుకుని సంవిధాన్ బచావో అంటూ దేశమంతా తిరుగుతున్న రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఓటుకు నోటు కేసులో ఉన్న రేవంత్‌రెడ్డిని తీసుకువచ్చి సీఎం చేశారని, ఆయన వెంట ఎమ్మెల్యే వివేక్ తిరుగుతూ దొంగలా మారాడని విమర్శించారు., స్థానిక ఎమ్మెల్యే తన పేరు వెనుక తండ్రి



పేరు పెట్టుకోవడం కాదని, ఆ పేరు ఎలా వచ్చిందని ఆలోచన చేయాలన్నారు. ఆయన తండ్రికి గుడిసెల వెంకటస్వామి అని పేరు వస్తే ఈయన మాత్రం గుడిసెలు తొలగిస్తున్నాడని విమర్శించారు. దొంగ కేసుల్లో ఉన్న రేవంత్‌రెడ్డి వెంట తిరుగుతూ స్థానిక ఎమ్మెల్యే దొంగలాతయారవుతున్నాడనడానికి క్యాతన్‌పల్లిలోని భూమన్న ఇంటిని చూస్తేనే అర్థం అవుతుందన్నారు. భయపెట్టడం, ప్రతీకార చర్యలకు పాల్పడటం సరికాదన్నదే తమ ఉద్దేశ్యమన్నారు. అధికారం మారితే పోలీసుల్లో మార్పు వస్తుందని, ఊసరవెల్లిలా పోలీసులు దిగజారి ప్రవర్తిస్తున్నారని ఆయన అన్నారు. అలాగే సింగరేణి అధికారులు సైతం కాంగ్రెస్ కండువాలు కప్పుకుని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఏ పని చెప్పితే ఆ పని చేస్తున్నారని, వాళ్లను ఏనాటికి వదిలిపెట్టేది లేదన్నారు. ప్రజాసంక్షేమం, సుభిక్షమైన తెలంగాణ రాష్ట్రమే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ పని చేస్తుందని, పదేళ్ల కాలంలో ఏనాడు ప్రజలను ఇబ్బంది పెట్టలేదన్నారు. అధికారం ఉందికదా అని ఏమైనా చెయవచ్చనుకోవద్దని, లక్షలాది మందిగా తరలివస్తామని ఆయన హెచ్చరించారు. క్యాతన్‌పల్లిలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న విషయాన్ని రాహుల్ గాంధీ కళ్లు తెరిచి చూడాలన్నారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు తెలంగాణ ప్రజలంతా అండగా ఉన్నారనే విషయాన్ని మర్చిపోవద్దన్నారు. అయితే మున్సిపల్ ఎన్నికల్లో పొత్తుకు కట్టుబడి ఉన్న సీపీఐ పార్టీ పోరాట పటిమకు నిదర్శమని ఆ పార్టీనాయకులను ఆయన అభినందించారు.


# అధైర్య పడొద్దు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటది

## సర్పంచ్ బండారి నరసింగం



మంథని/మలహర్రావ్, ఫిబ్రవరి-21 నేటి శుభోదయ: మంథని నియోజకవర్గం మలహర్రావ్ మండలంలోని పెద్దతుండ్ల గ్రామపంచాయతీ పరిధి కిషన్ రావు పల్లి లో జోడు వెంకటస్వామి కుమార్తెజోడు అక్షిత అనారోగ్యంతో మరణించడం జరిగింది. శనివారం దశదినకర్మ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ బండారి నరసింగం వార్డు సభ్యులు బియ్యని రాజమౌళి, జంబోజు సంధ్యారాణి, రవీందర్, తాటికొండ కేశవ చారి, బియ్యని శ్రీవాణి కుమార్ , కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అక్షిత చిత్రపటానికి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరమర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియపరుస్తూ ఆర్థిక సహాయం అందజేస్తూ ఆధార్యపడొద్దు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.

# ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి కింద పడిన చంద్రయ్య గౌడ్ కు ఉచితంగా వైద్యం అందించిన సుప్రజ హాస్పిటల్ ఎండి డాక్టర్ విజయ్ కుమార్ గౌడ్




ఎల్బీనగర్,ఫిబ్రవరి21(నేటి శుభోదయ):వృత్తిరీత్యా తాటి చెట్టు కల్లు గీసుకొని తీసుకొని జీవనం సాగిస్తున్న అరిగేలా చంద్రయ్య గౌడ్ ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి కిందపడి గాయాలు కావడంతో సుప్రజ హాస్పిటల్ లో చేర్పించడంతో వైద్య బృందం పెద్ద మనసుతో ఉచిత వైద్యం అందించి ప్రాణాలు కాపాడడం అభినందనీయమని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు.వివరాల్లోకి వెళ్తే..తాడిచెట్టు పైనుంచి పడి గాయపడిన అరిగేలా చంద్రయ్య గౌడ్ గిరాయిపల్లి కొండపాక మండలం సిద్ధిపేట జిల్లా వాస్తవ్యులు.అయితే సకాలంలో గుర్తించి సుప్రజ హాస్పిటల్ కి వైద్యం కోసం పంపించిన సిద్ధిపేట జిల్లా గోపా అధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్ నిజంగా అభినందనీయులు.చంద్రయ్య గౌడ్ ను సుప్రజ హాస్పిటల్ ఎండి డాక్టర్ విజయ్ కుమార్ గౌడ్ వెంటనే ఉచితంగా వైద్యం అందించడానికి చేసుకోవడం జరిగిందన్నారు.మీరు చూస్తున్న పేషెంట్ పక్కన వైట్ షర్ట్ లో ఉన్న వ్యక్తి సిగ అజయ్ కుమార్ గౌడ్ డాక్టర్,తమ్ముడు పక్కనే ఉండి పేషెంట్ పరిస్థితిని గమనిస్తూ ఉండటం కూడా ఈ ఫోటోలో చూడవచ్చును.మరొక వ్యక్తి మాదు సైదులు గౌడ్ మన గోపా రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ కూడా పేషెంట్ పక్కనే ఉండటం చూడవచ్చును.సుప్రజ హాస్పిటల్ గౌడ సమాజానికి చేస్తున్న వైద్య సహాయం మనం ఎవరం కూడా విలువ కట్టలేనిదన్నారు.ఆ కుటుంబానికి మన గోపా సభ్యుల,రాష్ట్ర కమిటీ అందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఎవరైనా మీడియా సోదరులు ఆపదలో ఉంటే మా ఆస్పత్రి కలుపుతే వారికి ఎలాంటి సమస్య ఉన్న వారి ఉచిత వైద్యం అందించి ఆదుకోవడం జరుగుతుందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.

# నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సర్పంచులకు గ్రామ పాలనపై ఐదు రోజుల శిక్షణ పూర్తి

## సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్.



రాజేంద్రనగర్,ఫిబ్రవరి 21(నేటిశుభోదయ):శంషాబాద్ మండలంలో గత నెలలో జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు ఐదు రోజులపాటు శిక్షణ పొంది గ్రామంలో ఉత్తమ సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నట్టు నర్కుడ గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ సూచించారు.రంగారెడ్డి జిల్లా నూతన సర్పంచులకు శిక్షణ కార్యక్రమంలో గత ఐదు రోజుల నుండి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల 30 నిమిషాల వరకు శిక్షణ పొందడం జరిగిందన్నారు.అనంతరం చివరి రోజు కావడంతో అధికారుల నుండి గత ఐదు రోజుల నుండి గ్రామ పరిపాలన ఏ విధంగా జరగాలో సర్పంచ్ విధులు ఏ విధంగా నిర్వర్తించాలో గ్రామపంచాయతీకి సంబంధించి అన్ని కార్యక్రమాలను ఏ విధంగా అధికారులతో కలిసి ముందుకు ఎలా వెళ్లాలో గ్రామాన్ని అన్ని రంగాల్లో ఎలా అభివృద్ధి చేసుకోవాలో అనే అనేకమైన కార్యక్రమాలపై అవగాహన సర్పంచులకు శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ శిక్షణ ఇవ్వడం జరిగిందని అధికారులు సూచించినట్లు ఆయన తెలిపారు.అనంతరం నర్ఖూడ గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ ప్రసంగిం నూతన సర్పంచులకు ఉత్తేజాన్ని నింపడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండలం అధికారులు డిపిఓ,డిఎల్పిఓ,ఎంపీడీవో,ఎంపీ ఓ,గ్రామ సర్పంచులు పాల్గొనడం జరిగిందన్నారు.

# గీతాంజలి లో ఆనందోత్సవాలతో స్పోర్ట్స్ సంబరాలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక శ్రీనివాస్ నగర్ లోని గీతాంజలి విద్యానికేతన్ పాఠశాలలో శనివారం స్పోర్ట్స్ డే వేడుకలు ఆనందోత్సవాలతో నిర్వహించారు. గత నాలుగు రోజుల నుండి ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు, హై స్కూల్ విద్యార్థులకు పాటల పోటీ లు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ఈ స్పోర్ట్స్ డే లో పాఠశాల కరస్పాండెంట్ టీవీ అప్పారావు , పాఠశాల డైరెక్టర్లు టీ పద్మ , టి అరుణ్ లు బహుమతులను అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ టీవీ అప్పారావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని , క్రీడల వల్ల శారీరక ,మానసిక ఆరోగ్యం బాగుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కష్ట కాలంలో సాయం కోసం స్వంత రక్త సంబంధీకులు కూడా మొహం చాటేస్తారు

**ఆపదలో ఉన్న కుటుంబానికి ఇంటి పెద్దకొడుకుగా ముఖ్యమంత్రి చంద్రబాబు అండ రూ.2కోట్ల 44 లక్షల 16,613ల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.**



పుట్టపర్తి, నేటి శుభోదయ ::: పుట్టపర్తి నియోజవర్గానికి చెందిన 243 మందికి రూ.2కోట్ల 44 లక్షల 16,613 సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అనంతపురం లోని పల్లె నివాసంలోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో శనివారం పుట్టపర్తి నియోజకవర్గానికి చెందిన 12 మందికి రూ. 6లక్షల 42వేల 682 లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజవర్గం లో సుమారు 243 మందికి 2కోట్ల 44 లక్షల 16,613 లను అందజేసినట్లు తెలిపారు. కష్టకాలంలో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటి పెద్ద కొడుకుగా అండగా ఉన్నారని తెలిపారు.



ఆపద సమయంలో రక్త సంబంధీకులు కూడా సహాయం చేయడానికి వెనకడుగు వేస్తారని అలాంటిది ముఖ్యమంత్రి చంద్రబాబు నేనున్నానంటూ ఆ కుటుంబానికి అండగా నిలిచి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నారని కొనియాడారు. ఆపద సమయంలో ఉన్న కుటుంబానికి స్వయాన రక్త సంబంధిత వ్యక్తులు కూడా సాయం చేయరని అలాంటిది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించి ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజవర్గానికి చెందిన నాయకులు , కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సంత్ శిరోమణి గురు రవిదాస్ విగ్రహ ప్రతిష్టాపనలో కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మారబోయిన రవి కుమార్ యాదవ్



శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 21 (నేటి శుభోదయ):హాఫీజ్ పేట్ డివిజన్ సాయి నగర్ లో సమతమూర్తి,జగత్ గురువు,శ్రీ సంత్ శిరోమణి గురు రవిదాస్ విగ్రహ ప్రతిష్టాపన మొదటి రోజు మహోత్సవానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ ఇంచార్జ్,కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మారబోయిన రవి కుమార్ యాదవ్ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ..సమాజంలో సోదరభావం, సమానత్వం,శాంతి కోసం పరితపించి,ఆ దిశగా తన జీవితాన్ని అంకితం చేసిన శ్రీ సంత్ శిరోమణి గురు రవిదాస్,ఆయన బోధనలు సర్వదా ఆచరణీయం, స్ఫూర్తిదాయకంఅని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి నగర్ మోచి సంఘం సభ్యులు నాందేవ్, విశ్వనాథ్, తుకారాం, నర్సింగ్, హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్,బీజేపీ నాయకులు రాజు గౌడ్,శివ,అశోక్,స్థానిక బస్తీ వాసులు ఆకాష్,నాగ మల్లేష్,శ్యామ్,కిరణ్,ఇతరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకం పని పేదలకు వరం దేశపాగ నరసింహా

**నందుపల్లి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం కొరకు గ్రామసభ నిర్వహించిన సర్పంచ్ దేశపాగ నరసింహ**

( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 21:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నందు పల్లి గ్రామంలో.. గ్రామ సర్పంచ్ దేశపాగ నరసింహ మాట్లాడుతూ.. జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామ సభను నిర్వహించినట్టు తెలియజేశారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామసభలో మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం పేదలకు ఒక వరం అని తెలియజేస్తూ ప్రతి ఒక్కరు ఉపాధి హామీ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ యొక్క కార్యక్రమంలో డిఆర్పి శివప్రసాద్, ఉపసర్పంచ్ షేక్ ఎజాస్, గ్రామపంచాయతీ కార్యదర్శి జానయ్య ఉపాధి హామీ పనుల గురించి అంశాలు ఉపాధి హామీల పొందే ప్రయోజనాల గురించి వివరించారు ఈ కార్యక్రమానికి హాజరైన వార్డు సభ్యులు గ్రామంలో ఉన్న పెద్దలు మరియు ఉపాధి హామీలో పని చేస్తున్న కార్మికులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయడం జరిగింది

# క్రియాన్స్ ఆస్పత్రిలో వైద్యం వికటించి 6 నెలల శిశువు మృతి



రాజేంద్రనగర్,ఫిబ్రవరి21(నేటి శుభోదయ): సన్‌సిటిపరిధిలో విషాద ఘటన చోటుచేసుకుంది.




రాము అనే ఆరు నెలల శిశువు చికిత్సలో భాగంగా



మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది.శిశువుకు జ్వరం రావడంతో తల్లిదండ్రులు సమీపంలోని క్రియాన్స్ ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు సమాచారం. అక్కడ వైద్యులు ఎక్స్పైరి (గడువు ముగిసిన)మందు ఇచ్చినట్లు





కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.మందు ఇచ్చిన కొద్దిసేపటికే బాలుడి ఆరోగ్యం విషమించడంతో పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో మృతి చెందినట్లు తెలిపారు.ఈ ఘటనపై బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారులను విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు. స్థానికులు కూడా ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ,ఆస్పత్రి నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

# కోతులు పట్టుకునేందుకు ప్రత్యేకంగా మున్సిపల్ సిబ్బందిని నియమిస్తాం

**చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి**



మంథని,ఫిబ్రవరి-21 నేటి శుభోదయ: మంథని మున్సిపల్ పరిధిలో ఇటీవల కోతుల దాడులతో పలువురికి గాయాలు కాగా దీనిపై స్పందించిన నూతన మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి మాట్లాడుతూ మంథని మున్సిపల్ లో ఇద్దరిని నూతన మున్సిపల్ సిబ్బందిగా నియమించి నిరంతర ప్రక్రియ లాగా కోతులను పట్టుకునే కార్యక్రమం ను చేపట్టాబోతున్నామని తెలిపారు. ఇలాంటి కార్యక్రమం ల వల్ల నూతన పాలక వర్గం కు ప్రజల నుండి అభినందనలు వెలువెత్తుతుంటాయి.

# వేడుకగా కరుణగిరి పుణ్యక్షేత్ర యాత్ర మహోత్సవాలు ప్రారంభం

**పతాకావిష్కరణ చేసిన బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్**

ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక కరుణగిరిలో కరుణగిరి యాత్ర మహోత్సవాలు శనివారం వేడుకగా ప్రారంభమైనాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్.సి.యం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ పతాక ఆవిష్కరణ చేసి ప్రార్థనలతో యాత్ర మహోత్సవాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ కరుణగిరిలో గత 27 సంవత్సరాలుగా ప్రతిష్టాత్మకంగా కరుణగిరి యాత్ర మహోత్సవాలు జరుగుతున్నాయి అన్నారు.



కరుణగిరినాథుడు అందించిన బోధనల స్ఫూర్తితో విశ్వాసులు ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించుకోవాలని కోరారు. కరుణ, ఆప్యాయత, శాంతి, సమాధానం సమాజంలో వికసించడానికి ఏసుప్రభు మార్గం అందరిలో చైతన్యాన్ని నింపుతుందని పేర్కొన్నారు. ప్రతిరోజు నవదిన ప్రార్థనలు జరుగుతాయని తెలియజేశారు .ఈ ప్రార్థనలుప్రతిరోజుసాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమవుతాయని తెలియపరిచినారు.ఈనెల 27వ తేదీ నుండి మార్చి ఒకటో తేదీ వరకు ప్రత్యేక స్వస్థత ప్రార్థనలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జరుగుతాయని తెలియపరిచారు. మార్చి ఒకటవ తేదీన సాయంత్రము విశ్రాంత బిషప్ మైపన్ పాల్ చే పవిత్ర దివ్య బలి పూజ ఉంటుందని తెలిపారు. చివరి రోజు మార్చి రెండవ



తేదీన మహోత్సవ దివ్య బలి పూజ హైదరాబాద్ అగ్ర పీఠాధిపతులు




సిబిసిఐ ప్రెసిడెంట్ కార్డినల్ పూల ఆంథోని చే సమిష్టి పండగ పూజ నిర్వహించటం జరుగుతుందని తెలియపరిచారు . ప్రతిరోజు సాయంత్రంభక్తిరస సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలియజేశారు. భక్తులు ఈ అవకాశాలను ఉపయోగించుకొని క్రమశిక్షణతో భక్తి తో కార్యక్రమాలకు అనుగుణంగా పాల్గొనాలని ,ఈ యాత్ర మహోత్సవ ప్రతి అంశములోనూ భాగస్వామ్యులై ప్రార్థనా పూర్వకంగా వీటిని నడిపించాలని సంవత్సరమునకు ఒకసారి జరిగే రెండు జిల్లాల స్థాయిలో ఉన్న విస్తరించి ఉన్న కతోలిక సంఘము ఆ స్థాయిలో అందరూ సహకరించాలని కోరినారు. తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల, ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వారికి తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలియపరిచినారు. ఈ కార్యక్రమంలో కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ జోన్నేష్, మేత్రాసనం ప్రోక్రేటర్ ఫాదర్ సూరేపల్లి ఐజక్, ఫాదర్ తుడుం విజయకుమార్, ఫాదర్ ఆంటోనీ, మత గురువులు, సిస్టర్స్, విశ్వాసులు పాల్గొన్నారు.

# ఉదయ్ సేవలు చిరస్మరణీయం

**ఆయన ఆశయం అజరామరం పువ్వాడ ఉదయ్ కు ఘన నివాళి**

ఖమ్మం, నేటి శుభోదయ ::: పువ్వాడ ఉదయ్ కుమార్ యువజన విద్యార్థి నాయకులుగా, ఖమ్మం మున్సిపల్ సిపిఐ మాజీ ఫ్లోర్ లీడర్ గా అందించిన సేవలు చిరస్మరణీయమని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పేర్కొన్నారు. ఉదయ్ కుమార్ ఒక కమ్యూనిస్టు మేధావి అని విదేశాల్లో విద్యను అభ్యసించిన ఆయన



పేదల సమస్యల పరిష్కారానికి పోరాట మార్గాన్ని ఎంచుకున్నారన్నారు. దివంగత సిపిఐ నేత పువ్వాడ ఉదయ్ కుమార్ 20వ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక మమతలోని క్రాంతి ఘాట్లో ఉదయ్ స్మారక స్తూపానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు ఉదయ్ కుమార్ మాతృమూర్తి విజయలక్ష్మి, మమత ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి, ఉదయ్ కుమార్ -సతీమణి పువ్వాడ జయశ్రీ తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ పేద ప్రజల జీవితాల్లో మార్పు తీసుకు రావడానికి ఉదయ్ కుమార్ తుదిశ్వాస వరకు కృషి చేశారన్నారు. ముఖ్యంగా పేదల నివాస స్థలాల కోసం ఆయన ఖమ్మంలో జరిపిన పోరాటం పలు పోరాటాలకు ఊపునిచ్చిందన్నారు. తదనంతర పరిణామాల్లో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నప్పటికీ ఆయన వేలాది మందికి నివాస స్థలం దక్కేలా కృషి చేశారని ఆయన కృషిలో భాగంగానే ఇప్పుడు పువ్వాడ ఉదయ్ నగర్ ఏర్పాటైందని అక్కడి పేదలకు నివాస స్థలాలు దక్కాయని హేమంతరావు తెలిపారు. పువ్వాడ ఉదయ్కుమార్ -ఆశయం అజరామరమని ఆయన ఆశయ సాధనకు కృషి చేయడమే మనం ఆయనకు ఇచ్చే సరైన నివాళి అన్నారు.






**వైఎస్ఆర్ నగర్లో**

వైఎస్ఆర్ నగర్ పువ్వాడ ఉదయ్కుమార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఖానాపురం హవేలీ శాఖ ఆధ్వర్యంలో ఉదయ్ కుమార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు గాంధీ మాట్లాడుతూ ఉదయ్ కుమార్ తన పోరాటాలతో ఎందరికో స్ఫూర్తిగా నిలిచారని ఆయన ఆశయ సాధనకు పునరంకితం కానున్నామన్నారు. పోరాటాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన స్పష్టం చేశారు. రఘునాథపాలెం మండలం పువ్వాడ ఉదయ్ నగర్లో ఉదయ్కుమార్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, సిపిఐ కార్యాలయ కార్యదర్శి కె. శ్రీనివాస్, -సత్యనారాయణరెడ్డి, సైదా, ఉపేందర్, ఆముదాల వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలను అడ్డుకున్న రెవెన్యూ సిబ్బంది

**ఏదులాపురం రెవెన్యూ సర్వేనంబర్ 101లో గల అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు**



ఖమ్మం రూరల్ , నేటి శుభోదయ ::: అక్రమ కట్టడాలు నిర్మిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని రూరల్ తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్ ఆక్రమణదారులను హెచ్చరించారు. మున్సిపాలిటీ పరిధిలోని ఏదులాపురం రెవెన్యూ సర్వేనంబర్ 101లో గల సీలింగ్ భూమిలో కొందరు అక్రమ నిర్మాణాలు చేపట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం అందడంతో రెవెన్యూ అధికారులు శనివారం సంఘటనా స్థలానికి చేరుకుని, పోలీసుల సహాయంతో అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ప్రభుత్వ భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని హెచ్చరిక బోర్డును కూడా ఏర్పాటు చేశారు. కొందరు అక్రమార్కులు మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ ప్రభుత్వ భూమి ఉన్నా వాటిని కబ్జా చేసి పేదలకు అమ్ముతూ వారిని మోసంచేసి అక్రమ వసూళ్లు చేస్తున్నారని తహశీల్దార్ తెలిపారు. విషయం తెలియని నిరుపేదలు ప్రభుత్వ భూములను కొనుగోలు చేసి మోసపోవద్దని సూచించారు. ఈ సీలింగ్ భూమి విలువ దాదాపు రూ.2 కోట్ల వరకు ఉంటుందని రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు ప్రసాద్, క్రాంతికుమార్, జీపీవోలు పాల్గొన్నారు.

# మండలానికి రెండో విడత 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 21.: ధర్పల్లి మండలనికి 15వ ఆర్థిక సంఘం నిధుల్లో భాగంగా రెండో విడతలో ధర్పల్లి మండలానికి1,58,88,000 రూపాయల నిధులు విడుదలైనట్లు ఎంపీఓ రాజేష్ శనివారం తెలిపారు. ఈ నిధులను మండలంలోని 22 గ్రామ పంచాయతీలలో ప్రధానంగా త్రాగునీరు, పరిశుద్ధ పనుల కోసం వినియోగించాలని సూచించారు. సర్పంచులు గ్రామసభలు నిర్వహించి ప్రజల అవసరాలకు అనుగుణంగా నిధులు ఖర్చు చేయాలని ఆదేశించారు. నిధుల వినియోగంలో పారదర్శకత పాటించాలని ఆయన పేర్కొన్నారు.

# ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డి సుధీర్ బాబును శంషాబాద్ మండలం సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు దండు ఇస్తారి



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి21(నేటి శుభోదయ):ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డి సుధీర్ బాబును శంషాబాద్ మండలం సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు దండు ఇస్తారి మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించడం జరిగిందని సూచించారు.**

# కొండాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్ రూ.700 కోట్ల ప్రభుత్వ భూమి రక్షణ

కొండాపూర్,ఫిబ్రవరి21(నేటి శుభోదయ): హైదరాబాద్‌లో హైడ్రా మరోసారి తన ప్రతాపాన్ని చూపింది.



శనివారం తెల్లవారుజామునే రంగంలోకి దిగిన హైడ్రా బృందాలు,శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని కొండాపూర్,రాజరాజేశ్వరి కాలనీలో భారీ ఎత్తున ఉన్న ఆక్రమణలను నేలమట్టం చేశాయి.దాదాపు 7 ఎకరాల విస్తీర్ణంలో అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడలు,షెడ్లు,ఇతర శాశ్వత నిర్మాణాలను భారీ యంత్రాల సహాయంతో కూల్చివేశారు.రూ.700 కోట్ల విలువైన ఆస్తుల రక్షణ..ప్రభుత్వ లెక్కల ప్రకారం,ప్రస్తుతం కొండాపూర్ లాంటి ఖరీదైన ప్రాంతంలో గజం ధర లక్షల్లో పలుకుతోంది.ఈ క్రమంలో రక్షించిన 7 ఎకరాల భూమి విలువ సుమారు రూ.700 కోట్లకు పైగానే ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.గత కొంతకాలంగా ఈ భూమిని ప్రైవేట్ వ్యక్తులు కబ్జా చేసి,ప్లాట్లుగా మార్చి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదులు రావడంతో ప్రభుత్వం ఈ కఠిన నిర్ణయం తీసుకుంది.పోలీసుల భారీ బందోబస్తు..కూల్చివేతల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు.స్థానికులు లేదా ఆక్రమణదారుల నుంచి ప్రతిఘటన ఎదురయ్యే అవకాశం ఉండటంతో,సిటీ రిజర్వ్ ఫోర్స్‌తో పాటు స్థానిక పోలీసులు రంగంలోకి దిగారు.బాధితులు అని చెప్పుకునే కొందరు అడ్డుకోవడానికి ప్రయత్నించినప్పటికీ,చట్టపరమైన అనుమతులు లేని కారణంగా అధికారులు వెనక్కి తగ్గకుండా ఆపరేషన్‌ను పూర్తి చేశారు.ప్రజా ధనం,ప్రభుత్వ భూములే లక్ష్యం..హైడ్రా కమిషనర్ రంగనాథ్ నాయకత్వంలో జరుగుతున్న ఈ పనులు,నగరంలోని చెరువులు,ప్రభుత్వ భూములను కాపాడటమే లక్ష్యంగా పెట్టుకున్నాయి. కేవలం సామాన్యులనే కాకుండా,రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తుల అక్రమ కట్టడాలను కూడా వదలకుండా కూల్చివేయడం పట్ల ప్రజల నుంచి మిశ్రమ స్పందన లభిస్తోంది.ప్రభుత్వ భూమిని ఆక్రమించి లాభపడాలనుకునే వారికి ఈ చర్య ఒక హెచ్చరికగా నిలిచింది.ఎల్లంపేట్ మున్సిపాలిటీలో అధికారుల ఇష్టా రాజ్యం..సమయమైనా కనిపించని అధికారులు..కొనుగోలుదారులకు అధికారుల సూచన ఈ సందర్భంగా రెవెన్యూ,హైడ్రా అధికారులు ప్రజలకు కీలక సూచనలు చేశారు.ప్లాట్లు లేదా ఇళ్లు కొనుగోలు చేసే ముందు అవి ప్రభుత్వ భూముల్లో లేదా బఫర్ జోన్లలో ఉన్నాయో లేదో సరిచూసుకోవాలని కోరారు.తక్కువ ధరకు వస్తున్నాయని ఆశపడి అక్రమ కట్టడాల్లో పెట్టుబడి పెడితే,భవిష్యత్తులో ఇలాంటి చర్యల వల్ల నష్టపోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# ఫెర్టిలైజర్ యాప్ ద్వారా రైతులకు యూరియా లభ్యం

**ఇబ్రహీంపట్నం విస్తరణాధికారి శ్రావణ్ కుమార్.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఫిబ్రవరి 21: ఇబ్రహీంపట్నం మండలం లో ఫెర్టిలైజర్ ద్వారా యూరియా బుక్ చేసుకొని రైతులు విజయవంతంగా వివిధ సొసైటీల నుండి 267 రైతులు 716 యూరియా బస్తాలు ఇవాళ కొనుగోలు చేశారు.పి ఎ సి స్ మంగళ్ పల్లి పటేల్గూడ, ఉప్పరిగూడ, పోలకంపల్లి, దండు మైలారం సొసైటీలో మండల వ్యవసాయ అధికారి తనిఖీ నిర్వహించారు .రైతులకు సొసైటీ సిబ్బందికి ఈ సందర్భంగా యూరియా బుకింగ్ లో పలు అంశాల పై అవగాహన కల్పించారు.ఇప్పటినుండి బుకింగ్ నంబర్ ఉన్న రైతులకు మాత్రమే యూరియా ఇవ్వబడుతుందని తెలియచేసారు. రైతులు తమ ఇంటి వద్ద నుండి యూరియా బుక్ చేసుకొని తమ సమీప డీలర్ లేదా సొసైటీలో యూరియా పొందవచ్చని తెలిపారు. ఒకసారి బుక్ చేసుకుంటే మరుసటి రోజు వరకు చెల్లుబాటు అవుతుంది.ఈలోపు తీసుకోలేకపోయినట్లు ఐతే, కాన్సిల్ అయి,వేరే రైతులకు బుకింగ్ కు అందుబాటులో వస్తుంది.అప్ ద్వారా యూరియా లభ్యత వివరాలు సిటిజన్ లాగిన్ ఆప్షన్ ద్వారా సులభంగా తెలుసుకొని బుక్ చేసుకోవచ్చని తెలిపారు.అప్ లో బుకింగ్ చేసుకునే భూమి పట్టా పాస్ బుక్ కిఫోన్ నెంబర్ మరినట్లు ఐతే వ్యవసాయ విస్తరణ అధికారి శ్రవణ్ కుమార్ ,సృజన వద్ద సరి చేయించుకోవాలని తెలియచేసారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# రంగారెడ్డి జిల్లా జాగృతి ఎస్.సీ విభాగం అధ్యక్షుడిగా నాగని ప్రకాశ్ నియామకం

## - జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి.



రాజేంద్రనగర్,ఫిబ్రవరి21(నేటి శుభోదయ):తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితమ్మ దీవెనలతో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి జాగృతి జిల్లా ఎస్.సి విభాగం అధ్యక్షుడిని నియమించారు. రాజేంద్రనగర్ నియోజక వర్గ నాయకులు చలసాని విష్ణుమూర్తి సూచన మేరకు ?తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా జాగృతి ఎస్.సీ విభాగం అధ్యక్షుడిగా రాజేంద్రనగర్ నియోజకవర్గం శివరాంపల్లికి చెందిన నాగని ప్రకాశ్ ను నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.?ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ..సామాజిక తెలంగాణ లక్ష్యంగా ఎస్.సీ వర్గాల అభ్యున్నతికి,వారి సమస్యల పరిష్కారానికి తెలంగాణ జాగృతి ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు.?నాడు ఉద్యమ సమయంలోనే కాకుండా,నేడు సామాజిక మార్పు కోసం కవితమ్మ నాయకత్వంలో ఎస్సీ విభాగం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.?కొత్తగా నియామకమైన అధ్యక్షుడు జిల్లావ్యాప్తంగా ఉన్న ఎస్సి యువతను,ఎస్సి సామాజిక శ్రేయోభిలాషులను ఏకం చేస్తూ జాగృతి బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.నామిని ?ప్రకాశ్ నియామకం పట్ల జిల్లాలోని తెలంగాణ జాగృతి నాయకులు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.కవితమ్మ ఆశయాలకు అనుగుణంగా,అణగారిన వర్గాల గొంతుకగా ఈ విభాగం పనిచేస్తుందని కప్పాటి పాండురంగారెడ్డి చలసాని విష్ణుమూర్తి ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాగని ప్రకాశ్ మాట్లాడుతూ..జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని నాకు పదివిని ఇవ్వడానికి కృషిచేసిన విష్ణుమూర్తికి జిల్లా అధ్యక్షుడు పాండురంగారెడ్డికి తోటి జాగృతి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# బీజేపీ ఎమ్మెల్యే నివాసంపై దాడి యత్నం ప్రజాస్వామ్యంపై దాడి

## బిజెపి రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 21 : భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి నివాసంపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి యత్నించడాన్ని రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఒక ప్రజాప్రతినిధి ఇంటిపై దాడి చేయడానికి ప్రయత్నించడం అధికార కాంగ్రెస్ అహంకారానికి, దుర్మార్గపు రాజకీయాలకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని, విభిన్న అభిప్రాయాలను సహించలేని స్థితిలో అధికార పక్షం ఉందని విమర్శించారు. వెంకట రమణారెడ్డి విసిరిన సవాల్‌ను స్వీకరించలేక, ఆయన నివాసంపై రౌడీ మూకలను పురమాయించడం కాంగ్రెస్ ప్రతీకార రాజకీయానికి అద్దం పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కామారెడ్డి లో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మరియు రేవంత్ రెడ్డిలను ఓడించడాన్ని జీర్ణించుకోలేక, ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీని ఒంటరిగా ఎదుర్కోలేక కాంగ్రెస్ మరియు భారత్ రాష్ట్ర సమితి కలిసి కక్ష రాజకీయాలకు పాల్పడుతున్నాయని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ఆరోపించారు. ప్రజల తీర్పును గౌరవించడం నేర్చుకోవాలని, హింసా రాజకీయాలను తక్షణమే నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో బీజేపీ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు

# మండల కేంద్రంలో బాధిత కుటుంబలను పరామర్శించిన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ఇందల్ వాయి మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 21.: ఇందలువాయి మండల కేంద్రంతోపాటు, చంద్రయన్ పల్లి గ్రామంలో సీనియర్ నాయకులు కుమ్మరి గంగాధర్ తల్లి ఇటీవల మరణించినందున వారిని అలాగే గండి తండలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించినందున వారి కుటుంబాన్ని మరియు ఇందలువాయి తండలో కాంగ్రెస్ సీనియర్ నాయకులైన ముడవత్ నారాయణ నాయక్ మరియు బాదవత్ వసంత్ మాతృమూర్తులు ఇటీవల మృతి చెందినందున వారిని పరమర్శించాడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇందలువాయి మండల పార్టీ అధ్యక్షులు మోతుకూరి నవీన్ గౌడ్, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, అన్ని గ్రామల సర్పంచులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## జాతీయ అవార్డు గ్రహీతలు,ప్రజా ప్రతినిధులకు సత్కారం,



షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి, ఫిబ్రవరి 21: షాద్‌నగర్ డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రజా సేవా రంగంలో విశిష్ట సేవలందించిన జాతీయ అవార్డు గ్రహీతలు మరియు ప్రజా ప్రతినిధులకు ఘన సత్కార కార్యక్రమం వైభవంగా నిర్వహించబడింది అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ వోగ్గు కిషోర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సభ్యులు శ్రీ వెంకటయ్య,శ్రీ వహాబ్ సర్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా డాక్యుమెంట్ రైటర్ మరియు (ఎన్‌హెచ్‌ఆర్‌సీసీబీ) సభ్యులు అయిన శ్రీ లక్కకుల అనిల్ కుమార్ కి సంస్థ ప్రదానం చేసిన ప్రతిష్టాత్మక నేషనల్ లీడర్షిప్ అవార్డు అందుకున్నందుకు అసోసియేషన్ సభ్యులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు మానవ హక్కుల పరిరక్షణ సామాజిక న్యాయం మరియు ప్రజా సేవలో ఆయన చూపుతున్న నాయకత్వం షాద్‌నగర్ మరియు తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని కొనియాడారు అదేవిధంగా డాక్యుమెంట్ రైటర్‌గా సేవలందిస్తూ ఇటీవల కౌన్సిలర్‌గా ఎన్నికైన శ్రీ వోగ్గు కిషోర్ కి అభినందనలు తెలిపారు డాక్యుమెంట్ రైటర్‌గా కొనసాగుతూ డిప్యూటీ సర్పంచ్‌గా ఎన్నికైన శ్రీ అభినవ్ కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ డాక్యుమెంట్ రైటర్స్ సమాజం ప్రజా జీవితంలో కీలక పాత్ర పోషిస్తోందని ఈ నాయకుల విజయాలు యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు వారి నాయకత్వంలో షాద్‌నగర్ ప్రాంతం అభివృద్ధి దిశగా మరింత వేగంగా ముందుకు సాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు అడ్డెట్ల రాజు, శ్రీకాంత్ రెడ్డి,వహాబ్ ఖాన్,వెంకటయ్య, నరేష్,సంతోష్,విజయ్,రవి,నాగరాజు, శ్రీహరి,చందర్,రాజు, తదితరులు పాల్గొన్నారు,


# మంథనికి ఈనెల 24 న గరికపాటి నరసింహారావు



మంథని, ఫిబ్రవరి - 21 నేటి శుభోదయ: మంథని పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈనెల 24 న మంగళవారం గరికపాటి నరసింహారావు ప్రవచనాల సందర్భంగా కార్యక్రమ ఏర్పాట్లను దగ్గర ఉండి పనులు చేపిస్తున్న శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ అవదాని మోహన్ శర్మ , సువర్ణ గణపతి, లోకే రాధా కిషన్, కొంతం సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకుడు బెజ్జంకి డిగంబర్ తదితరులు ఉన్నారు.

# ఫోన్ యాప్ ద్వార ఆన్ లైన్ సిస్టమ్ బంద్ చేసి, రైతులకు పాత పద్ధతిలోనే యూరియ సప్లై చేయలి

## ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య.



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటిశుభోదయ) ఫిబ్రవరి 21.: యూరియ పంపిణీలో ఫోన్ యాప్ ద్వార ఆన్‌లైన్ సిస్టమ్ ఆప్ చేసి పాత పద్ధతిలో రైతులకు యురియ అందజేయలని జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలోని అధికారి సౌమ్యకి ఎఐకెఎంఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య మాట్లాడుతు జిల్లాలో యూరియ కొరత రైతులను తీవ్రంగా వేధిస్తుంది. యూరియ కొరకు రైతులు ఇబ్బందులు, తిప్పలు



పడుతున్నారు అని వారన్నరు . ప్రభుత్వం తీసుకోవచ్చిన స్మార్ట్ ఫోన్, పెద్దఫోన్‌లో, యాప్ ద్వార యూరియను ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకొమని చెబుతున్న అధికారులు అందరికి పెద్దఫోను ఎక్కడివి అని వారు ప్రశ్నించారు. రైతులకి చిన్న ఫోన్లు ఉన్నాయి. పెద్ద ఫోన్‌తో బుక్ చేసుకొండమన్న అన్ని భూములు ఆన్‌లైన్ లొ ఎక్కలేవు. అందువల్ల ఉన్న ఫోన్‌లకు భూమి చుయించదు. ఒకవేళ జిల్లాలో ఎక్కడైన ఆన్‌లైన్ బుక్ చేసుకున్న రైతులు సొసైటీలు, పంపిణీ కేంద్రాల వద్ద వెళ్లేలోపు స్టాక్ చూపించిన బస్తాల స్థానంలో '0' చూయిస్తుంది. రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నరని వారు అన్నారు. అంత దూరం అవస్థపడి వెళ్లిన రైతులకు నిరాశ మిగులుతుంది. స్థానికంగా వుండే రైతుకు సమాచారం తెలిసిన వెంటనే బుక్ చేసుకోవడం తెలియక యూరియ దొరకడం లేదు. ముందుగా ఏ మండలం ఏ సొసైటీ పరిధిలో ఉన్న స్థానికంగా ఉన్న రైతులకు అదె విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవలని వారన్నారు. యూరియ స్టాకు చూయించిన కేంద్రంలో పట్టుమని 10నిమిషాలు కూడ యురియ బస్తాలు ఉండడం లేదు. అయిపోయిందని బస్తాలు '0' చూయిస్తుంది. దీనివల్ల రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నరు. నిరశతో ఇంటికి వెనుదిరుగుతున్నరు. అని వారన్నరు. రైతుకు ఈ సమయంలోనే యూరియ అత్యంత అవసరం కావున ప్రభుత్వం ముందుగా తగినంత యూరియను జిల్లాకు తెప్పించాలని అడిగిన రైతులకు సరిపడ అందజేయలి. ఈ కొత్త పద్దతి ఫోన్ యాప్ ఆన్‌లైన్ బుకింగ్ సిస్టమ్ వల్ల రైతులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నందున దానిని వెంటనే ఆపివేయలని వారు ప్రభుత్వని డిమాండ్ చేశారు. పాతపద్ధతిలో రైతులకు పాస్‌బుక్ ద్వార యూరియను అందజేయలి. కౌలు రైతులకు కూడ గ్రామ కార్యదర్శి ధృవీకరణ పత్రం ద్వార అందజేయలని వారు ప్రభుత్వని కోరారు. ఈ కార్యక్రమం దేశెట్టి సాయిరెడ్డి, ప్రధాన కార్యదర్శి, ఏ.చిన్నయ్య, వి.సాయిలు, శంకర్, దేవన్, వి.గంగారాం, కే.గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# అనంతగిరిలో కాంగ్రెస్ "సంఘటన సృజన్ అభియాన్" శిక్షణా శిబిరం ప్రారంభం

## ప్రారంభించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి


నేటి శుభోదయ వికారాబాద్ 21 ఫిబ్రవరి : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో పార్టీ బలోపేతానికి దోహదపడే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "సంఘటన సృజన్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షుల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న పది రోజుల శిక్షణా శిబిరం శనివారం ఘనంగా ప్రారంభమైంది. వికారాబాద్ జిల్లా అనంతగిరిలోని హరిత రిసార్ట్లో ఏర్పాటు చేసిన ఈ శిబిరం కాంగ్రెస్ పార్టీకి కీలకమైన రాజకీయ, సంఘటనాత్మక మార్గదర్శక వేదికగా నిలుస్తోంది. ఈ కార్యక్రమానికి






ముఖ్య అతిథిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఆయనతో పాటు టీపీసీసీ అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, సీడబ్ల్యూసీ సభ్యులు చల్లా వంశీ చందర్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జ్ కార్యదర్శి సచిన్ సావంత్, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి కేడర్ శిక్షణ అత్యంత అవసరమని స్పష్టం చేశారు. రాజకీయాల్లో విజయానికి కేవలం ఎన్నికల సమయంలో చేసే ప్రచారం సరిపోదని, సిద్ధాంతాలపై స్పష్టత, నాయకత్వ నైపుణ్యాలు, ప్రజలతో మమేకం అయ్యే సామర్థ్యం వంటి అంశాలు కీలకమని పేర్కొన్నారు. శిక్షణా శిబిరం ద్వారా జిల్లా అధ్యక్షులు పార్టీ సిద్ధాంతాలు, విధానాలు, ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కార విధానాలపై సమగ్ర అవగాహన పొందుతారని తెలిపారు. ఈ శిబిరంలో ముఖ్యంగా డిసిసి అధ్యక్షుల పాత్రపై ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లాల డిసిసి అధ్యక్షులు పార్టీకి కేవలం నిర్వాహకులు మాత్రమే కాకుండా సిద్ధాంతాల వారధులని నాయకులు పేర్కొన్నారు. వారు గ్రామ స్థాయిలో పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రధాన బాధ్యత వహిస్తారని, పార్టీ-ప్రజల మధ్య అనుసంధానంగా పనిచేయాల్సిన అవసరం ఉందని వివరించారు. జిల్లాల్లో పార్టీ నిర్మాణం, బూత్ స్థాయి బలోపేతం, యువత-మహిళల భాగస్వామ్యం పెంపు వంటి అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. పది రోజుల పాటు కొనసాగే ఈ శిబిరంలో రాజకీయ అవగాహనతో పాటు మీడియా నిర్వహణ, ఎన్నికల వ్యూహాలు, సోషల్ మీడియా వినియోగం, ప్రజా సమస్యల పరిష్కార విధానాలు, నాయకత్వ అభివృద్ధి వంటి అంశాలపై నిపుణుల ద్వారా ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నారు. దీంతో డిసిసి అధ్యక్షులు తమ తమ జిల్లాల్లో పార్టీని మరింత సమర్థవంతంగా ముందుకు నడిపించగలరని పార్టీ నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మొత్తంగా అనంతగిరిలో ప్రారంభమైన ఈ శిక్షణా శిబిరం కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్ ఎన్నికల దృష్ట్యా కీలక మైలురాయిగా నిలుస్తూ, జిల్లాల స్థాయిలో పార్టీ పునర్వ్యవస్థీకరణకు బలమైన పునాది వేస్తుందని నాయకులు పేర్కొన్నారు.

# రెండో విడత 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల పట్ల హర్షం వ్యక్తం చేసిన సర్పంచుల ఫోరం



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 21.: ధర్పల్లి మండలానికి కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం రెండో విడత నిధులను విడుదల చేయడం పట్ల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సిహెచ్. శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ విడుదలైన నిధులను సర్పంచులు గ్రామాల్లోని మౌలిక వసతుల కల్పనకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అయితే ప్రభుత్వం ఇంకా బాకీ ఉన్న మిగిలిన నిధులను కూడ తక్షణమే విడుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

# ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన మున్సిపల్ చైర్మన్ గడ్డం అనన్య



నేటి శుభోదయ వికారాబాద్ 21ఫిబ్రవరి : వికారాబాద్ జిల్లా అనంతగిరిలో నిర్వహిస్తున్న డిసిసి అధ్యక్షుల శిక్షణ శిబిరం కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికారాబాద్‌కు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఏపీ కాలేజీ ప్రాంగణంలోని హెలిప్యాడ్ వద్ద వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పిన్న వయస్సులోనే మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికై సేవలు అందిస్తున్న గడ్డం అనన్యను ముఖ్యమంత్రి అభినందిస్తూ, ఆమె ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి గడ్డం అనన్య ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేశారు. వికారాబాద్ పురపాలక సంఘం పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధి, రోడ్లు-డ్రైనేజీలు, వీధిదీపాలు, తాగునీటి సదుపాయాలు వంటి పనులను వేగవంతంగా చేపట్టేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని వారు కోరారు. అభివృద్ధి కార్యక్రమాలపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి, వికారాబాద్ పట్టణాభివృద్ధికి ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తుందని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

# ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మైనారిటీ నాయకులు..




కూకట్ పల్లి నేటి శుభోదయ..: కూకట్ పల్లి హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన సందర్భంగా కూకట్ పల్లి ముస్లిమ్ మైనరిటీ సెల్ నాయకులు , సోషల్ మీడియా కన్వీనర్ మహ్మద్ అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నివాసం వద్ద ఆయనను కలిసి శాలువాలతో సత్కరించి భుజం కి దట్టి కట్టారు. నిత్యం ప్రజలతో మమేకం అయి ప్రజా సేవకుడుగా ప్రజల హృదయాలయని గెలుచుకున్న ప్రజా నాయకుడు నిండు నూరేళ్ళు వర్ధిల్లాలి అని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వారికి ధన్యవాదములు తెలియజేశారు.

# ఘనంగా బిజెపి నేత పార్నంది నాగులు జన్మదిన వేడుకలు శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. : రంగారెడ్డి జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు , మహాత్మా గాంధీ జాతీయ అవార్డు గ్రహీత బిజెపి పార్టీ నాయకులు పి. నాగులు జన్మదిన వేడుకలు మియాపూర్ న్యూ కాలనీ లోనీ ఆయన నివాసంలో పుర ప్రముఖులు,అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు వారిని కలిసి శాలువాలతో సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు ఎ. లక్ష్మణ్ ,మాణిక్ రావు రంగా రెడ్డి జిల్లా అధ్యక్షుడు, ఓబీసీ సెల్ ప్రెసిడెంట్ రాచమల్ల నాగేష్ గౌడ్, కాంగ్రెస్ నేత మోహన్ ముదిరాజ్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులుకిరణ్ యాదవ్, బిజేపీ నేతలు మహేష్ యాదవ్, పట్టాభిరామ్, గుండె గణేష్ ముదిరాజ్, అట్టేపల్లి లక్ష్మీ నారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ రామ ప్రభు లు ఈ కార్యక్రమంలో భాగంగా పి. నాగులు కు పూలగుచ్ఛాలు అందించి, శాలువాలతో సన్మానించారు. అలాగే బిజెపి యువజన విభాగం సభ్యులు భారీ పూదీనామాల తో వారిని ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో



## సన్మానించిన యువ నాయకులు

శివ, జ్ఞాని, మొహంతి, కిట్టు అన్న, అఖిల్, సత్తి, నవీన్ , జొంటి, భరత్, లకణ్ కుమార్, రాకేష్ కుమార్, చోటా రామ్ బావారి శ్రీ రాముని ప్రతిమను బహుకరించారు. ఈ శుభ సందర్భం ను పురస్కరించుకొని పటాన్ చెరు పద్మశాలి సంఘం జనరల్ సెక్రటరీ, టి ఆర్ పి ఎస్ జాయింట్ సెక్రటరీ వై. వెంకట రమణ ని ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం సామాజిక బాధ్యతగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.దివ్యాంగులకు దుస్తుల పంపిణీ అర్హులైన దివ్యాంగులకు దుస్తుల ను అందజేశారు.అన్నదానం పేద ప్రజల ఆకలి తీర్చడానికి అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.

# బ్రాహ్మ కుమారిస్ అద్వర్యంలో రక్తదాన శిబిరం..పాల్గొన్న రామప్రభు ..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. : హుడా కాలనీ బ్రాంచ్ ఆధ్వర్యంలో బ్రాహ్మ కుమారిస్ సంస్థ రక్తదాన శిబిరాన్ని చందానగర్ డివిజన్ లోని దీప్తి శ్రీ నగర్ లో విజయవంతంగా నిర్వహించింది. ఈ శిబిరం సమాజ సేవా భావంతో, ప్రాణాలను రక్షించాలనే మహత్తర లక్ష్యంతో నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అట్టేపల్లి లక్ష్మీ నారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ అట్టేపల్లి రామప్రభు హాజరై రక్తదానం చేసిన దాతలను అభినందించారు. రక్తదానం మహాదానం అని, ప్రతి యువకుడు సమాజ సేవలో భాగస్వామి కావాలని ఆయన సూచించారు.ఈ శిబిరం నిర్వహణలో సిస్టర్ శైలజ ముఖ్య పాత్ర పోషించారు. మొత్తం 25 మంది దాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఈ మహత్తర సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన దాతలకు, వాలంటీర్లకు మరియు సహకరించిన అందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## చిత్రలేఖనంలో సత్తా చాటిన గాదె సాహితీ..

### కలర్ అండ్ క్లిక్ కాంటెస్ట్ లో ప్రధమ బహుమతి



హైదరాబాద్ నేటి శుభోదయ : సిప్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కలర్ అండ్ క్లిక్ కాంటెస్ట్ కాంపిటీషన్ లో గాదె సాహితీకి ప్రధమ బహుమతి లభించింది. ఈసందర్భంగా శ్రీసాయి వాణి గ్రామర్ స్కూల్ ప్రిన్సిపాల్, అంజన్ రెడ్డి కాంపిటీషన్ లో ఘనత చాటిన, విద్యార్థిని విద్యార్థులకు విన్నర్ సర్టిఫికేట్ లను అందించారు. అనంతరం ప్రిన్సిపాల్ అంజన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులను చైతన్య పరుచుటకు, వారిలో దాగివున్న కళలను వెలికితీయుటకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయని అన్నారు. ఈకార్యక్రమం నిర్వహిస్తున్నా సిప్ అకాడమీ వారికి అభినందనలు తెలిపారు.

## మండలకేంద్రంలో తాగునీటి సమస్యపై సర్పంచుకు వినతిపత్రం సమర్పించిన కాలనీవాసులు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 21.: ధర్పల్లి మండలకేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీలో గత కొన్ని రోజులుగా తాగునీటి సమస్య ఏర్పడడంతో శనివారం కాలనివాసులు ధర్పల్లి గ్రామ సర్పంచ్ చెలిమెల శ్రీనివాసుకు సమస్య పరిష్కారానికై వినతి పత్రాన్ని అందించారు. సర్పంచ్ మాట్లాడుతూ తొందర్లోనే కాలనీలో తాగునీటి సమస్యను నెరవేరుస్తానని తెలిపారు.

## కొత్తూరు మండలంలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు శిక్షణ సర్టిఫికెట్

### అందజేసిన కొత్తూరు ఎంపీడీవో



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 21 :కొత్తూరు మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయం నందు గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన పంచాయతీ వార్డు సభ్యులకు ఈనెల 17 నుండి 21 తేదీ వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి వారికి మండల్ పరిషత్ అభివృద్ధి అధికారి అనురాధ ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు సిఐ నర్సయ్య వివిధ గ్రామాల యొక్క వార్డు సభ్యులను పాల్గొన్నారు వార్డు సభ్యులకు శిక్షణ సర్టిఫికెట్లు వారి వారి సభ్యులకు ఇవ్వడం జరిగింది

## యూరియా కోసం రైతులు ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ లోనే కొనుగోలు చేయాలి

### యాచారం మండల అగ్రికల్చర్ అధికారి రవినాథ్.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఫిబ్రవరి 21: ఏమైనా సలహాలు, సందేహాల వివరణ కోసం తమ వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా కానీ, ఫెర్టిలైజర్ డీలర్ ద్వారా గానీ, డీలర్ దగ్గర పేర్కొన్న వాలంటీర్ ద్వారా, తమ పంచాయతీ సెక్రటరీ, గ్రామ పాలన అధికారినిగాని, సంప్రదించి యూరియా బస్తాలను స్టాక్ ఉన్న పాక్స్, హెచ్ ఎ సి ఎ, ఆగ్రోస్, మిగతా ప్రైవేటు డీలర్ దగ్గర యూరియా బుక్ చేసుకోగలరు. అలాగే ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ లో మీ ఫోన్ నంబరు లింక్ లేనప్పుడు, లింక్ చేసుకొనుటకు తమరీ ఏఈఓను సంప్రదించగలరు. కృతజ్ఞతలు.

## కేశంపేటలో వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణ

| Batch -F3 | | | | | |
|---|---|---|---|---|---|
| 1 | 16.03.2026 to 23.03.2026(ఉదయము 09.00) | MPDO ఆఫీసు | కేశంపేట | పోల్కొనిగుట్ట తండా | 8 |
| 2 | | | | పోమల్ పల్లె | 8 |
| 3 | | | | పుట్టవాని గూడ | 8 |
| 4 | | | | సంగెం | 10 |
| 5 | | | | సంతాపూర్ | 8 |
| 6 | | | | సుందర పూర్ | 6 |
| 7 | | | | తొమిది రేకుల | 10 |
| 8 | | | | తూర్పుగడ్డ తండా | 8 |
| 9 | | | | వేముల నర్వ | 10 |
| మొత్తము | | | | | 76 |

కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఫిబ్రవరి 23 నుంచి 27 వరకు ప్రతి రోజు ఉదయం 9.00 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు పంచాయతీ రాజ్ చట్టం, గ్రామాభివృద్ధి పథకాలు, నిధుల వినియోగం తదితర అంశాలపై ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించబడుతుంది. మండలంలోని 10 గ్రామపంచాయతీల వార్డు సభ్యులు ఈ శిక్షణకు ఐదు రోజులు కచ్చితంగా హాజరుకావాలని అధికారులు సూచించారు. మొదటి విడత షెడ్యూల్ ఇప్పటికే విడుదల కాగా, మిగిలిన రెండు విడుతల శిక్షణలు కూడా త్వరలో నిర్వహించబడతాయి. సభ్యులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని గ్రామాభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

## ముడు గైండ్ల సంఘుల ఆధ్వర్యంలో మున్సిపల్ పాలకవర్గనికి సన్మానం





నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మున్సిపాలిటీ (నేటిశుభోదయ)ఫిబ్రవరి 21.: భీంగల్ పట్టణంలోని శనివారం రోజున ముడు గైండ్ల సంఘుల ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ బొదిరే గంగామణిస్వామి, మరియు మున్సిపల్ పాలకవర్గనికి సన్మానం చేయడం జరిగింది. మున్సిపల్ చైర్ పర్సన్ గంగమణి స్వామి మాట్లాడుతు సంఘుల ఆధ్వర్యంలో మున్సిపల్ పాలకవర్గనికి సన్మానం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముడు గైండ్ల సంఘులకు సంబంధించిన ఆలయలకు, అభివృద్ధి కొరకు ఏది ఉన్న సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ సంటి లత, కుశలత అనంతరావు, తోట సతీష్, గున్నల లక్ష్మి, బాలభాగత్, బోదిరే లావణ్య, అంజుమ్, సందీప్, నీలం రవి, సంగ్యానాయక్, మల్లెల అనుపమ ప్రసాద్, క్యాషియర్ తోటగంగాధర్, రైటర్, నీలం అంజి, నల్లురిలింబద్రి, పురస్తూ లింబాద్రి, పి.సురేష్, రాజేశ్వర్, లక్ష్మీ నర్సయ్య, రావుట్ల రాజన్న, రాజలింగం, బందెల నర్సయ్య, కర్నే అంజయ్య, నీలం రమేష్, లింబాద్రి, జలంధర్, సుమన్, శ్రీనివాస్, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

### ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
### గ్రామాలలో సర్పంచ్ లు సుపరిపాలన అందించాలి
### ఆర్థిక సంఘం నిధులతో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారు
### డి.పి.ఆర్.సి. సెంటర్ లో నూతన సర్పంచ్ లకు ఏర్పాటు చేసిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. డి.పి.ఆర్.సి.



సెంటర్ లో నూతన సర్పంచ్ లకు ఏర్పాటు చేసిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ లకు పెద్ద బాధ్యత ఉంటుందని, రాబోయే 5 సంవత్సరాల పాటు బాధ్యత బాగా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. సర్పంచ్ విధి నిర్వహణలో తీసుకోవాల్సిన చర్యలు, కార్యచరణపై ఫిబ్రవరి 17 నుంచి 21 వరకు 5 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ అందించడం జరిగిందని అన్నారు. పంచాయతీ కనీస బాధ్యతలు కట్టుదిట్టంగా నిర్వహిస్తే, ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తారని కలెక్టర్ అన్నారు. గ్రామ పారిశుధ్యం పరిశీలించి గ్రామ సర్పంచ్, పాలకవర్గం, పంచాయతీ కార్యదర్శి పనితీరు చెప్పవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు చెత్త సేకరణ సజావుగా జరుగుతుందా, పారిశుద్ధ్య నిర్వహణ ఎలా ఉంటుంది అనే అంశాన్ని సర్పంచ్ పర్యవేక్షించాలని అన్నారు. గ్రామాలలో పచ్చదనం పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. గ్రామ అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పంచాయతీ దగ్గర అందుబాటులో ఉన్న నిధులు ఎలా ఖర్చు చేయాలో పటిష్ట కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని అన్నారు. పంచాయతీ పాలక వర్గం సమావేశాలు రెగ్యులర్ గా నిర్వహించి తీసుకున్న నిర్ణయాలను ఎప్పటికప్పుడు రికార్డు చేయాలన్నారు. గ్రామ సర్పంచ్ లు అధికారులతో సమన్వయంతో పని చేస్తూ గ్రామసమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని, సర్పంచ్ గా గెలిచిన తర్వాత గ్రామంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పని చేస్తేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. గ్రామాలలో పన్ను వసూలుపై సర్పంచ్ శ్రద్ధ పెట్టాలని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పన్ను కట్టేలా ప్రజలను ప్రోత్సహించాలని, పన్ను ఎగవేత ఎట్టి పరిస్థితుల్లో సహించ వద్దని, పాత పన్ను బకాయిలు కూడా వసూలు చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. మన గ్రామాలను దేశంలో అత్యుత్తమ గ్రామాలుగా తీర్చిదిద్దుతూ జాతీయ స్థాయి అవార్డులు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. పంచాయతీ పాలనపై సర్పంచ్ పట్టు సాధిస్తే అభివృద్ధి మరింత మెరుగ్గా సాధ్యం అవుతుందని అన్నారు. ఆర్థిక సంఘం నిధులు 33 కోట్ల రూపాయలు జిల్లాలో గ్రామ పంచాయతీ లలో జమ అయ్యాయని, వీటిలో 20 కోట్ల రూపాయలు గ్రామాలలో పారిశుద్ధ్య, పంచాయతీ సిబ్బంది వేతనాలు, విద్యుత్ బిల్లులు వంటి టైడ్ గ్రాంట్ నిధులు, 13 కోట్ల రూపాయలు అభివృద్ధి నిధులు ఉన్నాయని, మార్చి 31 వరకు



మరిన్ని నిధులు జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు. ఆర్థిక సంఘం నిధులను దుబారా చేయకుండా సక్రమంగా వాడుకునేందుకు గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో రోడ్లు, డ్రైన్ల నిర్మాణం మాత్రమే అభివృద్ధి కాదని, గ్రామాలలో మెరుగైన పారిశుధ్యం, పచ్చదనం పెంచడం వంటి పనులు కూడా అభివృద్ధి అవుతాయని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ప్రభుత్వ పథకాల అమలు తీరు కూడా సరిగా అవుతుందో లేదో దృష్టి పెట్టాలని, ఎక్కడైనా సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి రాంబాబు, అధికారులు, గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడిగా బాల్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



గజ్వేల్ నియోజకవర్గం 21 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడిగా ములుగు మండలం క్షీరసాగరం సర్పంచ్ కొన్యాల బాల్ రెడ్డి, గజ్వేల్ నియోజక వర్గం సర్పంచ్ ఫోరం అధ్యక్షులు గా దిలాల్ పూర్ సర్పంచ్ వెంకట్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు గజ్వేల్ లో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సౌధాని భూమన్న యాదవ్ మాట్లాడుతూ సర్పంచుల సమస్యలు పరిష్కారానికి, నిధులు విధులు సంరక్షణ కోసం రాజకీయాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా ఈ సంఘం సర్పంచ్ ల సంక్షేమానికి పనిచేస్తుందని పేర్కొన్నారు. 1995 నుంచి ఉమ్మడి రాష్ట్రం నుంచి నేటి వరకు సంఘం అనేక సమస్యల పట్ల స్పందించిందన్నారు, అనంతరం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు బాల్ రెడ్డి, నియోజక వర్గం అధ్యక్షుడు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచుల సంక్షేమానికి రాష్ట్ర సంఘం ఆదేశాలు మేరకు క్రమశిక్షణతో పనిచేస్తూ సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గజ్వేల్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు అశోక్ రెడ్డి, కౌన్సిలర్స్ నరసింహారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, గూగులోత్ రమేష్, నాయిని సత్యలక్ష్మి యాదగిరి, నక్క సంతోషి రాములు గౌడ్, గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్, నాయకులు సుఖేందర్ రెడ్డి, నాగరాజు నేత, డప్పు గణేష్, తదితరులు పాల్గొన్నారు

## కారేపల్లి ప్రాథమిక పాఠశాల విద్యర్థులకు జనసేన ఆధ్వర్యంలో విద్య సామగ్రి పంపిణీ



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మున్సిపాలిటీ (నేటిశుభోదయ)ఫిబ్రవరి 21. : భీంగల్ మండలంలోని కారేపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉచితంగా పుస్తకాలు మరియు పెన్నులు పంపిణీ చేశారు. జనసేన పార్టీ సామాజిక బాధ్యతలో భాగంగా, పేద విద్యార్థులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పార్టీ ప్రతినిధులు తెలిపారు. ?ఈ సందర్భంగా భీంగల్ జనసేన కోఆర్డినేటర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరలను అధిరోహించాలని ఆకాంక్షించారు. రేపటి తరనికి నాణ్యమైన విద్యను అందించడమే జనసేనాని ఆశయమని, దానికి అనుగుణంగానే ఈ సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. ఆయన ప్రసంగం విద్యార్థులను మరియు తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకుంది. ?ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు దామా నవీన్, రామావత్ తిరుపతి, గుగులోత్ ఓం శ్రీనివాస్, అనిల్, కారేపల్లి గ్రామస్థులు ప్రేమ్, రామ్, పరమేష్, సురేష్, నాగరాజు మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గజ్వేల్ నియోజక వర్గం సర్పంచ్ ఫోరం అధ్యక్షులు గా వెంకట్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక



గజ్వేల్ నియోజకవర్గం 21 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : గజ్వేల్ నియోజకవర్గం సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా దిలాల్ పూర్ సర్పంచ్ వెంకట్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు శనివారం గజ్వేల్ లో వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ గ్రామపంచాయతీలు అభివృద్ధికి సర్పంచుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు, ప్రభుత్వం నుంచి గ్రామాలకు రావలసిన నిధులు పెండింగ్ బిల్లుల విషయంలో ఫోరం తరపున పోరాడి బిల్లులు వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు

## శ్రీ లక్ష్మీ నరసింహ దేవాలయ పునః ప్రతిష్ట ఉత్సవాలు

### చిన్న జీయర్ స్వామి ప్రవచనాలు భక్తులను అకట్టుకున్నాయి

### రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



మంథని/ భూపాలపల్లి, ఫిబ్రవరి -21, నేటి శుభోదయ: మంచి చేసే వారికి ఎల్లప్పుడూ భగవంతుని ఆశీస్సులు ఉంటాయ ని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. శనివారం కొడవటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ పునః ప్రతిష్ఠ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సభాపతి మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 12.15 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు స్థానిక శాసనసభ్యులు కోరిన విధంగా అదనపు నిధుల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం సభాపతి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఆలయ పునః ప్రతిష్ఠకు సంబంధించిన సంప్రోక్షణ కార్యక్రమాన్ని వేద పండితులు శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. పునః ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. స్థానిక శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య యాగశాల కార్యక్రమాలు, కుంభాభిషేకం, మహా పూర్ణాహుతి వంటి శాస్త్రోక్త క్రతువులు నిర్వహించబడగా, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలేకాక సామాజిక ఐక్యతకు ప్రతీకలని తెలిపారు. కొడవటంచలోని ఈ చారిత్రక దేవాలయం పునఃప్రతిష్ఠ జరగడం శుభసూచకమని పేర్కొన్నారు. భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిన్న జీయర్ స్వామి ప్రవచనాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సంకీర్త్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, దేవాలయ చైర్మన్ సంపత్ రావు, ఈఓ మహేష్, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.





## కొత్తూరు మండలంలో నూతనంగా ఎన్నికైన గూడూరు గ్రామ వార్డు సభ్యులకు శిక్షణ సర్టిఫికెట్

### అందజేసిన కొత్తూరు మండలం ఎంపీడీవో



(నేటి శుభోదయ): కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామపంచాయతీకి నూతనంగా ఎన్నికైన పంచాయతీ వార్డు సభ్యులకు ఈ నెల 17 నుండి 21 తేదీ వరకు శిక్షణలో కార్యక్రమంలో పాల్గొని మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనురాధ ఆధ్వర్యంలో శిక్షణ సర్టిఫికెట్లు పొందిన గూడూరు గ్రామ వార్డు సభ్యులు శివ చారి గుండు గణేష్ పెండ్లిమడుగు అరవింద్ గౌడ్ మైలారం దేవేందర్ మీసాల ఆరోగ్యం మీసాల స్వప్న సదానందం మోడీ వినోద దర్శన్ మైలారం శ్రీదేవి దయానంద్ గట్టు లక్ష్మి చంద్రయ్య ఈ కార్యక్రమంలో పాల్గొని మండల పరిషత్ అధికారి సిఐ నర్సయ్య మరియు గూడూర్ విలేజ్ సెక్రటరీ దీపిక వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు

## వ్యవసాయ శాఖ కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను కలిసిన రాజేంద్రనగర్ బిజెపి నాయకులు:పసుపుల సందీప్ ముదిరాజ్




(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ నారంలోని ఐసీఏఆర్-నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ లో నూతనంగా నిర్మించిన 'క్షమత భవన్ ను ప్రారంభించడానికి విచ్చేసిన వ్యవసాయ శాఖ కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ విచ్చేయడం జరిగిందని రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షులు పసుపుల సందీప్ ముదిరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా రాజేంద్రనగర్ బిజెపి నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్,వై.శ్రీధర్, మల్లారెడ్డి,కొమురయ్య,మల్లేష్ యాదవ్,హరికిషన్,సోల్కర్ రెడ్డి,వనితా రెడ్డి,విజయ్,సందీప్ ముదిరాజ్, రాచూరి రాజశేఖర్,బండారి బాలకృష్ణ,రాజశేఖర్ రెడ్డి,కవిత,గౌరీదేవి,కిట్టు,వేణు గోపాల్,రాజు,మణికంఠ, ఉపేందర్ రెడ్డి,విజయ్ యాదవ్,శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# ల్యాబ్ టెక్నీషియన్లకు శిక్షణ కార్యక్రమం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 21 నేటి శుభోదయ: జిల్లా వైద్య ఆరోగ్య శాఖలోనీ కీటక జనీత వ్యాధుల నియంత్రణ విభాగంలో పనిచేయుచున్న ల్యాబ్ టెక్నీషియన్లకు,హెల్త్ అసిస్టెంట్ లకు మలేరియా,ఫైలేరియా పై శిక్షణ కార్యక్రమాన్ని డిఎంహెచ్ఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి.రాజశ్రీ హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ల్యాబ్ టెక్నీషియన్లు 11 రకాల రిజిస్టర్లను నిర్వహించాలని,మలేరియా లేదా ఫైలేరియా జ్వరంతో బాధపడే వ్యక్తి వద్ద నుండి రక్తపూత నమూనాల సేకరణను సరియైన పద్ధతిలో తీసి వెంటనే జె ఎస్ బి1,జె ఎస్ బి2 రసాయనాలతో స్టేయిన్ చేయాలని అన్నారు.ముఖ్యంగా ఫైలేరియా రక్తపోతలను రాత్రిపూట జరపీడుతులు నిద్రపోయే సమయంలో సేకరించాలన్నారు లేనిచో పారాసైట్ కనిపించదని తెలియజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో టీ హబ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్య హాజరయ్యి టీ హబ్ షాంపుల్స్ రిజిస్ట్రేషన్ ఏ విధంగా చేయాలి హెచ్బిఏ1సి,వైరల్ హేపెటైటిస్,మధుమేహం నిర్ధారణ కై ఫాస్టింగ్ బ్లడ్ టెస్టును చేయాలన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో డిఎంఓ డాక్టర్ వెంకటేష్,డాక్టర్ దివ్య,ఏ ఎమ్ ఓ షేక్ సలీం,సూపర్వైజర్ కిషన్,మురళీకృష్ణ, కృష్ణమోహన్, శ్రీనివాస్,కవిత పాల్గొన్నారు.



## ఐసీఏఆర్-నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ లో నూతనంగా నిర్మించిన'క్షమత భవన్ ను ప్రారంభించిన

### కేంద్ర వ్యవసాయ,రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్.



రాజేంద్రనగర్,21ఫిబ్రవరి(నేటి శుభోదయ):హైదరాబాద్‌లోని ఐసీఏఆర్-నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ (ఎన్ఏఏఆర్ఎం)లో క్షమత భవన్ ను కేంద్ర వ్యవసాయ,రైతు సంక్షేమ,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రారంభించారు.ఐసీఏఆర్-నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ స్వర్ణోత్సవ సంవత్సరంలోకి అడుగుపెట్టిన తరుణంలో ఈ భవనం ప్రారంభం మరింత ప్రత్యేకతను సంతరించుకుంది.క్షమత భవన్ ఐసీఏఆర్-ఎన్ఏఏఆర్ఎం మౌలిక సదుపాయాలకు ఒక ముఖ్యమైన జోడింపు.ఈ భవనం కేవలం ఒక కట్టడమే కాకుండా,వ్యవసాయ రంగంలోని వివిధ భాగస్వాముల,విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే కేంద్రంగా పనిచేస్తుంది.హైదరాబాద్‌లోని ఐసీఏఆర్ సంస్థల పురోగతి,భవిష్యత్తు ప్రణాళికలను కేంద్ర మంత్రి ఈ సందర్భంగా సమీక్షించారు.అన్ని ఐసీఏఆర్ సంస్థల కృషిని అభినందిస్తూ,ముఖ్యంగా నూనెగింజలు, చిరు ధాన్యాల ఉత్పత్తిలో స్వయంసమృద్ధి సాధించేలా, రైతుల ఆదాయాన్నిపెంచేలాస్పష్టమైన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలనిఆయన పిలుపునిచ్చారు. అంతకు ముందు, డీఏఆర్ఈ కార్యదర్శి,ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మాంగి లాల్ జాట్ శాస్త్రవేత్తలతో ముఖాముఖిచర్చలుజరిపారు.వ్యవసాయ శాస్త్రీయ పరిశోధనల్లో ఆలోచనలు,వనరులను వినియోగించేటప్పుడు సాంప్రదాయ పద్ధతులకు భిన్నంగా,వినూత్నంగా ఆలోచించాలని ఆయన సూచించారు.ఈ ముఖాముఖి కార్యక్రమంలో ఐసీఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (మత్స్య,వ్యవసాయ విద్య) డాక్టర్ జయకృష్ణ జెనా కూడా పాల్గొన్నారు.ఐకార్-నార్మ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.ఈ సందర్భంగా ఆయన కేంద్ర మంత్రికి నార్మ్ చేపడుతున్న వివిధ సామర్థ్య పెంపుదల కార్యక్రమాలు,సంస్థ సాధించిన విజయాల గురించి వివరించారు.






## శ్రీ భాషిత పాఠశాల బ్రోచర్ ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 21 నేటి శుభోదయ: ఆర్మూర్ లోని శ్రీ భాషిత పాఠశాల యొక్క నూతన విద్యా 2026-27 సంవత్సరానికి సంబంధించిన పాఠశాల ప్రచార పత్రిక(బ్రోచర్) ఆవిష్కరణ కార్యక్రమం నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనరేట్ ఆఫీస్ లో జిల్లా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ బస్వారెడ్డి లు శ్రీ భాషిత పాఠశాల బ్రోచర్ ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పాఠశాలను ఉద్దేశించి మాట్లాడుతూ..పాఠశాల విద్య సమాజానికి అత్యున్నత వ్యక్తులను అందివ్వాలని,శ్రీ భాషిత పాఠశాల విద్యా ప్రమాణాలు,క్రమశిక్షణ, విలువలతో కూడిన బోధన అందించాలని అన్నారు.విద్యార్థులు కేవలం పాఠ్యపుస్త జ్ఞానం మాత్రమే కాకుండా అన్ని రంగాలలో మహోన్నతులుగా ఎదిగేట్టు తీర్చి దిద్దడం పాఠశాలలపై ఉంది అని తెలిపారు.నూతన విద్యాసంవత్సరంలో అధునాతన గ్రంథాలయం,సైన్స్ ప్రయోగశాలతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్న శ్రీ భాషిత పాఠశాల కరస్పాండెంట్ సుందర్ కు అభినందనలు తెలిపారు.అంతేకాకుండా అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ బస్వా రెడ్డి మాట్లాడుతూ..నాణ్యమైన విద్య ద్వారానే ఏదైనా సాధించవచ్చు అని శ్రీ భాషిత పాఠశాల బ్రోచర్ చూసిన తర్వాత విద్యార్థుల కోసం ఒక యాజమాన్యం పడే ఆత్రుత ఎంతో అభిందనీయమని ఆయన అన్నారు.పాఠశాల కరస్పాండెంట్ సుందర్ మాట్లాడుతూ..పాఠశాల బ్రోచర్ ముఖ్యాంశాలను వివరిస్తూ కొత్త విద్యా సంవత్సరం ప్రణాళికలు,ఆధునిక బోధన విధానాలు,డిజిటల్ లెర్నింగ్ సౌకర్యాలు,పాఠశాలలో ఉన్న వసతుల గురించి సుందర్ వివరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు,సిబ్బంది,పాఠశాల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.




# ఏం కక్కుర్తి రానాయనా శవం మీద బంగారాన్నికూడా వదలలే

**ప్రమాదం జరిగితే వారికి పండగే**

**ఘటనా స్థలంలోనే నిలువు దోపిడీ**

**శవాన్ని దోచుకున్న దొంగలు అరెస్టు**

**వివరాలు వెల్లడించిన పట్టణ సీఐ విజయ్ కుమార్**

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 21 : రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు ఎవరైనా బాధితులకు సహాయం చేస్తారు కానీ ఎప్పుడు జరుగుతుందా బాధితులను నిలువు దోపిడీ ఎలా చేద్దామా అనే ప్రణాళికలోనే ఉంటారు. ప్రమాదం బారినపడి అపస్మారక స్థితిలో ఉన్నా... మృతి చెందినా బాధితుల శరీరం మీద ఉన్న నగలు, నగదును దోచుకుని సొమ్ము చేసుకుంటున్న ఇద్దరిని షాద్ నగర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఇందుకు సంబంధించిన వివరాలు శనివారం పట్టణ సీఐ విజయ్ కుమార్ మీడియాకు వెల్లడించారు. ఈ నెల 17 వ తేదీ రాత్రి ఫరూఖ్ నగర్ మండలం రాయికల్ టోల్ ప్లాజా సమీపంలోని బూర్గుల ఎక్స్ రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో రంగారెడ్డి జిల్లా తుర్క యంజాల్ కు చెందిన పురుషోత్తం రెడ్డి సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. అయితే పురుషోత్తం రెడ్డి మృతదేహాన్ని ఇంటికి తీసుకెళ్లిన అతని తమ్ముడు విజయానంద రెడ్డి అన్న మృతదేహంపై ఉన్న బంగారు నగలు కనిపించక పోవడంతో షాద్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు లో బాగంగా నమ్మదగిన సమాచారం మేరకు నిందితులు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా హైవే పెట్రోల్- లో డ్రైవర్ గా పనిచేస్తున్న మహబూబ్ నగర్ జిల్లా




అడ్డాకుల మండలం శాఖాపూర్ గ్రామానికి చెందిన రవి కుమార్ గౌడ్, కార్మికుడిగా పనిచేస్తున్న ఫరూఖ్ నగర్ మండలంలోని బుర్గగడ్డ తండాకు చెందిన మూడవత్ లోకేశ్ ను అదుపు లోనికి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించారు. నిలుతుల నుండి అనుతురుల బంగారు గొలుసును స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించినట్లు పట్టణ సీఐ వెల్లడించారు. షాద్ నగర్ డీసీపీ సిహెచ్ శిరీష, ఎసిపి ఎస్ లక్ష్మి నారాయణ పర్యవేక్షణలో కె విజయ్ కుమార్, డిఐ ఎస్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కేసు క్రైమ్ డిఎస్ఐ జి శివ రెడ్డి సిబ్బంది రవీందర్, మోహన్, కర్ణాకర్, జాకీర్, రాజు కేసును ఛేదించడం లో కీలక పాత్ర పోషించినట్లు ఉన్నతాధికారుల ద్వారా వారికి తగిన రివార్డ్ లను అందించడం జరుగుతుందన్నారు

# క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాలి

**ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన సీఎం కప్ 2025-26 బాల్ బ్యాట్మెంటన్ స్టేట్ మీట్ ను లాంఛనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, నేటి శుభోదయ ::: స్టేట్ మీట్ లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనపరచాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో




శనివారం నిర్వహించిన సీఎం కప్ 2025-26 బాల్ బ్యాట్మెంటన్ స్టేట్ మీట్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం




జిల్లాలో బాల్ బ్యాడ్మింటన్ స్టేట్ మీట్ జరగడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. బాల్ బ్యాట్మెంటన్, ఆర్చరీ క్రీడలకు సంబంధించి జిల్లాలలో అత్యుత్తమ ప్రదర్శనలు కనబరిచిన క్రీడాకారులు నేడు ఖమ్మంలో రాష్ట్ర స్థాయి మీట్ లో పాల్గొంటున్నారని కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయి పోటీలలో మంచి ప్రదర్శన కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు చేరుకున్న క్రీడాకారులకు కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. క్రీడా స్ఫూర్తితో స్టేట్ మీట్ లో పాల్గొనాలని, గెలుపోటములు మన చేతులలో ఉండవని, మన చేతిలో ఉన్నంత వరకు ప్రయత్నం చేయాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీయడానికి సీఎం పోటీలు ప్రభుత్వం నిర్వహిస్తోందని అన్నారు. అద్భుత ప్రతిభ కనబరిచి ఖమ్మం కు పేరుతేవాలని మేయర్ తెలిపారు. అనంతరం రాష్ట్రస్థాయి అర్చరీ పోటీలలో విజేతలకు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మెడల్స్, సర్టిఫికేట్ లను ప్రధానం చేశారు. క్రీడా జెండాను ఎగురవేసి ప్రారంభ పోటీలలో క్రీడాకారులను పరిచయం చేసుకొని, వారితో కలిసి కాసేపు బాల్ బాడ్మింటన్ కలెక్టర్ ఆడారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి టి. సునీల్ రెడ్డి, బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రమణ, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పుట్ట శంకరయ్య, బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వి. సురేష్, కార్యదర్శి బి. శ్రీనివాస్,




ఫిజికల్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ రవి, ప్రియదర్శిని డిగ్రీ, పీజీ కళాశాల చైర్మన్ కె. నవీన్, బ్లూమింగ్ మిందాస్ డైరెక్టర్ అశోక్ రెడ్డి, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి క్రిస్టోఫర్, ఎస్ జిఎఫ్ కార్యదర్శి రామారావు, సంయుక్త కార్యదర్శి ఆదర్శ్, చిన్ని, క్రీడాకారులు భూక్యా ఉమ, ఉపేందర్, భూక్యా గోపి, శశికళ, బయ్య నవీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశ ద్రోహ శక్తులకు కాంగ్రెస్ అడ్డా

**రాహుల్ గాంధీ తీరు దేశానికే శాపం**

**అంతర్జాతీయ వేదికలపై భారత పరువు తీస్తున్న విపక్షం**

**ఖమ్మం అతిథి గృహం వద్ద కదం తొక్కిన కమలదళం**

ఖమ్మం, నేటి శుభోదయ ::: దేశ ప్రతిష్టను మంటగలుపుతూ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ తీరుపై ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ పురోగతికి ఆటంకం కలిగిస్తూ అంతర్జాతీయ వేదికలపై భారతదేశ పరువు తీయడమే ఏకైక లక్ష్యంగా రాహుల్ గాంధీ పనిచేస్తున్నారని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు.



శనివారం ఖమ్మం నగరంలోని రహదారులు భవనాల శాఖ అతిథి గృహం సమీపంలో చేపట్టిన రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహన కార్యక్రమంలో ఆయన పాల్గొని కాంగ్రెస్ నాయకుల వికృత చేష్టలపై నిప్పులు చెరిగారు. దేశాభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు మతిభ్రమించి ప్రవర్తిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. దశాబ్దాల పాటు దేశాన్ని కొల్లగొట్టిన కాంగ్రెస్ నాయకులకు ఇప్పుడు అధికారం లేకపోవడంతో మతిస్థిమితం కోల్పోయి వ్యవహరిస్తున్నారని నెల్లూరి



కోటేశ్వరరావు విమర్శించారు. ప్రపంచ దేశాల ముందు భారత్ ఒక బలమైన శక్తిగా ఎదుగుతున్న తరుణంలో ఆ అభివృద్ధిని అడ్డుకునేందుకు కాంగ్రెస్ దేశద్రోహ శక్తులతో చేతులు కలిపిందని ఆయన ఆరోపించారు. అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొన్న విదేశీ ప్రతినిధుల ముందు దిగజారుడు ప్రదర్శనలు చేయడం కాంగ్రెస్ నాయకుల సంస్కృతికి నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు. ఇలాంటి దివాలాకోరు చర్యలతో దేశ సార్వభౌమాధికారాన్ని కించపరిస్తే భవిష్యత్తులో దేశ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని తీవ్రంగా హెచ్చరించారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం దేశ ఉనికినే ప్రశ్నార్థకం చేసే స్థాయికి రాహుల్ గాంధీ దిగజారడం అత్యంత శోచనీయమని ఆయన పేర్కొన్నారు. దేశ అంతర్గత విషయాలను ప్రపంచ వేదికలపై రచ్చ చేస్తూ కాంగ్రెస్ నాయకులు దేశ ద్రోహులుగా మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విదేశీయుల ముందు భారతీయులు తలదించుకునేలా ప్రవర్తించినందుకు రాహుల్ గాంధీ తక్షణమే యావత్ దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దొడ్డి దారిన రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తే చూస్తూ ఊరుకునేది లేదని తేల్చి చెప్పారు. స్థానిక అతిథి గృహం వద్ద జరిగిన ఈ భారీ ఆందోళనలో ఖమ్మం నగరానికి చెందిన వందలాది మంది కాషాయ శ్రేణులు పాల్గొని కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ కుట్రలను బట్టబయలు చేస్తూ ఆ పార్టీకి వ్యతిరేకంగా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లిక అంజయ్య ,నకరికంటివీరభద్రం,ఆర్ వి ఎస్ యాదవ్ ,అనిత, కొనతం లక్ష్మీనారాయణ, జ్వాలా నరసింహారావు శాసనాలు సాయిరాం ,రుద్ర గాని మాధవ్ సుబ్బారావు ,నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఉమ్మడి జిల్లాలో హాల్ టికెట్ల

**టెన్షన్, టెన్షన్**

**అయోమయంలో విద్యార్థులు, తల్లిదండ్రులు**

**పరీక్షలు దగ్గరికి పడుతున్న వేళ**

**హాల్ టికెట్లకు ఫీజులకు ముడి పెడుతున్న**

**ప్రైవేట్ జూనియర్ కళాశాల తీరు**

**విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర మానసిక ఆందోళనకు గురి**

ఖమ్మం, హైదరాబాద్, నేటి శుభోదయ ::: ఫీజు బకాయిల పేరుతో తెలంగాణ రాష్ట్రంలో గల అన్ని జిల్లాల్లో ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలు విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఫీజులు చెల్లిస్తేనే హాల్ టికెట్లు ఇస్తామని యాజమాన్యాలు తెగేసి చెబుతుండటంతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర మానసిక ఆందోళన చెందుతున్నారు. హాల్‌టికెట్‌లను కాలేజీ లాగిన్‌లలో మాత్రమే ఓపెన్ అవుతుండడంతో కాలేజ్ ల యాజమాన్యాలు హాల్ టికెట్లు ఇచ్చేందుకు ఫీజులకు ముడిపెడుతున్నాయి. బోర్డు వెబ్ సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవడానికి అందుబాటులో ఉంచామని తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారులు చెబుతున్నప్పటికీ వాటిల్లో యాక్సిస్ చూపించడం లేదు. దీంతో తప్పనిసరి పరిస్థితులలో విద్యార్థుల తల్లిదండ్రులు కాలేజ్ ల యాజమాన్యాలను కలిసి త్వరలో చెల్లిస్తామని చెబుతున్నప్పటికీ వారు పట్టించుకోవడం లేదు. ఈ నెల 25వ తేదీన ఇంటర్ మొదటి సంవత్సరం, 26వ తేదీన రెండవ సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో హాల్ టికెట్ల కోసం ఓ వైపు విద్యార్థులకు, మరోవైపు వారి తల్లిదండ్రులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది.

### అటెండెన్స్ లేదంటూ

ఇంటరీ పరీక్షల సమీపిస్తున్న తరుణంలో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వీలైనంత ఎక్కువ దోపిడీ చేసేందుకు కొన్ని జూనియర్ కాలేజ్ లు ప్రయత్నాలు చేస్తున్నాయి . కాలేజ్ ఫీజుల చెల్లింపు మాత్రమే కాకుండా హాజరు శాతం తక్కువగా ఉందని, ఇందుకు కూడా ఫీజులు చెల్లించాలని జులుం చేస్తున్నాయి. ఇదేంటని ప్రశ్నించిన వారిని ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాయి . ఎట్టిపరిస్థితుల్లో ఫీజులన్నీ చెల్లించి నో ద్యూ సర్టిఫికెట్ సమర్పిస్తేనే హాల్ టికెట్ల జారీ ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రుల ఫోన్లకు మెసేజ్ లు సైతం పెడుతుండడం పరిస్థితికి అద్దం పడుతోంది . ఫీజుల కోసం హాల్‌టిక్కెట్‌లను నిలిపివేయడం చట్టవిరుద్ధమని కోర్టులు పేర్కొన్నప్పటికీ కాలేజ్ లు పట్టించుకోవడం లేదు. పరీక్షలకు సమయం తక్కువ ఉండడం, మరోమారు కోర్టును ఆశ్రయించడం ఖర్చుతో కూడుకున్నది కావడంతో కాలేజ్ ల డిమాండ్లకు తలొగ్గి అప్పుల కోసం పరుగులు పెడుతున్నారు.

### తప్పులు సరిచేసుకోవడం ఎలా

తెలంగాణలో ఇంటర్ హాల్ టికెట్లను బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ విడుదల చేసింది. అయితే విద్యార్థులకు ఆన్ లైన్ లో ఓపెన్ కాకుండా పోవడంతో వారు కాలేజ్ లను ఆశ్రయిస్తున్నారు. దీంతో వారు ఫీజులకు ముడిపెడుతున్నారు. ఒకవేళ హాల్ టికెట్లపై ఏమైనా తప్పులుంటే సరిదిద్దుకోవడానికి బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ అవకాశం ఇచ్చింది. ఈ మేరకు బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య మాట్లాడుతూ తప్పు, ఒప్పులు సరి చూసుకోవాలని విద్యార్థులకు సూచించారు.




తప్పులను కాలేజ్ ల ప్రిన్సిపాల్స్ దృష్టికి తీసుకువెళ్లి సవరించుకోవాలి. అయితే హాల్ టికెట్లే ఇవ్వకపోవడంతో తప్పులు చూసుకోవడం ఎలా అనేది అందరినీ ఆందోళనకు గురి చేస్తోంది. విద్యార్థులు నమోదు చేసుకున్న మొబైల్ నెంబర్ కు ఇంటర్ బోర్డు మెసేజ్ ద్వారా లింకును పంపి నేరుగా డౌన్ లోడ్ చేసుకోవచ్చని చెబుతున్నప్పటికీ ఇప్పటి వరకు అందుబాటులోకి రాలేదు.

### ఇంటర్ బోర్డు అధికారులు చర్యలు తీసుకోవాలి

ఫీజులతో సంబంధం లేకుండా కాలేజ్ ల యాజమాన్యాలు హాల్ టికెట్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని పలువురు తల్లిదండ్రులు ఇంటర్ బోర్డు అధికారులను డిమాండ్ చేస్తున్నారు. పరీక్షలు ముగిసి ఫలితాలు వెలువడి మెమో, టీసీ , స్టడీ , బోనఫైడ్ తదితర సర్టిఫికెట్లు ఇచ్చే సమయం లోగా ఫీజులు చెల్లిస్తామని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. తమ పిల్లల భవిష్యత్ దృష్ట్యా అధికారులు , కాలేజ్ యాజమాన్యాలు మానవతా దృక్పథంతో వ్యవహరించి హాల్ టికెట్లు ఇవ్వాలని వారు కోరుతున్నారు.

# పెన్షనర్ల బకాయిలు చెల్లించండి

## 23 నుండి పెన్షనర్ల దీక్షలు : ఎస్జిపిఏటి




ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు చెల్లించాల్సిన బకాయిలు సత్వరం చెల్లించాలని, రానున్న రాష్ట్ర బడ్జెట్ లో తగిన నిధులు కేటాయించటం ద్వారా పెన్షనర్ల వరుస మరణాలకు ముగింపు పలకాలని ఎస్జిపిఏటి నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. శనివారం కృషిభవన్ లో జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య అధ్యక్షతన జరిగిన ఎస్జిపిఏటి ముఖ్యకార్యకర్తల సమావేశంలో పెన్షనర్ల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లిప్త వైఖరి కారణంగా పెన్షనర్లు ఉద్యమించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం కార్యదర్శి విమేరిఏసుపాదం విమర్శించారు. జిల్లాకలెక్టర్ కార్యాలయం వద్దగల ధర్నాచౌక్ లో ఈనెల 23 నుండి 26 వరకు జరిగే పెన్షనర్ల రిలే నిరాహార దీక్షలు జయప్రదం చేయాలని పెన్షనర్లను జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య కోరారు. నగదు రహిత వైద్యం అందించాలని, పెండింగ్ డిఏలను మంజూరు చేసి పెన్షనర్లకు ఏకమొత్తంగా చెల్లించాలని, వెల్ నెస్ సెంటర్లలో వసతులు మెరుగుపరచి మెరుగైన సేవలు అందుబాటులోనికి తీసుకొని రావాలని,పిఆర్సిని సత్వరం ప్రకటించాలని, మార్కెట్ కమిటీలు మరియు గ్రంధాలయ సంస్థలలో పనిచేసిన పెన్షనర్లకు ట్రెజరీ ద్వారా పెన్షన్లు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం కోరుతున్నదని జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య తెలిపారు. సమావేశంలో గౌస్, నారాయణరావు, మైసయ్య, వెంకట్రామయ్య,సరోజిని ల మరణం పట్ల విచారం వ్యక్తం చేసి, సంతాపసూచకంగా మౌనం పాటించింది. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్, ఉపాధ్యక్షులు పెదమళ్ళసత్యనారాయణ, ఊడుగు వెంకటేశ్వర్లు, జల్లా వెంకటేశ్వర్లు, తాడి అంజలి సీనియర్ పెన్షనర్లు దుగ్గినేని శ్రీనివాసరావు, కల్వకుంట్ల హనుమంతరావు, జిల్లా నాయకులు రాధాకృష్ణ మూర్తి, ప్రసాదరావు, మధుకర్ రెడ్డి,సుధాకర్,కంచుమర్తి పుల్లయ్య, హుస్సేన్, నాగరాజు, వెంకట్రామనర్సయ్య, కృష్ణయ్య, చీదిరాలవెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం నుండి యధావిధిగా పోలీస్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ: పోలీస్ కమీషనర్ వెల్లడి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 21 నేటి శుభోదయ: నిజామాబాద్ జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా తేదీ:23-2-2026 సోమవారం నాడు యధావిధముగా పోలీస్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలియజేశారు.కావున ప్రజలు తమకు గల సమస్యలను పోలీస్ ప్రజావాణి కార్యక్రమంలో సద్వినియోగం చేసుకోగలరు.

# ఆధైర్య పడవద్దు

## మీ కష్టాల్లో అండగా ఉంటా

## పలువురు టీడీపీ కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



కొత్త చెరువు, నేటి శుభోదయ ::: మీ కష్టాల్లో టీడీపీ తో పాటు పల్లె కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. కొత్త చెరువు లో టీడీపీ మహిళా నాయకురాలు రాధమ్మ కుమారుడికి ఇటీవల వివాహం జరగడంతో ఆమె నివాసానికి వెళ్లి పెళ్లి కుమారుడు ఆంజనేయులు ,పెళ్లి కుమార్తె నవ్య సాయి నూతన వధూవరులను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆశీర్వదించారు. అసెంబ్లీ సమావేశాలు ఉండడంతో వివాహానికి రాలేకపోయామనీ గుర్తు చేశారు . టీడీపీ అభివృద్ధికి టిడిపి మహిళా నాయకురాలు రాధమ్మ ఆమె భర్త బాబు కష్టపడి పనిచేసే కార్యకర్తలు అని కొనియాడారు. ఈ కష్టం వచ్చినా ఆ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ పల్లె కుటుంబం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అదేవిధంగా కొత్త చెరువులో వెంకట గారి పల్లి చెందిన ప్రసాద్ సతీమణి జ్యోతి అనారోగ్యంతో బాధపడుతూ మంచంపై విశ్రాంతి తీసుకుంటున్న ఆమెను మాజీ మంత్రి



డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. మన తండ్రి శ్రీనివాసులను పరామర్శించి జ్యోతి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు పొంది త్వరగా కోలుకొని ఆరోగ్య జీవితం గడపాలని ఆకాంక్షించారు. అదేవిధంగా బీసీ కాలనీలో టిడిపి కార్యకర్త గూడా శ్రీనివాసులు సతీమణి కళావతి కిడ్నీ సమస్యతో బాధపడుతూ మంచంపై విశ్రాంతి తీసుకుంటున్న ఆమెను మాజీ మంత్రి డాక్టర్ రఘునాథ రెడ్డి పరామర్శించారు. వైద్యుల సలహా మేరకు మందులు వాడి త్వరగా కోలుకోవాలని సూచించారు. మీ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మాజీ మంత్రి భరోసా ఇచ్చారు. అధైర్య పడవద్దని అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు చెందిన టిడిపి నాయకులు వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వలిపి శ్రీనివాసులు ,సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు, కాళహస్తి ఆలయ పాలకవర్గ సభ్యుడు మాజీ జెడ్పిటిసి లక్ష్మీనారాయణ , రిటైర్డ్ ఉపాధ్యాయులు సహకార సొసైటీ అధ్యక్షులు నాగేంద్రప్రసాద్, అంబులెన్స్ రమేష్ కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ కొత్తచెరువు మండల కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సారపాక జమాయిల్ కర్ర కాంట్రాక్టర్ల ధన దాహానికి నిండుప్రాణం బలి



భద్రాద్రి కొత్తగూడెం, నేటి శుభోదయ ::: నిలువునా ప్రాణాలు కోల్పోయిన కర్ర కూలీ,ఆదివాసి కోయ బిడ్డల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న జామాయిల్ కర్ర కాంట్రాక్టర్లు. కూలీలకు సేఫ్టీ గాలికి వదిలేసి,కనీసం ఇన్సూరెన్స్ లు కూడా చూపించకుండా కోయబిడ్డల కుటుంబాలను రోడ్డుకు ఈడుస్తున్న కర్ర కాంట్రాక్టర్లు. చతిస్గడ్ రాష్ట్రానికి చెందిన ఆదివాసి గిరిజనులను కూలికి జామాయిల్ కర్ర నరకటానికి తీసుకువచ్చి వారికి సరైన సదుపాయాలు కలిపంచకుండా ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు ఐటీసీకి జామాయిల్ కర్ర సప్లై చేసే కాంట్రాక్టర్లు. ఇల్లందులో జామాయిల్ కర్ర నరకడానికి వెళ్ళినా చతిస్గడ్ రాష్ట్రానికి చెందిన గిరిజన యువకుడు కరెంట్ హై టెన్షన్ వైరు తగిలి మృతి చెందారు. ఆ మృతి చెందిన వ్యక్తికి నాకు ఎటువంటి సంబంధం లేదు మాకు ఎటువంటి అగ్రిమెంట్ లేదు అని బెదిరిస్తున్న సారపాకకు చెందిన ఐటీసీకి జామాయిల్ సప్లై చేసే ఓ కాంట్రాక్టర్. ఆ జామాయిల్ కాంట్రాక్టర్ అతని మృతి చెందిన వ్యక్తికి సంబంధం లేదు అని ఓ నియోజకవర్గ అధికార పార్టీకి చెందిన నాయకులతో ఫోన్ చేయించి తప్పించుకుంటున్నట్లు సమాచారం ఆలస్యం గా వెలుగు లోకి వచ్చింది. ఆదివాసి గిరిజనుల ప్రాణాలంటే లెక్క లేదా, ఓ ఆదివాసీ నాయకు డైయుండి ఆదివాసీలకు అన్యాయం చేస్తారా అంటూ ప్రశ్నిస్తున్న కొందరు గిరిజన సంఘాల నాయకులు. ఇంకా పూర్తి వివరాలతో మరో కథనంతో మీ ముందుకు వస్తాం.

# నిజామాబాదు లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించిన పోలీస్ కమీషనర్

## సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మరాదు ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణంలో పండుగలను నిర్వహించుకోవాలని పిలుపు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 21 నేటి శుభోదయ: శనివారం నిజామాబాదు పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాదు,ఆర్మూర్,బోధన్ డివిజన్ ల పరిధిలోని అన్నీ



మతాలపెద్దలతో శాంతి కమిటీ సమావేశం పోలీస్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్ లో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.నిజామాబాద్ జిల్లాలో ఇప్పుడు రాబోయేటటువంటి ఉగాది,హోలీ,రంజాన్ మాసలను దృష్టిలో పెట్టుకొని ఈ శాంతి కమిటీ సమావేశం నిర్వహించడం జరుగుతుంది




అని,అన్నీ మతాల పండుగలను ప్రతీ ఒక్కరూ శాంతి యుతంగా నిర్వహించుకోవాలని తెలిపారు.రంజాన్ మాసం ప్రారంభం కావడంతో శాంతి భద్రతల పరిరక్షణ కోసం హిందూ,ముస్లిం మత పెద్దలు,ఇతర సామాజిక ప్రతినిధులతో నిజామాబాద్ జిల్లా గంగా-జమునా తెహజీబ్‌కు ప్రతీక అని,అన్ని మతాల వారు సోదరభావంతో ఉండాలని కోరారు.పవిత్ర రంజాన్ మాసంలో మసీదుల వద్ద ప్రార్థనల సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన భద్రత,ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని,పుకార్లను నమ్మవద్దని సూచించారు.ఈ పండుగ వేళ అందరూ శాంతియుతంగా సహకరించాలని కోరారు.ఎవరికి ఎలాంటి సమస్య వచ్చిన సంబంధిత పోలీస్ స్టేషన్ వారిని సంప్రదించాలని లేదా డయల్ 100 ను సద్వినియోగపరచుకోవాలని తెలిపారు.ఈ శాంతి కమిటీ సమావేశంలో పాల్గొన్న మత పెద్దల మాటను మీ కాలనీలలో ఉండే ప్రజలు వింటారు కావున మీరు తెలిపే ప్రతి విషయము సమ్మమానంగా ఉండే విధంగా తెలియజేయాలని తెలిపారు. నిజామాబాద్‌లో శాంతిభద్రతల కోసం తీసుకుంటున్న ఇతర చర్యల గురించి ప్రజలందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ(అడ్మిన్) జి.బస్వా రెడ్డి,నిజామాబాదు, ఆర్మూర్, బోధన్,ట్రాఫిక్ ఏసిపిలు ప్రకాష్,శ్రీనివాస్,వెంకట్ రెడ్డి,మస్తాన్ అలీ,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం,సిఐలు,జిల్లా లోని అన్ని మతాల మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ఉంటాం

## ఆదాయం పెంచి ఆనందం పంచుతాం

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

## మండలానికి ఒక స్వచ్ఛ రథం ఏర్పాటు

## వారానికి ఒకసారి గ్రామానికి స్వచ్ఛ రథం వస్తుంది

## పాత వస్తువులు ఇస్తే బదులుగా నిత్యావసరాలు ఇస్తారు

## స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు




అమరావతి, నేటి శుభోదయ ::: (మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ" ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: గ్రామీణ ప్రాంతాల్లో మార్చి 31 నాటికి వంద శాతం ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరించే బాధ్యత ప్రభుత్వానిదని సీఎం చంద్రబాబు తెలిపారు. మండలానికి ఒక స్వచ్ఛరథం ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. అలాగే వారానికి ఒకసారి గ్రామానికి స్వచ్ఛరథం వస్తుందని చెప్పారు. స్వచ్ఛ రథం వచ్చినప్పుడు పాత వస్తువులు ఇస్తే బదులుగా నిత్యావసరాలు ఇస్తారన్నారు. దీంతో పరిసరాల పరిశుభ్రతతోపాటు ప్రజలకు ఆదాయం వస్తుందని స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా వినుకొండలో నిర్వహించిన 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. స్వచ్ఛరథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలను అందజేశారు. ప్రజావేదిక వద్ద స్టాళ్లను పరిశీలించారు. "వినుకొండలో పీహెచ్‌సీని వందపడకల ఆస్పత్రిగా మారుస్తున్నాం డయాలసిస్, ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేస్తాం. వినుకొండలో పచ్చదనం పెంచేందుకు నిధులు కేటాయిస్తాం. పశువైద్య కళాశాల, అగ్రికల్చరల్ కాలేజ్ ఏర్పాటు చేస్తాం. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని 2025 జనవరిలో ప్రారంభించాను. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమాలు సాగుతున్నాయి. పచ్చదనం- పరిశుభ్రత, నీరు-మీరుతో ప్రజల వద్దకు వస్తున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటాం. నేను సీఎంగా వచ్చేనాటికి 108 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. దానిని క్రమంగా తొలగిస్తున్నాం. వర్షాలు పడినప్పుడు భూ జలాలు కలుషితమయ్యే పరిస్థితి ఏర్పడింది. కలుషిత నీళ్లు తాగితే డయేరియా వంటి అనేక సమస్యలు వస్తాయి. ప్రజలకు స్వచ్ఛమైన నీరు ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టాం" అని చంద్రబాబు తెలిపారు. ఎక్కడ ఉన్నా కార్యక్రమానికి హాజరవుతున్నా : "ప్రతి నెల మూడో శనివారం ఎక్కడ ఉన్నా కార్యక్రమానికి హాజరవుతున్నా. మున్సిపాలిటీల్లో ఇంటింటికి వెళ్లి చెత్తను వంద శాతం సేకరిస్తున్నారు. మార్చి 31 నాటికి గ్రామీణ ప్రాంతాల్లోనూ చెత్త సేకరించే బాధ్యత ప్రభుత్వానిది. రాబోయే రోజుల్లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అనేక మార్పులు తీసుకొస్తుంది. ఇప్పటికే 'సూపర్ సిక్స్' హిట్ అయ్యింది. 'పేదల సేవలో' కార్యక్రమం కింద మొదటి తేదీనే ఇంటింటికి వస్తున్నాం. ఎంతమంది పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం కింద డబ్బులు ఇస్తున్నాం. ప్రతి ఎకరాకు నీళ్లిస్తున్నాం. గిట్టుబాటు వచ్చే పంటలు వేయిస్తున్నాం. రైతులకు టెక్నాలజీ అలవాటు చేస్తున్నాం. అగ్రికల్చర్ నిపుణులను అందుబాటులో ఉంచుతున్నాం. రైతులు సైతం టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్నారు. మైక్రో ఇరిగేషన్, బిందుసేద్యం తదితర కార్యక్రమాలను నేనే ప్రారంభించా. వారసత్వంగా వచ్చే పంటలే పండిస్తే ఆదాయం లేకుండా ఇబ్బందులు వస్తున్నాయి. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తయారు చేస్తున్నాం. ప్రతి ఒక్కరికీ అన్నం పెట్టాలన్న ఉద్దేశంతో రూ.5కే భోజనం పెడుతున్నాం. మెరుగైన జీవన ప్రమాణాల కోసం పీ4 కార్యక్రమం తీసుకొచ్చాం. ఆదాయం పెంచే మార్గాలను నేర్పించి వారిని ఆదుకుంటున్నాం" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు. "రైతులంతా టెక్నాలజీ అందిపుచ్చుకుంటున్నారు. మైక్రో ఇరిగేషన్, బిందుసేద్యాన్ని నేనే ప్రారంభించా. వారసత్వ పంటల వల్ల ఆదాయం తగ్గిపోయి ఇబ్బందులు వస్తున్నాయి. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తయారుచేస్తున్నాం. ప్రతి ఒక్కరికీ అన్నం పెట్టాలనే ఉద్దేశంతోనే రూ.5కు భోజనం ప్రారంభించాం. స్త్రీ శక్తి కింద మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాం. సంక్షేమ కార్యక్రమాలతో పేదలకు అండగా ఉంటున్నాం.పేదల ఆదాయం పెంచి వారి జీవితాల్లో ఆనందం పంచుతాం. మెరుగైన జీవన ప్రమాణాల కోసం పీ4 కార్యక్రమం తెచ్చాం. ఆదాయం పెంచే మార్గాలను నేర్పించి వారిని ఆదుకుంటున్నాం." "కొత్త విషయాలు నేర్చుకునేందుకు ముందుంటా. ఆదాయానికి చిరునామాగా మన



రాష్ట్రం ఉండాలి. దేశానికి, రాష్ట్రానికి ఎవరు మంచి చేస్తున్నారనేది ప్రజలు గమనించాలి. దిల్లీలో జరిగిన ఏఐ సమిట్‌కు కాంగ్రెస్ వాళ్లు ఆటంకం కలిగించారు. నిన్న దిల్లీలో కాంగ్రెస్ కార్యకర్తల వైఖరి చూసి చాలా బాధపడ్డా. దేశానికి ఎంతో మేలు చేసే కార్యక్రమాలకు అండగా నిలవాలి" అని చంద్రబాబు అన్నారు. మీ పొలాల వద్దకు సాంకేతికత : "ప్రపంచంలో ఉన్న సాంకేతికతను మీ పొలాల వద్దకు తీసుకొస్తున్నాం. దిల్లీలో జరిగిన ఏఐ సదస్సులో 60 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. దేశానికి, రాష్ట్రానికి ఎవరు మంచి చేస్తున్నారనేది ప్రజలు గమనించాలి. అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నాం. ప్రజలకు మేలు చేసేందుకే ప్రతి క్షణం ఆలోచిస్తున్నాం. కూటమి ప్రభుత్వం వచ్చాక వచ్చిన మార్పులు గమనించాలి. రోడ్లపై గుంతలు పూడుస్తున్నాం, కొత్తవి వేస్తున్నాం. ఏడుకొండలవాడికి అపచారం చేసే స్థాయికి వచ్చారు. ఇప్పుడు మళ్లీ ప్రతిచోటా ప్రజలను రెచ్చగొడుతున్నారు. డ్రగ్స్ మత్తులో ఆడబిడ్డల జోలికొస్తే వారికదే చివరిరోజు అవుతుంది. నేను జైలుకు వెళ్లాల్సి వస్తుందని కలలో కూడా అనుకోలేదు. రాష్ట్రాన్ని, ప్రజలను కాపాడేందుకే జైలుకు వెళ్లా. నేరగాళ్లను రాజకీయాలకు దూరంగా ఉంచాలి. వేంకటేశ్వరస్వామి ఫొటోలను మండలికి తీసుకెళ్లారంటే ఏమనాలి? రాష్ట్రంలో పెనుమార్పులు తెచ్చేందుకు కృషి చేస్తున్నా. మన యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని అనుకుంటున్నా. ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలని భావిస్తున్నా" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

# అభాగ్యులకు అండగా "అభినవ కెరటం"

## అనాధలకు ఆసరాగా సేవా కార్యక్రమాలు

## ఆపద అంటే నేనున్నా అంటున్న ఏ.వి.పి.సేవాసంస్థ

## విద్యతో అసాధ్యాన్ని సుసాధ్యం అని చేసి చూపించిన యువకుడు

ఖమ్మం,తల్లాడ, నేటి శుభోదయ ::: ఈ జీవన పోరాటంలో మెతుకు కొరకు ఆరాటం,ఆకలితో పోరాటం,రోగాలతో జీవితమే చెలగాటం గా మారిన ఎందరో పేదలకు అండగా నేనున్నానంటూ



తన వంతు సహాయ కార్యక్రమాలు చేయడమే కాకుండా,గ్రామంలోని మరెందరో నిరుపేదల కుటుంబాల పాలిట ఆశా జ్యోతిలా,అభినవ కెరటంలా మారిన ఎక్కిరాల బజారు అనే యువకుడి జీవిత గాధ పై " నేటి శుభోదయ " స్పెషల్ స్టోరీ. తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామంలో ఎక్కిరాల ప్రసాద్,వెంకట నరసమ్మ దంపతుల కుమారుడు ఎక్కిరాల బజార్.ఆరు నెలల ప్రాయంలో అమ్మని కోల్పోవడమే కాకుండా పసిప్రాయంలో తన ఆలనా పాలనా చూసుకున్న




నాయనమ్మతో సహా తండ్రి ని సైతం ఐదేళ్ల వయస్సులోనే కోల్పోతే తన ఆకలి మంటలే ఆశీర్వాదాలుగా మారి ఆర్.సి.యం చర్చి సభ్యులు అక్కున చేర్చుకొని పెద్దకోరుకోండి గ్రామంలో ఓనమాలు నేర్పింది. జేబులో చిల్లు గవ్వలేని ఆ రోజుల్లో హాస్టల్లో తింటూ,ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తూ సెలవు దినాలలో కాలినడకతో వైరా నుండి స్వగ్రామానికి చేరుకుంటూ పదవ తరగతి పూర్తి చేసిన చరిత్ర అతనిది.రోమన్ కాథలిక్ మిషనరీ,కొంతమంది గ్రామస్తుల సహకారంతో రుద్రంపూర్ లో పాలిటెక్నిక్,జేఎన్టీయూ లో సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి,ఉద్యోగ వేట సమయంలో 40 రోజులపాటు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో అరటి పండ్లతో కడుపు నింపుకున్న కన్నీటి గాధ అతనిది.చిన్న వయసులోనే పగవాడికి సైతం రాకూడని కష్టాలను అనుభవించి,కృషి ఉంటే మనుషులు ఋషులు అవుతారు అనే గేయాన్ని తన నిజ జీవితంలా మార్చుకొని ఆర్థికంగా ఉన్నత శిఖరాలకు చేరుకొని,ఆపద సమయంలో తాను అనుభవించిన వేదన, తన కుటుంబ నేపథ్యం సామాజిక పరిస్థితులు చూసి చలించిన ఆయన తనలా మరొకరు బాధపడకూడదు అనే దృఢ సంకల్పంతో.. సొంత లాభం కొంత మానుకొని పొరుగు వానికి సాయపడవోయ్ అన్న గురుజాడ కవితను తన ఆచరణలో చూపిస్తూ



ఎందరో అభాగ్యుల జీవితంలో వెలుగులో నింపుతున్నాడు బజార్ అనే యువకుడు.తన తల్లిదండ్రుల పేరు మీద ఏ.వి.పి ఇన్ఫ్రా కన్స్ట్రక్షన్ స్థాపించి దాని ద్వారా అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రులలో వైద్యం చేయించుకోవడానికి భయపడుతున్న ఎందరో పేదలకు ఆర్థిక సహాయం చేస్తున్నాడు. కరోనాకాలంలో ఎన్నో నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందించాడు.గ్రామంలోని శ్రీ వెంకట చలపతి దేవస్థానం ఆలయ అభివృద్ధికి,శ్రీ హరిహర సుత అయ్యప్ప దేవాలయానికి, రామాలయానికే కాకుండా నూతన ఆర్సీఎం చర్చి నిర్మాణానికి రెండు లక్షల రూపాయలను విరాళంగా ఇచ్చాడు.ముస్లింలకు పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసి సర్వ మతాలు తనకు సమానం అని చాటి చెప్పాడు. క్రీడల్లో నైపుణ్యం చూపెడుతున్న క్రీడాకారులను గుర్తించి క్రీడా సామాగ్రితో పాటు, టీ షర్టులను అందజేశాడు. కుటుంబ సభ్యులంతా అనారోగ్యాలతో బాధపడుతూ పూట గడవడమే కష్టంగా ఉన్న ఈలప్రోలు నరసింహారావు కుటుంబానికి ఆర్థిక సాయం చేసి నేనున్నానంటూ భరోసాను కల్పించాడు.ఆర్థిక సమస్యలతో సతమతమవుతూ తనని ఆశ్రయించిన మరెందరికో తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ అసాధ్యం అనుకున్నది సుసాధ్యం అని తన విద్య తో చేసి చూపించి ఎందరో విద్యార్థులకు ఆదర్శప్రాయంగా మారాడు.ఖాళీ కడుపుతో ఊరు వదిలి వెళ్లి ఉన్నత చదువులు చదివి నేడు అదే ఊరులోని ఎందరో నిరుపేదలు కడుపు నింపుతున్న ఎక్కిరాల బజార్ పలువురు నోట శభాష్ అనిపించుకున్నాడు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక




# నేడు ట్విన్స్ డే





ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మానికి చెందిన పూనాటి మనోజ్, శ్రీ హార్ష్య దంపతుల కవలలు అలోక్, అయాన్, పదేళ్ల వయసున్న వీరు ఒకే రూపం తో, ఒకే అభిరుచితో ఉండటం విశేషం. 5వ తరగతి చదుతున్నారు. ఐక్యూ లోను చురుకుగా ఉంటారు. ఇద్దరికీ ఒకే తరహా దుస్తులు, అట వస్తువులు కొనాలసిందే, వీరే అదృష్టం అంటూ ఆనందం వ్యక్తం చేస్తుంటారు ఈ కవలల తల్లి దండ్రులు.

## నూతన వధూవరులకు ఆశీస్సులు అందజేసిన ఎం పి వద్దిరాజు రవిచంద్ర



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు సిద్ధార్థ్-వైష్ణవిలను ఆశీర్వదించారు.మేరెడ్డి గౌతమ్ రెడ్డి - అరవింద దంపతుల కుమార్తె వైష్ణవి పెళ్లి సిర్గాపూర్ వెంకట రమణారెడ్డి-లక్ష్మీ దంపతుల కుమారుడు సిద్ధార్థ్ తో జన్వాడలోని కే కన్వెన్షన్ హాలులో శనివారం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు శ్రీనివాస్ రెడ్డితో కలిసి హాజరై అక్షింతలు వేసి,పుష్పగుచ్ఛమిచ్చి నూతన వధూవరులు సిద్ధార్థ్-వైష్ణవిలకు ఆశీస్సులు అందజేశారు.వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## కే ఎం డి సి లో ముగిసిన ప్రాంగణ నియామక శిక్షణ కార్యక్రమం





ఖమ్మం , నేటి శుభోదయ ::: ఖమ్మంలో గల స్థానిక కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల సెమినార్ హాల్ నందు ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ సెల్ వారి ఆధ్వర్యంలో తృతీయ సంవత్సర విద్యార్థులకు గత ఆరు రోజులుగా నిర్వహిస్తున్న క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాం శనివారం ముగిసింది . ఈ యొక్క ట్రైనింగ్ కార్యక్రమానికి ట్రైనర్ గా శరణ్య రామ్ నంబుల, మార్క్ విచ్చేసి విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్, బాడీ లాంగ్వేజ్ , రెస్యూమ్ ప్రిపరేషన్ ఇంటర్వ్యూ కి కావలసిన స్కిల్స్, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించటానికి కావలసిన నైపుణ్యాలను వివరించడం జరిగింది. ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ వలన విద్యార్థులు తొందరగా ఉద్యోగం సాధించడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. కె.వి.రమణారావు మాట్లాడుతూ ఈ కార్యక్ర...




## మాతృభాష మాధుర్యం వర్ణింప నలవి కానిది

( 'విజ్ఞాన్' లో మాతృభాషా దినోత్సవం )





ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: ప్రపంచ ప్రజలందరూ వారి వారి మాతృభాషా గౌరవాన్ని , ఔన్నత్యాన్ని గుర్తుచేసుకొని వాటిని అభివృద్ధి పరుచుకొనుటకుగాను ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 21న అందరం 'అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం' జరుపుకుంటామని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ పేర్కొన్నారు. ఇల్లెందులో గల విజ్ఞాన్ విద్యాసంస్థ ఏర్పాటు చేసిన 'మాతృభాషా దినోత్సవ' ప్రత్యేక కార్యక్రమ సదస్సులో ఆయన మాట్లాడుతూ మన మాతృభాష 'తెలుగు' కు గల అక్షరాల ప్రత్యేక గుణం వల్ల 'నికోలో కొంటి' అనే యాత్రికుడు దీనిని 'ఇటాలియన్ ఆఫ్ ఈస్ట్' అని పిలిచారని గుర్తుచేస్తూ నన్నయ, తిక్కన, ఎర్రన్న వంటి కవుల నుండి నేటి ఆధునిక శ్రీ శ్రీ, దాశరధి లాంటి గొప్ప కవులు మన మాతృభాషను సుసంపన్నం చేసి చరితార్థులయ్యారని పేర్కొన్నారు. ఎంతో ఘనచరి...

## మాతృభాష దినోత్సవం పై అవగాహన



ఖమ్మం, నేటి శుభోదయ ::: శనివారం అన్నవరం గ్రామంలో విద్యార్థులకు స్థానిక చిత్రకారిణి శిల్ప మాతృభాష దినోత్సవం పై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా తనే బొమ్మగేసి మాతృభాష గొప్పతనం, దాని అవశ్యకత గురించి వివరిస్తూ దేశభాషలందు తెలుగు లెస్స అని మన తెలుగు భాషను పొగుడుతున్నారని వివరించారు.స్వతహాగా చిత్రకారిణి అయిన శిల్ప స్థానిక విద్యార్థులకు ఉచితంగా చిత్రాలు గీయడం నేర్పిస్తున్నారు. అలాగే సత్యసాయి ఆర్గనైజేషన్ లో బాలవికాస్ టీచర్ గా పనిచేస్తూ విద్యార్థులకు మానవతా విలువలతో కూడిన విద్య అంశాలను బోధిస్తున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, స్థానికులు ఆమెను అభినందించారు.



## కారేపల్లి ప్రాథమిక పాఠశాల విద్యర్థులకు జనసేన ఆధ్వర్యంలో విద్య సామగ్రి పంపిణీ



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మున్సిపాలిటీ (నేటిశుభోదయ)ఫిబ్రవరి 21. : భీంగల్ మండలంలోని కారేపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉచితంగా పుస్తకాలు మరియు పెన్నులు పంపిణీ చేశారు. జనసేన పార్టీ సామాజిక బాధ్యతలో భాగంగా, పేద విద్యార్థులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పార్టీ ప్రతినిధులు తెలిపారు. ?ఈ సందర్భంగా భీంగల్ జనసేన కోఆర్డినేటర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరలను అధిరోహించాలని ఆకాంక్షించారు. రేపటి తరనికి నాణ్యమైన విద్యను అందించడమే జనసేనాని ఆశయమని, దానికి అనుగుణంగానే ఈ సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. ఆయన ప్రసంగం విద్యార్థులను మరియు తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకుంది. ?ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు దామా నవీన్, రామావత్ తిరుపతి, గుగులోత్ ఓం శ్రీనివాస్, అనిల్, కారేపల్లి గ్రామస్థులు ప్రేమ్, రామ్, పరమేష్, సురేష్, నాగరాజు మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కే యం డి సి లో ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మంలో గల స్థానిక కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల కాళోజి నారాయణరావు సెమినార్ హాల్ నందు శనివారం తెలుగు విభాగం మరియు అంతర్గత నాణ్యత హామీ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రచయిత, సామాజిక కార్యకర్త మన కళాశాల పూర్వ విద్యార్థి వనజీవి రామయ్య పుస్తక రచయిత నరేష్ మాట్లాడుతూ మాతృభాషను గౌరవించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని తెలిపారు అలాగే ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని అందుకోసం మొక్కలను నాటి పెంచాలని విజ్ఞప్తి చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. కె.వి.రమణారావు మాట్లాడుతూ మాతృభాష ఏదైనా అది మన తల్లితో సమానం, మనం తల్లిని ఎంత గౌరవం ఇస్తామో మన మాతృభాష కూడా అంతే గౌరవించాలి .అది తెలుగు కావచ్చు, ఆంగ్లం కావచ్చు, హిందీ కావచ్చు ఎవరి భాష వారికి గొప్పది. మాతృభాషను నేర్చుకోవడం, పరిపాలించడం, ప్రోత్సహించడం చాలా అవసరం. మాతృభాష నేర్చుకోవడం వల్ల పిల్లల భావాలకు ఆలోచనలకు ఆకృతి వస్తుంది. మాతృభాషలో విద్య పనితీరు, వ్యక్తిత్వ వికాసం పై ప్రభావం చూపుతుందని తెలియజేశారు. కావున అందరూ మాతృభాషను గౌరవించాలని తెలిపారు. అలాగే కళాశాల వైస్ ప్రిన్సిపాల్, తెలుగు విభాగాధిపతి అయిన డాక్టర్ సి.హెచ్.ఆంజనేయులు మాట్లాడుతూ మాతృభాషను తక్కువ చేసి చూడవద్దని మనం తెలుగు భాష తక్కువ అని అనుకోకూడదు. తెలుగు భాషకు చాలా చరిత్ర ఉన్నది తెలుగు భాష సంస్కృతం నుండి ఆవిర్భవించింది. కావున అందరూ మాతృభాషను గౌరవించాలని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల తెలుగు విభాగం అధ్యాపకురాలు డాక్టర్. ఎస్. స్పందన మాట్లాడుతూ మాతృభాషను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని తెలియజేశారు ప్రపంచంలోనే మన తెలుగు భాష కు గొప్ప చరిత్ర ఉందని తెలిపారు.పర భాషలను గౌరవించడమే తెలుగు భాష గొప్పతనం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, ఐ క్యుఎ సి కో ఆర్డినేటర్ అజయ్ కుమార్ చైతన్య,అధ్యాపకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యధావిధిగా ప్రజావాణి -కలెక్టర్ ప్రతీక్ జైన్



21ఫిబ్రవరి **(నేటి శుభోదయ):** వికారాబాద్ జిల్లాలో 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో తాత్కాలికంగా నిలిపివేసిన 'ప్రజావాణి' కార్యక్రమంను తిరిగి ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ తెలిపారు. ఈ నెల 23వ తేదీ సోమవారం నుంచి కార్యక్రమం యధాతథంగా కొనసాగుతుందని ఆయన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలు, వినతులు మరియు అభ్యర్థనలకు సంబంధించిన దరఖాస్తులను తీసుకువచ్చి కార్యక్రమంలో సమర్పించవచ్చని సూచించారు. ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే వేదికగా ప్రజావాణి పనిచేస్తుందని, అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

## కన్నుల పండుగగా ఫస్ట్ స్టెప్ ఇంటర్నేషనల్ ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవం

### ఆడి పాడిన చిన్నారులు



మణికొండ, ఫిబ్రవరి 21 ( నేటి శుభోదయ ప్రతినిధి) : పుప్పాలగూడలోని ఫస్ట్ స్టెప్ ఇంటర్నేషనల్ ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు శనివారం సాయంత్రం ఘనంగా జరిగాయి. స్థానిక మదుర బ్యాంకెట్ హాల్లో జరిగిన యాన్యువల్ డే సెలబ్రేషన్స్ లో పాఠశాల చిన్నారులు ఆడి పాడారు. ప్రిన్సిపాల్ కె సబిత దగ్గరుండి కార్యక్రమాలను నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా చిన్నారులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి మెడల్స్ బహూకరించారు. పీ పీ 2 పూర్తి చేసిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సెర్మనీ నిర్వహించి సర్టిఫికెట్ లు అందచేశారు.

**ప్రాథమిక విద్య ముఖ్యమైనది : ఈ జీ ఎస్ కిడ్స్ స్కూల్ నిర్వాహకులు బెంజిమెన్ పాల్, ఎస్తేర్ పాల్**




చిన్నారులకు ప్రాథమిక విద్య చాలా ముఖ్యమైనదని నాగారం లోని ఈజీఎస్ కిడ్స్ స్కూల్ నిర్వాహకులు బెంజిమెన్ పాల్, ఎస్తేరు పాల్ లు అన్నారు చిన్నప్పుడు వారు నేర్చుకున్న చదువు పెద్దగైన తరువాత కూడా గుర్తిండి పోతుందన్నారు. చిన్నప్పటి నుంచే ప్రాక్టికల్ విద్యాబోధన మంచిదన్నారు.

**ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే ఉద్దేశంతో పాఠశాల స్థాపించాం : డైరెక్టర్ డి శాంతి రాజ్ :**



మేం చదువుకునే రోజులలో సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడ్డాం. పోటీ ప్రపంచంలో చిన్నారులకు ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే ఉద్దేశంతో ఫస్ట్ స్టెప్ ఇంటర్నేషనల్ ప్రైమరీ స్కూల్లో పుప్పాలగూడ ప్రాంతంలో స్నేహితులతో కలిసి స్థాపించడం జరిగింది విద్యార్థులను ఉత్తమ పోదులుగా తీర్చిదిద్ది నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాము. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బి రవీందర్, పాఠశాల నిర్వాహకుల కుటుంబ సభ్యులు బత్తుల షాలిని డేవిడ్ రాజు, పమ్మి రాజు , నళిని, ఉపాధ్యాయులు ఏ శ్వేత, జి అర్పణ , లక్ష్మీశ్రీ ప్రభా శ్రీ, స్వర్ణలత, మార్కెటింగ్ ఇంచార్జ్ అనిల్ లు పాల్గొన్నారు.

## మండలకేంద్రంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమలు




నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి21.: ధర్పల్లి మండలకేంద్రంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయం వేదికగా ఉపసర్పంచ్, 98 మంది వార్డు సభ్యులకు ఐదు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ తరగతులు విజయవంతంగా ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మారెడ్డి , ఎంపీఓ రాజేష్ పాల్గొని శిక్షణ పూర్తి చేసుకున్న ప్రజాప్రతినిధులకు ధ్రువపత్రాలను అందజేశారు. గ్రామ అభివృద్ధిలోవార్డు సభ్యుల పాత్ర కీలకమని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని సూచించారు. గ్రామ పరిపాలన, బాధ్యతలపై అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 24వ తేదీ నుంచి 28వ తేదీ వరకు మరో 96 మంది సభ్యులకు రెండో విడత శిక్షణ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాజేష్ వార్డ్ సభ్యులు పాల్గొన్నరు.



## మర్యాద పూర్వకంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులను కలిసిన వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ద సుధాకర్ రెడ్డి





నేటి శుభోదయ వికారాబాద్ 21 వికారాబాద్: వికారాబాద్ పట్టణ అభివృద్ధి మరియు మున్సిపల్ పరిపాలనకు సంబంధించిన అంశాలపై పరస్పర చర్చల కోసం వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ద సుధాకర్ రెడ్డి, వికారాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాథం సత్యనారాయణ మరియు డీసీసీబీ డైరెక్టర్ కిషన్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన, అలాగే భవిష్యత్తులో చేపట్టాల్సిన ప్రణాళికలపై స్నేహపూర్వకంగా చర్చలు జరిపారు. సీనియర్ నాయకుల అనుభవం మరియు సూచనలు పట్టణ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని అర్ద సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే పరస్పర సహకారంతో వికారాబాద్ అభివృద్ధి దిశగా కలిసి పనిచేయాలని నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు తల్లిదండ్రులే మొదటి గురువులు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం(నేటిశుభోదయ)ఫిబ్రవరి21 : ధర్పల్లి మండల కేంద్రంలో గల ప్రభుత్వ పాఠశాలలో శనివారం తల్లితండ్రులు సమావేశనికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ చెలిమేల శ్రీనివాస్ హాజరుయ్యారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు తల్లిదండ్రులే మొదటి గురువులని పేర్కొన్నారు. తల్లిదండ్రుల క్రమశిక్షణ, పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలు విద్యార్థుల్లో జ్ఞాన పరివర్తనకుదోహదం చేస్తాయని అన్నారు. విద్యార్థులు పాఠశాలలో ఉత్తమ విద్యార్థులుగా నిలవాలని హితబోధ చేశారు.

## రాజకీయ సన్యాసం తీసుకుంటా : వెంకట రమణా రెడ్డి

కామారెడ్డి: ఖాదీ చొక్కా ధరించడం అంటే కలెక్షన్లు వసూలు చేయడం కాదని ప్రజలకు సేవ చేయడమని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణా రెడ్డి అన్నారు. కామారెడ్డిలో ఈ రోజు (శనివారం) నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమవేశం నిర్వహించారు. తాను లెటర్లు రాస్తే వచ్చిన నిధులను తానే తెచ్చామని చెప్పుకుంటూ ఇంఛార్జ్ మంత్రితో షబ్బీర్ అలీ ప్రారంభోత్సవాలు చేస్తూ హంగామా సృష్టిస్తున్నారని తెలిపారు. గత రెండేళ్లుగా కామారెడ్డి నియోజకవర్గంలో తాను మాట్లాడకుండా ఉంటే తన నియోజకవర్గానికి నవాబు లాగా షబ్బీర్ అలీ వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ఎన్నోసార్లు పోటీ చేసి ఓటమిపాలైన షబ్బీర్ అలీ అవినీతి బాగోతం గురించి ముఖ్యమంతి రేవంత్ రెడ్డి కి వివరించానని ఇప్పటి వరకు కామారెడ్డిలో ఏది జరిగినా మౌనంగా ఉన్నానని .. ఇక నుంచే భరించే ప్రసక్తే లేదని తెలిపారు. ప్రభుత్వ కళాశాల ఆస్తుల విషయంలో తాను ఏదైనా అవినీతి చేసినట్టు ఆధారాలతో సహా నిరూపిస్తే. తాను నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఎమ్మెల్యే వెంకట రమణా రెడ్డి సవాల్ విసిరారు.గత కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఏర్పడ్డ తెలంగాణ యూనివర్సిటీని కామారెడ్డి ప్రభుత్వ కళాశాల స్థలంలో ఏర్పాటు చేయాలని తన తండ్రితో కలిసి అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి తో మాట్లాడానని ఆ సమయంలో షబ్బీర్ అలీ మంత్రి హోదాలో ఉండి కూడా కామారెడ్డికి ఏమి చేయలేదని ఆరోపించారు. ఒకవేళ తాను తప్పు చేసినట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని వెంకట రమణా రెడ్డి తేల్చి చెప్పారు.వచ్చే సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వస్తానని నిజమైన నాయకులెవరైనా ఉంటే తన తప్పు నిరూపించాలని సవాల్ విసిరారు.అయితే ఈరోజు ఉదయం నుంచి కామారెడ్డిలో టెన్షన్ వాతావరణం నెలకొంది. కామారెడ్డిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూములు, శిశు మందిర్ పాఠశాల, అరోరా కాలేజీ భూముల కబ్జా విషయంలో కాంగ్రెస్, బీజేపీ నేతలు పరస్పర ఆరోపణలు చేసుకున్నారు. ఈ క్రమంలో నిజానిజాలు తేల్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఎమ్మెల్యే వెంకట రమణా రెడ్డి సవాల్ విసిరారు. దీంతో, చర్చకు తాము సిద్ధమని కాంగ్రెస్ నేతలు ప్రతి సవాల్ చేశారు. ఈ నేపథ్యంలో శిశు మందిర్ వేదికగా చర్చకు రెండు పార్టీలు సిద్ధమయ్యాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుకు కాంగ్రెస్ నేతలు పెద్దఎత్తున తరలివచ్చారు. దీంతో కాంగ్రెస్ నేతలను బీజేపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ ఘర్షణలో కాంగ్రెస్ నేత కారు ధ్వంసం కావడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.

# సేమ్.. టు సేమ్...

### నేడు ప్రపంచ కవలల దినోత్సవం... చూపరులను అబ్బుర పరిచేలా..చిన్నారుల ప్రతిరూపాలు..

**ఖమ్మం ఫిబ్రవరి 21**


**(సీనియర్ జర్నలిస్ట్ జానిపాషా):**

**(నేటి శుభోదయ):**

ఒకే పోలిక.. అచ్చం ఒకరిని చూస్తే మరొకరిని... చూసినట్లే.. జిరాక్స్ టూ జిరాక్స్, ఒకే డ్రెస్.. ఇట్లా చెప్పుకుంటూ...పోతే కవలల గురించి ఎన్నో అంశాల్ని పోల్చి చెప్పవచ్చు. తల్లిగర్భంలో ఒకే సారి, ఒకే రూపంతో మొదలై.. క్షణాల వ్యవధిలోనే బయటి ప్రపంచానికి పరిచయమై ఒకే ముఖ కవలికలతో అందరినీ అమితంగా ఆకట్టుకుంటారు. అంతెందుకు పేర్లు కూడా ఒకేలా పెట్టుకొని తికమక చేస్తుంటారు. నేడు ప్రపంచ కవలల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం..


**అన్నాచెల్లెళ్ల అనుబంధం.**

**ఖమ్మం జిల్లా**



వైరా లోని బ్రాహ్మణ పల్లికి చెందిన గొల్లమందల రాజు, అనిత దంపతులకు 2017 జనవరి 24న ఒకే కాన్పులో బాబు, పాప జన్మించారు. వీరే జార్జి విహాన్, అన్నిక మెర్లీ. కవలలు కావడంతో వీరి అలవాట్లు ఇంచుమించు ఒకేలా ఉంటున్నాయి. ఉదయం లేచిన తరువాత ఒక రికొకరు చూసుకోక పోతే వెంటనే హడా విడి చేస్తారు. బాబుకి ఎవరేమి ఇచ్చినా తీసు కొచ్చి చెల్లికి పెట్టే వరకు కుదురుగా ఉండదని తల్లిదండ్రులు చెబుతున్నారు. ఇద్దరికి ఒకే తరహా వస్తువులు కొనాల్సిందే. ఇద్దరు అన్యోన్యంగా ఉంటుంటారని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.

ఖమ్మం నగరం



ఖమ్మం జిల్లా కేంద్రంలోని ముస్తఫా నగర్ ప్రాంతానికి చెందిన గౌస్, తాజు వీరు ఇద్దరు కూడా కవలలే..1980 జులై 26 వ తేదీన వీరు జన్మించారు. ప్రస్తుతం వారు వివిధ వ్యాపారాలలో ఖమ్మం నగరంలోనే జీవనం కొనసాగిస్తున్నారు. ఎవరైనా వ్యాపారవేత్తలు, రాజకీయ వేత్తలు మరెవరి కంట అయిన ఇద్దరు ఒకేసారి ప్రత్యక్షమైతే మాత్రం అందులో గౌస్ ఎవరు, తాజ్ ఎవరు కనుక్కోవడం కష్టం అన్నట్లుగా వారి రూపం వుంటుంది..ఇద్దరి అభిరుచులు కూడా ఒకేలా వుంటారు.. ఖమ్మం నగరంలోని రాజు, అరుణ దంపతులకు జన్మించిన భానోదై, భాను తేజ్ లు కూడా కవలలే.. వారు ప్రస్తుతం 8 వ తరగతి చదువుతున్నారు.. ఇక స్కూల్లో టిచర్ కు మాత్రం వీటిని కనిపెట్టడం గుర్తుపట్టడం మాత్రం మహా కష్టమే..

**జర్నలిస్ట్ పునాటి మనోజ్ కుమార్ పుత్ర రత్నాలు..**



ఖమ్మనికి చెందిన పూనాటి మనోజ్, శ్రీ హార్ష్య దంపతుల కవలలు అలోక్, అయాన్, పదేళ్ల వయసున్న వీరు ఒకే రూపం తో, ఒకే అభిరుచితో ఉండటం విశేషం. 5వ తరగతి చదుతున్నారు. ఐక్యూ లోను చురుకుగా ఉంటారు. ఇద్దరికీ ఒకే తరహా దుస్తులు, అట వస్తువులు కొనాలసిందే, వీరే అదృష్టం అంటూ ఆనందం వ్యక్తం చేస్తుంటారు ఈ కవలల తల్లి దండ్రులు. ఖమ్మం నగరంలోని బల్లేపల్లి మారుతి నగర్ లో గల సుధీర్ రెడ్డి, నాగలక్ష్మీ దంపతుల ముద్దుల పుత్రరత్నాలు స్నేహారెడ్డి, సిద్దార్థరెడ్డి లు ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ లో 2 వాటరగతి విద్య నభ్యసిస్తున్నారు

# జెమిని 3.1 ప్రో.. రెట్టింపు మేధస్సు.. అద్భుత ఫలితాలు!




న్యూఢిల్లీ: ప్రముఖ టెక్ దిగ్గజం గూగుల్ తన కృత్రిమ మేధ (ఏఐ)విభాగంలో తాజాగా మరో భారీ అప్‌డేట్‌ను ప్రకటించింది. జెమిని శ్రేణిలో అత్యంత శక్తివంతమైన 'జెమిని 3.1 ప్రో' మోడల్‌ను కంపెనీ ఆవిష్కరించింది. ఇది గతంలో ఉన్న మోడల్ కంటే రెండు రెట్లు మెరుగైన సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని సంస్థ తెలిపింది. 'జెమిని 3.1 ప్రో'ను కేవలం టెక్స్ట్ జనరేషన్ మాత్రమే కాకుండా, సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, ఫైనాన్స్ వంటి రంగాల్లో సంక్లిష్టమైన సమస్యలను పరిష్కరించేలా తీర్చిదిద్దారు. గత నవంబర్‌లో విడుదలైన జెమిని 3 సిరీస్‌ను మెరుగుపరుస్తూ, రూపొందించిన జెమిని 3.1 ప్రో.. మేధస్సులో ఒక కొత్త మైలురాయిని దాటిందని గూగుల్ తెలిపింది. సంస్థ నిర్వహించిన అంతర్గత పరీక్షల ప్రకారం కఠినమైన తార్కిక సమస్యలను పరిష్కరించే 'ఏఆర్‌సీ- ఏజీఐ-2' బెంచ్‌మార్క్‌లో ఈ మోడల్ 77.1% స్కోరును సాధించింది. ఇది గతంలోని 3.0 ప్రో మోడల్ పనితీరు కంటే రెట్టింపు కంటే ఎక్కువే కావడం విశేషం. లాజిక్ నమూనాలను విశ్లేషించి, పరిష్కరించడంలో ఈ మోడల్ అసాధారణ ప్రతిభను కనబరుస్తుందని గూగుల్ వెల్లడించింది. డెవలపర్లు, డిజైనర్ల కోసం జెమిని 3.1 ప్రో అద్భుతమైన ఫీచర్లను తీసుకువచ్చింది. కేవలం టెక్స్ట్ ప్రాంప్ట్ ఇస్తే చాలు, వెబ్‌సైట్లలో నేరుగా ఉపయోగించుకోదగ్గ యానిమేటెడ్ ఎస్‌వీజీ (ఎస్‌వీజీ) ఫైళ్లను ఇది సృష్టించగలదు. ఇవి కోడింగ్ ఆధారంగా రూపొందుతాయి. అంతేకాకుండా, హ్యాండ్ ట్రాకింగ్ ద్వారా నియంత్రించే సంక్లిష్టమైన 3డీ సిమ్యులేషన్లను, వాటికి అనుగుణంగా రియల్ టైమ్ ఆడియోను కూడా ఇది రూపొందించగలదు. వేల పేజీల సాంకేతిక పత్రాలను, లేదా మొత్తం సాఫ్ట్‌వేర్ కోడ్ మొత్తాన్ని ఒకేసారి విశ్లేషించగలగడం 'జెమిని 3.1 ప్రో' ప్రత్యేకత. 2026, ఫిబ్రవరి 20 నుండి జెమిని 3.1 ప్రో మోడల్ అందుబాటులోకి రానున్నదని గూగుల్ తెలిపింది. గూగుల్ ఏఐ స్టూడియో, గూగుల్ యాంటీగ్రావిటీ వంటి ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా డెవలపర్లకు, గూగుల్ ఏఐ ప్రో అల్ట్రా సబ్‌స్క్రైబర్లకు జెమిని యాప్ ద్వారా ఇది అందుబాటులో ఉండనుంది.

# మాకు ఎక్కువ ఆప్షన్లు లేవు.. సూపర్-8లో కఠిన సవాలు: టీమిండియా కోచ్



టీమిండియా అజేయంగా టీ20 ప్రపంచకప్-2026 టోర్నమెంట్‌లో సూపర్-8 దశకు చేరుకుంది. గ్రూప్-ఎలో అమెరికా, నమీబియా, పాకిస్తాన్, నెదర్లాండ్స్‌లను ఓడించి టాపర్‌గా తదుపరి దశకు అర్హత సాధించింది. అయితే, నమీబియా, పాకిస్తాన్‌లపై అలవోకగా విజయం సాధించిన సూర్యకుమార్ సేనకు.. పసికూనలు అమెరికా, నెదర్లాండ్స్ మాత్రం గట్టి సవాలు విసిరాయి. కష్టమ్మీద అమెరికాను 29 పరుగుల తేడాతో ఓడించిన భారత్.. నెదర్లాండ్స్‌పై 17 పరుగుల తేడాతో గట్టెక్కింది. నిజానికి ఏకపక్ష విజయాలు సాధిస్తుందనుకున్న మ్యాచ్‌లలోనే టీమిండియా తడబడటం గమనార్హం.

## ముగ్గురూ లెఫ్టాండర్లే

ఇక ఓపెనర్ అభిషేక్ శర్మ ఆడిన మూడు మ్యాచ్‌లలో డకౌట్ అయ్యాడు. అతడికి తోడుగా ఉన్న మరో లెఫ్టాండర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ అదరగొడుతుండటం సానుకూలాంశం కాగా.. మరో ఎడమ చేతి వాటం బ్యాటర్, వన్‌డౌన్‌లో వచ్చే తిలక్ వర్మ మాత్రం క్రీజులో కుదురుకునేందుకు చాలా సమయం తీసుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో సూపర్-8లో టీమిండియా కఠిన సవాళ్లు ఎదుర్కోవడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ విషయాన్ని అసిస్టెంట్ కోచ్ ర్యాన్ డస్కాటే సైతం అంగీకరించాడు. టీమిండియా ప్రధానంగా రెండు సమస్యలు ఎదుర్కొంటోందని తెలిపాడు.

## ప్రధానంగా రెండు సమస్యలు

టాపార్డర్‌లో ముగ్గురూ లెఫ్టాండర్ బ్యాటర్లే ఉండటం ఒక సమస్య అయితే.. ఫింగర్ స్పిన్నర్లను ఎదుర్కోవడంలో తడబాటు మరో సమస్య అని డస్కాటే పేర్కొన్నాడు. "టాప్-3లో మాకు ఎక్కువగా ఆప్షన్లు లేవు. సంజూ బెంచ్ మీద ఉన్నాడు. కాబట్టి ముగ్గురూ ఎడమచేతి వాటం బ్యాటర్లే కొనసాగుతున్నారు. అయితే, మా బ్యాటర్లలో చాలా మంది ఫింగర్ స్పిన్‌ను ఎదుర్కోవడంలో ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి సూపర్-8లో వెస్టిండీస్, సౌతాఫ్రికా మాపై ఇలాంటి బౌలర్లను ప్రయోగించడం ఖాయమే. అయితే, మాకు అత్యుత్తమ బ్యాటర్లు ఉండటం కలిసి వచ్చే అంశం.

## 14 ఓవర్ల పాటు ఫింగర్ స్పిన్

పాకిస్తాన్ కూడా గత మ్యాచ్‌లో 14 ఓవర్ల పాటు ఫింగర్ స్పిన్ వేయించింది. ఆఫ్ స్పిన్ కంటే ఫింగర్ స్పిన్‌నే ఎక్కువగా వాళ్లు నమ్ముకున్నారని నేను అంటాను. కొలంబో వంటి స్లో పిచ్‌లపై ఇలాంటివి వర్కౌట్ అవుతాయి. అయితే, మా వాళ్లు అలాంటి చోట సమస్యను అధిగమించారు. కాబట్టి మరీ అంతగా ఆందోళన చెందాల్సిన పనిలేదు" అని డస్కాటే చెప్పుకొచ్చాడు. కాగా ఆఫ్ స్పిన్నర్లు బంతిని టర్న్ చేసే క్రమంలో మణికట్టు కదలికల (కుడి నుంచి ఎడమకు)పై ఆధారపడితే.. ఫింగర్ స్పిన్నర్లు చూపుడు లేదంటే మధ్యవేలును ఉపయోగించి బంతి దిశను మార్చేందుకు ప్రయత్నిస్తారు. ఈ చిన్న తేడా తప్ప రెండు దాదాపుగా ఒకే విధమైన బౌలింగ్ శైలి అని చెప్పవచ్చు. కాగా సూపర్-8లో భారత్ వరుసగా సౌతాఫ్రికా, జింబాబ్వే, వెస్టిండీస్‌లతో తలపడుతుంది.

# నిజంగా భారత్ ఏఐని నిర్మిస్తుందా? అనుసరిస్తుందా?

న్యూఢిల్లీలో ఇటీవల జరిగిన ఏఐ సమ్మిట్ భారతీయ స్టార్టప్‌లైన సర్వం , జ్ఞాని, భారత్‌జెన్ స్వదేశీ ఏఐ మోడల్స్‌ను ప్రదర్శించి కొత్త ఆశలు రేకెత్తించాయి. ప్రపంచ టెక్ దిగ్గజాలు భారత్ పాత్రను కొనియాడుతూ భారీ పెట్టుబడుల ప్రకటనలు గుప్పించినప్పటికీ అసలు ప్రశ్న అలాగే ఉంది.. ప్రపంచ ఏఐ పరిణామ క్రమంలో భారత్ స్థానం ఎక్కడ? ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్ ప్రతిపాదించిన 'ఐదు అంచెల ఏఐ స్టాక్' ప్రాతిపదికన భారత్ స్థితిగతులను విశ్లేషిస్తే వాస్తవాలు కింది విధంగా ఉన్నాయి.


## ఏఐ ఐదు అంచెల్లో భారత్ స్థానం ఇదేనా?

ఇంధనం.. ఏఐ డేటా సెంటర్లకు నిరంతర నాణ్యమైన విద్యుత్ అవసరం. భారత్‌లో విద్యుత్ ధరలు తక్కువే అయినప్పటికీ గ్రిడ్ విశ్వసనీయత, పంపిణీ లోపాలు సవాలుగా మారాయి.

కంప్యూటింగ్ సదుపాయాలు.. ప్రస్తుతం భారత్ పూర్తిగా దిగుమతి చేసుకున్న చిప్స్, జీపీయూలపైనే ఆధారపడుతోంది.

ఫౌండేషన్ మోడల్స్.. అమెరికా (ఓపెన్‌ఏఐ, జెమిని, మైక్రోసాఫ్ట్ కోపైలట్..), చైనా (డీప్‌సీక్) ఈ రంగంలో దూసుకుపోతున్నాయి. భారత్ వద్ద మల్టీమోడల్ డేటా ఉన్నప్పటికీ ప్రపంచ స్థాయి మోడల్స్ ఇంకా రూపుదిద్దుకోవాల్సి ఉంది.

ప్లాట్‌ఫారమ్స్.. మన దగ్గర భారీ డెవలపర్ బేస్ ఉన్నప్పటికీ ప్రపంచాన్ని శాసించే ఏఐ ప్లాట్‌ఫారమ్స్ లేవు.




అప్లికేషన్ లేయర్.. ఇందులో భారత్‌కు మంచి పట్టు ఉంది. తక్కువ ఖర్చుతో ఏఐ పరిష్కారాలను అందించగల సామర్థ్యం మనకుంది. అయితే మేధో సంపత్తిని కాపాడుకోవడమే అసలు సవాలు.

## గ్లోబల్ టెక్ దిగ్గజాలకు భారత్ ఎందుకు అవసరం?

అమెరికా కంపెనీలు భారత్‌పై ఇంతలా దృష్టి సారించడానికి ప్రధాన కారణాలు ఉన్నాయి. చైనా తన డేటాను బయట ప్రపంచానికి ఇవ్వదు. కానీ భారత్ వద్ద చెల్లింపులు, ఈ-కామర్స్, వ్యవసాయం వంటి రంగాల నుంచి అపారమైన డేటా ఉంది. భారత్ ఒక ఉచిత డేటా పూల్‌గా మారింది. విదేశీ సంస్థలు ఇక్కడి డేటాతో తమ మోడల్స్‌ను తయారు చేసి తిరిగి మనకే అధిక ధరలకు అమ్ముతాయి. చాట్‌జీపీటీకి ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మార్కెట్ భారత్. రాబోయే రోజుల్లో 50 కోట్ల ఏఐ వినియోగదారులు భారత్ నుంచే వస్తారని అంచనా. అమెరికా వైట్ హౌస్ సలహాదారులు సైతం ప్రపంచం అమెరికన్ ఏఐ మోడల్స్‌నే వాడాలని కోరుకుంటున్నారు.

## భారత ఏఐ భవిష్యత్తు ఎలా ఉండాలంటే..

భారత్ కేవలం ఒక ఏఐ వినియోగదారు దేశంగా మిగిలిపోకుండా ఉండాలంటే తక్షణమే కొన్ని చర్యలు చేపట్టాలి.

## డేటాపై పూర్తి అధికారం

భారతీయ డేటా స్థానిక అవసరాలకే ప్రాధాన్యతనివ్వాలి. ఫిబ్రవరి 6 నాటి భారత్-అమెరికా సంయుక్త ప్రకటనలోని 'డిజిటల్ ట్రేడ్ రూల్స్' భారత్ తన డేటాను నియంత్రించే శక్తిని తగ్గించే ప్రమాదం ఉంది. గతంలో ఆటోమొబైల్ రంగాన్ని రక్షించుకున్నట్టే ఏఐ రంగంలోనూ డేటా ప్రవాహంపై స్పష్టమైన నిబంధనలు ఉండాలి.

## స్వదేశీ మౌలిక సదుపాయాల కల్పన

చైనా, ఫ్రాన్స్, దక్షిణ కొరియా వంటి దేశాలు సొంత జాతీయ ఏఐ వ్యవస్థలను నిర్మిస్తున్నాయి. భారత్ ఇండియా ఏఐ మిషన్ ద్వారా ఈ మేరకు చర్యలు చేపడుతున్నప్పటికీ మన స్టార్టప్‌లకు నిధుల కొరత ఉంది. ఐటీ దిగ్గజ కంపెనీలు అమెరికా క్లయింట్ల కోసం కాకుండా సొంతంగా ఏఐ మోడల్స్ నిర్మించే దిశగా అడుగులు వేయాలి.

## నైపుణ్యం కలిగిన మానవ వనరులు

ఏఐ వల్ల సంప్రదాయ కోడింగ్, టెస్టింగ్ ఉద్యోగాలు తగ్గే అవకాశం ఉంది. కానీ, క్లౌడ్ ఆధునికీకరణ, ఏఐ గవర్నెన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి విభాగాల్లో కొత్త అవకాశాలు వస్తాయి. మన ఇంజినీరింగ్ విద్యావ్యవస్థను ఏఐకి అనుగుణంగా మార్చడం అత్యవసరం.

# ఇంటర్నెట్ నుంచి ఇంటెలిజెన్స్ యుగానికి

- లక్షల కోట్లతో భారత్ బిగ్ ఎంట్రీ
- గ్లోబల్ గేమ్ ఛేంజర్‌గా అవతరణ
- జియో నుంచి ఇంటెలిజెన్స్ వైపు భారీ పెట్టుబడులతో సిద్ధమవుతున్న అంబానీ
- విద్యుత్, క్లౌడ్ కంప్యూట్ వ్యూహంతో ముందుకొస్తున్న అదానీ
- ఏఐ నైపుణ్యాలు అందరికీ అందేలా సరి?టఫికేషన్ కోర్సు రెడీ చేసిన గూగుల్




న్యూఢిల్లీ: భారత టెక్నాలజీ భవిష్యత్తును పూర్తిగా మార్చేలా కృత్రిమ మేధస్సు (ఏఐ) పై దేశీ కార్పొరేట్ దిగ్గజాలు భారీ దృష్టి సారించాయి. భారత్ 'ఇంటెలిజెన్స్ ఎరా'లోకి అడుగుపెట్టాల్సిందేనని స్పష్టం చేస్తూ, దేశీయ ఏఐ మౌలిక సదుపాయాల నిర్మాణం, డేటా సార్వభౌమత్వం, హైపర్ ప్రోగ్రెస్ దిశగా ముందుకెళ్లాలని ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, గ్లోబల్ టెక్ నేతలు పిలుపునిచ్చారు. డేటా విప్లవం తర్వాత ఇప్పుడు ఏఐ విప్లవం దిశగా భారత్ దూసుకెళ్తోందని, స్వదేశీ మౌలిక వసతులు, చౌక డేటా వినియోగంతో 'ఇంటెలిజెన్స్ సెంచరీ'లో గ్లోబల్ లీడర్‌గా ఎదగాలనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని రిలయన్స్ అధినేత అంబానీ, అదానీ గ్రూప్ ఈడీ జీత్ అదానీ, గర్నీగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ఏఐ సదస్సులో తెలిపారు. మొబైల్, ఇంటర్నెట్ తరహాలోనే కృత్రిమ మేధను (ఏఐ) చౌకగా అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు వచ్చే ఏడేళ్లలో రూ. 10 లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేయనున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ సీఎండీ ముకేశ్ అంబానీ వెల్లడించారు. ప్రతి పౌరుడు, వ్యాపారం, ప్రభుత్వ సర?వసులను ఏఐతో అనుసంధానం చేస్తామని ఆయన చెప్పారు. జామ్‌నగర్‌లో గిగావాట్ స్థాయి ఏఐ--రెడీ డేటా సెంటర్ల ఏర్పాటు, 10 గిగావాట్ల వరకు హరిత విద్యుదుత్పత్తి, అతి తక్కువ లేటెన్సీతో దేశవ్యాప్తంగా ఏఐని అందించేలా ఎడ్జ్--కంప్యూట్ వ్యవస్థను నెలకొల్పేందుకు జియో ఇంటెలిజెన్స్ ఈ మొత్తాన్ని వెచి?ంచనున్నట్లు వివరించారు. డీప్‌టెక్, తయారీ, అసంఘటిత రంగం కోసం ఏఐని అందుబాటులోకి తేవడం, ప్రపంచ స్థాయి బహుభాషా ఏఐని రూపొందించడం, అత్యధిక నైపుణ్యాలు అవసరమయ్యే ఉద్యోగాలను కల్పించడంలాంటి అయిదు మార్గదర్శక సూత్రాల ఆధారంగా జియో ఇంటెలిజెన్స్ పని చేస్తుందని చెప్పారు. "భారత్‌ను జియో ఇంటర్నెట్ యుగానికి అనుసంధానం చేసింది. ఇప్పుడు ఇంటెలిజెన్స్ యుగానికి అనుసంధానం చేస్తుంది. జియో, రిలయన్స్ కలిసి వచ్చే ఏడేళ్లలో రూ. 10 లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేస్తాయి. ఇవేవో స్పెక్యులేటివ్ లేదా వేల్యుయేషన్లపరమైన పెట్టుబడులు కావు. రాబోయే అనేక దశాబ్దాల పాటు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుస్తాయి. దేశం ఎలాంటి పరిస్థితులనైనా తట్టుకుని నిలబడగలిగే సత్తాను సాధించేందుకు దోహదపడతాయి. డేటా తరహాలోనే ఏఐ ఖర్చుని కూడా మేము గణనీయంగా తగ్గిస్తాం. అద్దె మేధస్సుతో భారత్ ముందుకెళ్లలేదు" అని అంబానీ స్పష్టం చేశారు.

## ఏఐ వ్యూహానికి 3 కీలకాంశాలు: జీత్ అదానీ

భారతదేశపు సార్వభౌమత్వాన్ని ఏఐ సరికొత్త నిర్వచనం ఇస్తుందని అదానీ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జీత్ అదానీ చెప్పారు. దేశ కృత్రిమ మేధ వ్యూహానికి విద్యుత్, కంప్యూట్--క్లౌడ్, సర్వీసులనే మూడు అంశాలు ప్రధానంగా ఉంటాయన్నారు. "ఏఐని కోడింగ్ చేస్తారు. కానీ అది పని చేయాలంటే విద్యుత్ భద్రత సాధించడం అవసరం. ఈ విషయంలో పర్యావరణహితమైన విద్యుత్ కీలకంగా ఉంటుంది. క్రిటికల్ ఏఐ వర్క్‌లోడ్‌లను భారత్ స్వదేశంలోనే హోస్ట్ చేయాలి. స్టార్టప్‌లు, విద్యా, రక్షణ, ఆరోగ్య సంరక్షణ, తయారీ రంగాలకు అత్యుత్తమ కంప్యూట్ సామర్థ్యాలు అందుబాటులో ఉండాలి. ఏఐ అనేది ముందుగా దేశ ప్రజలకు సేవలందించేందుకు ఉపయోగపడాలి" అని ఆయన పేర్కొన్నారు. హరిత విద్యుత్ ఆధారిత ఏఐ ప్లాట్‌ఫాం ఏర్పాటునకు అదానీ గ్రూప్ 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేందుకు కట్టుబడి ఉందన్నారు. "ప్రస్తుతం ఇంటెలిజెన్స్ శతాబ్దంలో భారత్ కూడా పాలు పంచుకుంటుందా లేదా అనేది ప్రశ్న కాదు. ఏఐ సెంచరీలో మౌలిక సదుపాయాలు, మేథస్సు, ప్రమాణాలు, విలు వలపై ఎంత వరకు తన ముద్ర వేస్తుందనేదే ప్రశ్న. కానీ నిస్సందేహంగా భారత్ దీన్ని సాధించగలదు" అని చెప్పారు.

## హైపర్ పురోగతి శకం: గూగుల్ సుందర్

హైపర్ పురోగతి శకానికి కృత్రిమ మేథ నాంది పలికిందని అమెరికన్ టెక్ దిగ్గజం గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ చెప్పారు. వర్ధమాన దేశాలు నిదానంగా ఉండే సంప్రదాయ వృద్ధి బాటలో కాకుండా ఎకాయెకిన వేగంగా పైకి ఎదిగేందుకు ఏఐ ఉపయోగపడుతుందని తెలిపారు. ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం మొదలైన విభాగాల్లో ఏఐ వినియోగం పెరుగుతోందన్నారు. "ఏఐ వల్ల ఉద్యోగ విధుల్లో నిస్సందేహంగా గణనీయ మార్పులు వస్తాయి. కొన్ని ఆటోమేట్ అవుతాయి. మరికొన్ని ఉద్యోగాల స్వరూపం మారుతుంది. పూర్తిగా సరికొత్త కెరియర్లు వస్తాయి. ఈ నేపథ్యంలోనే ఏఐ ఆధారిత మార్పులను అందిపుచ్చుకునేలా వర్కర్ల కోసం గూగుల్ ఏఐ ప్రొఫెషనల్ సరి?టఫికెట్‌ని ప్రవేశపెట్టాం. 10 కోట్ల మందికి డిజిటల్ నైపుణ్యాల్లో శిక్షణనిచ్చాం" అని సుందర్ చెప్పారు.

# అభిషేక్ ప్లేస్‌లో సంజూకు చాన్స్ ఇస్తారా




మొట్ట మొదటి టి20 ప్రపంచకప్ ఆడుతున్న టీమిండియా విధ్వంకర ఓపెనర్ అభిషేక్ శర్మ తర్వాతి మ్యాచ్‌ల్లో ఆడతాడా, లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. లీగ్ మ్యాచ్‌ల్లో తీవ్రంగా నిరాశపరిచిన ఈ లెఫ్ట్ హ్యాండర్ బ్యాటర్‌కు సూపర్- 8 మ్యాచ్‌ల్లో ఆడే అవకాశం రాకపోవచ్చన్న వార్తలు వస్తున్నాయి. అతడి స్థానంలో సంజూ శామ్సన్‌ను తీసుకుంటారని క్రీడా విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. వరుసగా మూడుసార్లు డకౌట్ కావడంతో అభిషేక్‌పై వేటు తప్పదని భావిస్తున్నారు. లీగ్ దశలో నమీబియాతో జరిగిన మ్యాచ్‌కు అభిషేక్ దూరం కావడంతో సంజూకు అవకాశం దక్కింది. ఈ మ్యాచ్‌లో 8 బంతుల్లో 22 పరుగులు చేశాడు శామ్సన్. అయితే వరల్డ్‌కప్ టీమ్‌లో చోటు దక్కించుకున్న తర్వాత సంజూ ఇంపాక్ట్ చూపించలేకపోయాడు. వచ్చిన ఒక అవకాశాన్ని కూడా సద్వినియోగం చేసుకోలేకపోయాడు. గత కొన్నాళ్లుగా భారీ స్కోరు చేయడంలో విఫలమవుతున్నాడు. అయితే అభిషేక్ వైఫల్యం సంజూకు కలిసొచ్చే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు వరుస వైఫల్యాలతో సతమతవుతున్న అభిషేక్ కంటే సంజూయే కాస్త బెటరన్న వాదనలు విన్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 22న అహ్మదాబాద్‌లో దక్షిణాఫ్రికాతో జరిగే మ్యాచ్‌లో సంజూకు చాన్స్ రావొచ్చని ఆశిస్తున్నారు. కాగా, టాపార్డర్‌లో ముగ్గురు లెఫ్టాండర్ బ్యాలర్లే ఉండడం సమస్యేనని టీమిండియా అసిస్టెంట్ కోచ్ ర్యాన్ డస్కాటే అంగీకరించడం గమనార్హం. ఈ నేపథ్యంలో టీమ్ మేనేజ్‌మెంట్, హెడ్ కోచ్ గంభీర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచిచూడాలి. అటు బౌలింగ్‌లోనూ వరుణ్ చక్రవర్తి మినహా మిగతా స్పిన్నర్లు స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సూపర్-8 మ్యాచ్‌ల్లో బౌలర్లు సమిష్టిగా రాణిస్తేనే టీమిండియా ఆధిపత్యం కొనసాగుతుందని విశ్లేషకులు అంటున్నారు. తర్వాతి మ్యాచ్‌కు వాషింగ్టన్ సుందర్ స్థానంలో అక్షర్ పటేల్ (ూఇఘతీ్రూఫవశ్రీ) జట్టులోకి వచ్చే అవకాశముంది. రింకు సింగ్ స్థానంలో వాషింగ్టన్ సుందర్‌ను ఆడిస్తే ఎలా ఉంటుందన్న చర్చ కూడా క్రీడాభిమానుల్లో నడుస్తోంది. బౌలింగ్‌తో పాటు లోయర్ ఆర్డర్‌గా బ్యాటింగ్ చేయగల సత్తా వాషింగ్టన్ సుందర్‌కు ఉంది.

**భారత జట్టు అంచనా: అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, రింకు సింగ్, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి.**

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620